# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ - సోమవారం 9 ఫిబ్రవరి 2026 | సంపుటి: 10 | సంచిక: 36 | పేజీలు:12 | వెల రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


## పనికి రిటైర్మెంట్ ఉండదు

తన పదవీ విరమణపై మోహన్ భాగవత్




2

## సర్దుబాటు అలవరచుకోవాలె

ఎన్ఆర్ఐ జెన్‌జీతో రాహుల్ భేటీ



2

## ఆడబిడ్డల ముఖాల్లో ప్రగతి తేజస్సు కనిపిస్తోంది

**ఇందిరమ్మ ఇండ్ల విషయంలో తగ్గేదే లే.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్లిస్తం**

**భూ వివాదాలకు త్వరలోనే శాశ్వత పరిష్కారం**

**చెల్పూరు బహిరంగ సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**



**భూపాలపల్లి, ఫిబ్రవరి 8:** 'ఇందిరమ్మ చీరలను కట్టుకొని వచ్చిన ఆడబిడ్డల ఆనందంలో.. మా ప్రభుత్వం చేసిన ప్రగతి తేజస్సుప్రతిబింబిస్తోంది' అని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సీఎం రేవంత్ నాయకత్వంలో పేదల సంక్షేమానికి, భద్రతకు భరోసానిచ్చేందుకు ప్రజాప్రభుత్వం నిరంతరం శ్రమిస్తోందని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం, రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ఈ సంక్షేమాలతో పాటు అభివృద్ధి పనులను విజయవంతంగా ముందుకు తీసుకెళ్తోందని పేర్కొన్నారు. 'ప్రజాపాలన- ప్రగతి బాట' కార్యక్రమంలో భాగంగా సీఎంతో కలిసి రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం,

...మిగతా 2లో

## 12 నుంచి బడ్జెట్ కసరత్తు




**హైదరాబాద్, ఫిబ్రవరి 8:** రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు మరికొన్ని రోజుల్లో ప్రారంభంకానున్నాయి. అప్పుల భారం ఉన్నప్పటికీ.. సంక్షేమం, సాగునీరు, అభివృద్ధికి పెద్ద పీట వేస్తూ ఆర్థిక శాఖ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సమాచారం. ఈనెల 12 నుంచి శాఖల వారీగా సమీక్షలు నిర్వహించి ఫిబ్రవరి చివర్లో లేదా మార్చి మొదటి వారంలో అసెంబ్లీ వేదికగా మెగా బడ్జెట్ ను ప్రవేశపెట్టేందుకు ఆర్థిక శాఖ రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసింది.




# బీఆర్ఎస్ అంటే బ్లాక్‌మెయిల్ రాజకీయాల సమితి

**పాత జిల్లాలను తొలగించం, కొత్త జిల్లాలు ఏర్పాటు చేయం**

- ఏప్రిల్ తరువాత రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు
- సింగరేణి కార్మికుల వల్లనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం
- కల్వకుంట్ల కిషన్‌రావు.. కేసీఆర్, కేటీఆర్ అరెస్టును ఆపుతున్నడు
- భూపాలపల్లి బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 8 (మనం బ్యూరో):** రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న జిల్లాలను తొలగించడం, కొత్త జిల్లాలను ఏర్పాటు చేయడం ప్రభుత్వ పరిశీలనలో లేవని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జిల్లా పునర్విభజనపై అందరి అభిప్రాయాలు తీసుకుని అసెంబ్లీలో చర్చ చేసిన తరువాతనే దీనిపై ఆలోచన చేస్తామని స్పష్టం చేశారు. ఆదివారం భూపాలపల్లిలో ఏర్పాటు చేసిన 'ప్రజా పాలన-ప్రగతి బాట' బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాకు గొప్ప చరిత్ర ఉంది. దేశానికి నాయకత్వం వహించిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఈ ప్రాంతం నుంచే

...మిగతా 2లో

## రాహుకేతువుల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలె

**కొత్తగూడెం బీజేపీ విజయ సంకల్ప సభలో రాంచందర్ రావు**



**హైదరాబాద్, ఫిబ్రవరి 8:** తెలంగాణ ముఖ్యమంతి రేవంత్ రెడ్డి రాహువు అయితే.. బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కేతువు అని టీబీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు అభివర్ణించారు. రాహు కేతువుల నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడాలంటూ ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం నాడు కొత్తగూడెంలో బీజేపీ విజయ సంకల్ప సభ పేరిట నిర్వహించిన

...మిగతా 2లో

## యూరియాపై బీఆర్ఎస్ ఆరోపణలు అవాస్తవం

**అబద్ధాలు మాట్లాడటం ఆ పార్టీ దిగజారుడుకు నిదర్శనం**

**స్పష్టం చేసిన మంత్రి తుమ్మల**



**హైదరాబాద్, ఫిబ్రవరి 8 (మనం బ్యూరో):** రాష్ట్రంలో యూరియా కోసం రైతులు క్యూలైన్లలో ఉన్నారని బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారం అబద్ధమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈమేరకు ఆదివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో తాము అధికారం చేపట్టిన ఈ రెండు సంవత్సరాలలో వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు చెప్పారు. సిద్దిపేట, గజ్వేల్‌లో ఎరువుల కోసం రైతులు క్యూలైన్లలో మరణించిన సందర్భాలు మరచిపోయి ఒకటి రెండు చోట్ల సాంకేతిక సమస్యసతో ఏర్పడిన రద్దీని కూడా రాజకీయంగా వాడుకునే పరిస్థితికి ఆ పార్టీ దిగజారిందన్నారు. రైతులు కొనుగోలు చేయకుండానే 7.60 లక్షల టన్నుల యూరియా ఈ యాసంగిలో ఏ విధంగా అమ్మకం జరిగిందో తెలుసుకోవాలన్నారు. వరి బోనస్ గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్‌కు లేదనీ, గత వానాకాలం నుంచి తగిన సమయంలో ఎరువులు కొద్ది రోజులు అందక రైతులు పడిన ఇబ్బందులను రాజకీయ లబ్ది కోసం ప్రతిపక్షం వాడుకుంటే పంచాయతీ ఎన్నికల్లో రైతులు కర్రు కాల్చి వాత పెట్టారన్నారు. యాసంగికి యూరియా 10.40 లక్షల మెట్రిక్ టన్నులు అవసరం ఉంటే ఇప్పటికే 8.42 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా జరిగిందనీ, 7.60 లక్షల మెట్రిక్ టన్నులు

...మిగతా 2లో

## స్వయం ఉపాధి మార్గాలపై దృష్టి పెట్టాలె

**మహిళల ఆర్థిక ఎదుగుదలకు అదే కీలకమన్న మంత్రి దామోదర్ రాజనర్సింహ**



**అందోలు, ఫిబ్రవరి 8:** మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే స్వయం ఉపాధిని పొందేందుకు మార్గాలను ఎంచుకోవాలని, ఇందుకు అవసరమైన సాకారాన్ని అందిస్తానని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సీ.దామోదర్ రాజనర్సింహ భరోసానిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా అందోలు-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని పలువార్డుల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో మహిళలు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అందోలు-జోగిపేట

...మిగతా 2లో

## అసత్య ప్రచారాలు నమ్మొద్దు

- 'ఓటుకు నోటు' కేసు ఆధారాలు భద్రం
- ఫోన్ ట్యాపింగ్ కేసువి కూడా సురక్షితమే
- అగ్నిప్రమాదంలో కొన్నిడాక్యుమెంట్లు మాత్రమే కాలిపోయినై
- డేటాకు నష్టం లేదు ఎఫ్ఎస్ఎల్ డైరెక్టర్ శిఖా గోయల్




**హైదరాబాద్, ఫిబ్రవరి 8(మనం ప్రత్యేక,ప్రతినిధి):** నాంపల్లిలోని ఫోరెన్సిక్ ల్యాబ్ (ఎఫ్ఎస్ఎల్)లో జరిగిన అగ్ని ప్రమాదంపై కొందరు సోషల్ మీడియా వేదికగా అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, అలాంటి అబద్ధపు ప్రచారలను నమ్మొద్దని ఎఫ్ఎస్ఎల్ ల్యాబ్ డైరెక్టర్ శిఖా గోయల్ అన్నారు. ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ శనివారం ఉదయం 10.08 గంటలకు అగ్ని ప్రమాదం చోటుచేసుకుందని, ప్రమాద విషయం తెలియగానే వెంటనే స్పందించిన అగ్నిమాపక సిబ్బంది 1.30 గంటలకు మంటలను ఆర్పివేశారన్నారు. ఎఫ్ఎస్ఎల్ ల్యాబ్, ట్రైనింగ్ హాల్ తో పాటు లైబ్రరీ, హెచ్ఆర్డీ గదికి మంటలు వ్యాపించాయని శిఖా గోయల్ తెలిపారు. అగ్నిప్రమాదంపై పోలీసులకు ఫిర్యాదు చేశామని, ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారని వెల్లడించారు. జరిగిన నష్టంపై అధికారులు అంచనాలు రూపొందిస్తున్నారని, ప్రమాద ఘటనపై పూర్తి

...మిగతా 2లో

## ఉపగ్రహాలపై నిఘా సామర్థ్యాన్ని సాధించిన భారత్

**ప్రైవేటు భాగస్వామ్యంతో అంతరిక్ష రంగంలో పురోగతి**




**హైదరాబాద్, ఫిబ్రవరి 8:** భారత అంతరిక్ష పరిశోధనల్లో ప్రైవేట్ భాగస్వామ్యం పెరుగుతున్న క్రమంలో పలు విజయాలు కూడా లభిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే అజిస్టా ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ సాధించిన ప్రగతి వార్తల్లోకి వచ్చింది. ఉపగ్రహం నుంచి కక్ష్యలోని వస్తువులను చిత్రీకరించే స్వదేశీ సాంకేతికతను విజయవంతంగా పరీక్షించింది. దీంతో ఉపగ్రహాలపై నిఘా ఉంచే సామర్థ్యాన్ని భారత్ సొంతం చేసుకుంది. 80 కిలోల భూ పరిశీలన ఉపగ్రహం ఏఎఫ్ఆర్ ను ఫాల్కన్ 9 ద్వారా అజిస్టా రెండున్నరేండ్ల క్రితం కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. ప్రస్తుతం విజయవంతంగా పనిచేస్తోన్న ఈ శాటిలైట్ మరో రెండున్నరేండ్లు సేవలు అందించగలదు. ఈ క్రమంలో పరిశోధనల్లో భాగంగా ఏఎఫ్ఆర్ సాయంతో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని అజిస్టా విజయవంతంగా చిత్రీకరించింది. వీటికి సంబంధించి ఫిబ్రవరి 3న రెండు ప్రయోగాలను వేర్వేరు వాతావరణ సందర్భాల్లో చేసింది. తొలి ప్రయోగాన్ని 300 కి.మీ దూరం నుంచి, రెండో ప్రయోగాన్ని 245 కి.మీ దూరం నుంచి చేసినట్లు వెల్లడించింది. ఈ రెండు సందర్భాల్లోనూ వేగంగా తిరుగుతున్న ఐఎస్ఎస్ను

...మిగతా 2లో



## 'నక్సలిజం'పై అమిత్ షా కీలక భేటీ

**రాయ్ పూర్, ఫిబ్రవరి 8:** ఈ ఏడాది మార్చి 31 నాటికి దేశంలో నక్సలిజాన్ని తుడిచిపెడతామన్న కేంద్రం ప్రకటనకు డెడ్ లైన్ సమీపిస్తున్న నేపథ్యంలో ఛత్తీస్ గఢ్‌లోని రాయ్‌పూర్‌లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలను సమీక్షించారు. వామపక్ష తీవ్రవాదంపై పోరాటంలో భాగంగా చేపట్టిన చర్యలు సత్ఫలితాలు ఇచ్చాయని 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. 'భద్రతా వ్యూహాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, మావోయిస్టుల ఆర్థిక నెట్వర్క్‌ను దెబ్బతీయడం,

...మిగతా 2లో

## అది పెద్ద లెక్కే కాదు

**అమెరికా నుంచి 500 బిలియన్ డాలర్ల దిగుమతులు చేసుకోవడం దేశానికి విషయమే కాదు**

**కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్**




**ఢిల్లీ, ఫిబ్రవరి 8:** అమెరికాతో కుదుర్చుకున్న మధ్యంతర వాణిజ్య ఒప్పందంలో భాగంగా ఆ దేశం నుంచి వచ్చే ఐదేళ్లలో భారత్ 500 బిలియన్ డాలర్ల (రూ.45 లక్షల కోట్లకుపైగా) విలువైన వస్తువులు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. అయితే, ఈ విషయంలో భారత్ కు ఎలాంటి ఇబ్బంది ఉండదని వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. వృద్ధి చెందుతున్న మన దేశ ఆర్థిక వ్యవస్థ దాదాపు రెండు ట్రిలియన్ డాలర్ల డిమాండ్ ను సృష్టిస్తుందనే విషయాన్ని లెక్కలోకి తీసుకుంటే.. ఇది చాలా తక్కువేనని చెప్పారు. 'భారత్ ప్రస్తుతం ఆయా దేశాల నుంచి ఏటా దిగుమతి చేసుకుంటున్న 300 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులను.. అమెరికా నుంచి కొనుగోలు చేయొచ్చు. అదేవిధంగా మన దేశ మొత్తం దిగుమతుల డిమాండ్ రాబోయే ఐదేళ్లలో రెండు ట్రిలియన్ డాలర్లకు పెరిగే అవకాశం ఉంది. ఇదే విషయాన్ని అమెరికన్ అధికారులకూ తెలిపాం. మార్కెట్ విషయంలో పోటీతత్వాన్ని కలిగి ఉండాలని సూచించాం' అని పీయూష్ గోయల్ 'పీటీఐ' వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. అగ్రరాజ్యం నుంచి మన దేశం ఇప్పటికే ఏటా 45-50 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటోందన్నారు. 'ప్రముఖ టెక్ సంస్థలు

...మిగతా 2లో

# బీఆర్ఎస్ అంటే బ్లాక్‌మెయిల్ రాజకీయాల సమితి

(మొదటి పేజీ తరువాయి)

ప్రాతినిధ్యం వహించారు. సింగరేణి కార్మికుల ప్రత్యేకతను ఉద్యమంలో చూశాం. రాజకీయ ప్రయోజనాల కోసం భూపాలపల్లి జిల్లాను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేస్తుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతానికి ఆ ఆలోచన లేదని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లలో ఎవరికైనా డబుల్ బెడ్ రూం ఇల్లు ఇచ్చిందా? కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు, కవితకు మాత్రం ఫామ్‌హౌస్‌లు వచ్చాయనీ, కేసీఆర్ క్లాస్‌మెట్ జహంగీర్‌కు మాత్రమే ఇప్పటి వరకు ఏమీ రాలేదని పేర్కొన్నారు. ఏడాదికి 2 లక్షల ఇండ్లు కడితే పదేండ్లలో 20 లక్షల ఇండ్లు కట్టే అవకాశం కేసీఆర్‌కు ఉండేది కానీ, కేసీఆర్ పేదల ఆత్మగౌరవాన్ని పట్టించుకోలేదు, పేదలపై ఆయనకు ప్రేమ లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రూ.22,500 కోట్లతో ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లునిర్మించి ఇస్తున్నామన్నారు.

ఇందిరమ్మ ఇండ్లు ఉన్న ఊరిలో ఓట్లన్నీ కాంగ్రెస్‌కేనని ఆనాడు చెప్పా. అందుకే ప్రజలు కాంగ్రెస్‌కు గంపగుత్తగా ఓట్లు వేశారనీ, ఏప్రిల్ తరువాత రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పారు. దక్షిణ కుంభమేళాగా సమ్మక్క...సారలమ్మ జాతర నిర్వహించుకున్నాం. బాసర నుంచి భద్రాచలం వరకు ఉన్న దేవాలయాలను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తాం, అటవీ ప్రాంతంలో రిసార్ట్‌లను అభివృద్ధి చేస్తామని తెలిపారు. బీఆర్ఎస్ నేతలు ఫోన్ ట్యాపింగ్ ద్వారా వ్యాపారులను బెదిరించి ఎలక్టోరల్ బాండ్ల రూపంలో రూ.1500 కోట్లు తీసుకున్నారు. బీఆర్ఎస్ అంటే బ్లాక్ మెయిల్ రాజకీయాల సమితిగా అభివర్ణించిన సీఎం పాపాల ఊబిలో ఆ పార్టీ కూరుకుపోయిందని వ్యాఖ్యానించారు.

వ్యాపారుల ఫోన్లు ట్యాప్ చేసి ఆస్తులు రాయించుకున్నరని బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారని గుర్తు చేశారు. కిషన్ రెడ్డి....కల్వకుంట్ల కిషన్‌రావుగా మారి కేసీఆర్, కేటీఆర్ అరెస్టును ఆపుతున్నరు. కిషన్ రెడ్డి నల్లికుట్ల మాటలు చెబుతున్నడు, సర్వం త్యాగం చేసిన గాంధీ కుటుంబాన్ని సీబీఐ, ఈడీ కేసులతో అవమానిస్తున్నారు. కాళేశ్వరంలో అవినీతి చేసిన కేసీఆర్‌ను ఎందుకు అరెస్టు చేయడం లేదు? ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్‌ను కాపాడుతున్నది మీరు కాదా? అని సీఎం కిషన్ రెడ్డిని ప్రశ్నించారు. సింగరేణి వారసత్వ ఉద్యోగాలపై కొందరు విష ప్రచారం చేస్తున్నారనీ, మెడికల్ బోర్డు పైన విష ప్రచారం చేసే వారిని మోకాళ్లపై కూర్చోబెట్టాలని పేర్కొన్నారు.

సింగరేణి కార్మికులు నిండు మనసుతో పనిచేసి కాంగ్రెస్ జెండాను మోయడం వల్లనే ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉంది. ఈ ప్రభుత్వం కార్మికులది.. వారికి నష్టం కలిగించే పని చేయమని స్పష్టం చేశారు. 2027లో రాబోయే గోదావరి పుష్కరాల సందర్భంగా రూ.4 వేలు ఖర్చు చేసి బాసర నుంచి భద్రాచలం వరకు పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.



# సర్దుబాటు అలవరచుకోవాలె

## ఎన్ఆర్ఐ జెన్ జీతో రాహుల్ భేటీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 8:** జీవితం ఎప్పుడూ సాఫీగా సాగదని, సర్దుబాటు చేసుకోవడం నేర్చుకోవాలని, పట్టుదలతో ముందుకు జెన్ జీ విద్యార్థులకు కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సూచించారు. యూఏఈకి చెందిన కొంతమంది ఎన్ఆర్ఐ విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. దీనికి సంబంధించిన ఓ వీడియోను యూట్యూబ్ వేదికగా పోస్ట్ చేశారు. 'జీవిత లక్ష్యాలు, గుర్తింపు, నేటి యువత ఎదుర్కొంటున్న ఒత్తిళ్ల గురించి యువ ఎన్ఆర్ఐ విద్యార్థులతో మాట్లాడాను. జెన్ జీలకు సవాలుగా మారిన.. ఉద్యోగం- అభిరుచుల బ్యాలెన్సింగ్, ఆందోళన (యాంగ్జైటీ) వంటి అంశాలపై చర్చించాం. తమలో ఆత్మవిశ్వాసం తక్కువగా ఉందని, ఇతరులు తమను జడ్జ్ చేస్తారేమోననే భయం ఉందని, అభద్రతాభావం నెలకొందని కొందరు చెప్పారు. ఏదేమైనా నేను చెప్పేది ఒక్కటే. నువ్వు ఎవరో చెప్పేందుకు ప్రపంచం ప్రయత్నించినా.. నీకు నువ్వు నిజాయతీగా ఉండటమనేది చాలా ముఖ్యం' అని రాహుల్ గాంధీ అన్నారు. ఒక వ్యక్తి సామర్థ్యం.. అతడు అనుకున్నదానికంటే చాలా ఎక్కువగా ఉంటుందని, భారత్ జోడో యాత్రలో తాను ఇదే విషయం తెలుసుకున్నట్లు రాహుల్ చెప్పారు. ఈ యాత్రలో భాగంగా వివిధ వర్గాల ప్రజలతో మమేకమయ్యానని, ప్రతి ఒక్కరికీ తమదైన ప్రయాణం ఉంటుందని గ్రహించినట్లు తెలిపారు.

# అది పెద్ద లెక్కే కాదు

(మొదటి పేజీ తరువాయి)

భారత్ లో భారీ పెట్టుబడులను ప్రకటించాయి. దేశంలో 10 గిగావాట్ల డేటా సెంటర్లు ఏర్పాటు కానున్నాయి. వాటి కోసం పరికరాలు అవసరమవుతాయి. ఈ డిమాండ్ను అమెరికా తీర్చొచ్చు. విమాన పరిశ్రమకు సంబంధించిన అవసరాలున్నాయి. విమానాల విషయంలో ఒక్క బోయింగ్కే మన దేశం నుంచి 50 బిలియన్ డాలర్ల విలువైన ఆర్డర్లు ఉన్నాయి. డేటా సెంటర్లు, ఏఐ మిషన్, తయారీ రంగం, ఖనిజాల ప్రాసెసింగ్ వంటి కార్యకలాపాలకు అధిక నాణ్యత కలిగిన యంత్రాలు, ఐసీటీ ఉత్పత్తులు, ఎన్విడియా చిప్ లు, క్వాంటం కంప్యూటింగ్ కోసం ఏఐ యంత్రాలు, ఉక్కు పరిశ్రమల కోసం కోకింగ్ బొగ్గు అవసరం. ఇవన్నీ అమెరికా సమకూర్చగలదు. కాబట్టి.. 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనుకుంటున్న మన దేశానికి ఏటా 100 బిలియన్ డాలర్ల దిగుమతులు చాలా తక్కువ అంచనా' అని గోయల్ స్పష్టం చేశారు.

# ఆడబిడ్డల ముఖాల్లో ప్రగతి తేజస్సు కనిపిస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి భూపాలపల్లి జిల్లాలో పర్యటించారు. రేగొండ మండలంలోని కొడవటంచ శ్రీలక్ష్మీ నృసింహ స్వామి దేవాలయాన్ని సహచర మంత్రులు శ్రీధర్ బాబు, కొండా సురేఖ, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, ఇతర ప్రభుత్వ ఉన్నతాధికారులతో కలిసి సందర్శించారు. అనంతరం ముఖ్యమంత్రితో కలిసి అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న మంత్రి ప్రసంగించారు.

### గత పాలకులు పట్టించుకోలేదు..

గత పదేండ్ల పాలనలో పేదల ఆత్మగౌరవ చిహ్నమైన ఇండ్లను కట్టించే విషయాన్ని పాలకులు పట్టించుకోలేదని మంత్రి విమర్శించారు. కానీ, తమ సర్కారు వచ్చిన రెండేండ్లలోనే మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చామని.. ఏప్రిల్ లో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేస్తామని వెల్లడించారు. ఆ తరువాత విడతల వారీగా అర్హులైన పేదలకు సొంతిల్లు ఇస్తామన్నారు.



ముఖ్యమంత్రి ఈవిషయంలో తగ్గేది లేదని స్పష్టం చేశారని.. వందకు వంద శాతం అర్హులైన ప్రతి ఒక్కరికీ సొంతింటి కలను నెరవేర్చే బాధ్యతను ప్రజాప్రభుత్వం తన భుజాలపైకి ఎత్తుకుందన్నారు.

### భూవివాదాలను పరిష్కరిస్తాం

రాష్ట్రంలోని కొన్ని జిల్లాలతో పాటు, మున్సిపాలిటీలో కూడా దశాబ్దాలుగా కొన్ని సర్వే నెంబర్లలో భూ వివాదాలు ఉన్నాయన్నారు. వాటిని పరిష్కరించేందుకు భూభారతి చటాన్ని తీసుకొచ్చామని వివరించారు.

లైసెన్స్ డ్ సర్వేయర్లను నియమించి ఇప్పటికే సర్వేలు ప్రారంభించామని మంత్రి పొంగులేటి గారు స్పష్టం చేశారు. త్వరలోనే భూసమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీనిచ్చారు. ఈ విధంగా ప్రజల కోసమే పని చేసే తమ ప్రజాప్రభుత్వంపై ప్రజలంతా చల్లని దీవెనలు ఇస్తూ.. ఘన విజయాలను అందించాలని మంత్రి కోరారు.

# పనికి రిటైర్మెంట్ ఉండదు

## తన పదవీ విరమణపై మోహన్ భాగవత్

**ముంబై, ఫిబ్రవరి 8:** తన రిటైర్మెంట్ ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. వయసుతో సంబంధం లేకుండా పనిని కొనసాగించాలని సంఘ్ తనను కోరిందన్నారు. ఒకవేళ దిగిపోవాలని ఆదేశిస్తే.. వైదొలగేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ముంబయిలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ మేరకు మాట్లాడారు. ఆరెస్సెస్ చరిత్రలో ఇంతవరకు ఎవరినీ పదవీ విరమణ చేయించాల్సిన పరిస్థితి రాలేదన్నారు. 'ఆరెస్సెస్ చీఫ్ పదవికి ఎన్నికలుండవు. రీజినల్, డివిజనల్ అధిపతులు సర్ సంఘ్ చాలక్ ను నియమిస్తారు. సాధారణంగా 75 ఏండ్లు నిండిన తర్వాత ఎలాంటి పదవిలో లేకుండా పని చేయాలంటారు. నాకు 75 నిండాయి. ఈ విషయాన్ని సంఘ్ కు తెలియజేశాను. కానీ.. యథావిధిగా కొనసాగాలని కోరింది. పదవి నుంచి వైదొలగాలని ఎప్పుడు కోరినా.. సిద్ధంగా ఉన్నాను. కానీ, పని నుంచి మాత్రం ఎప్పటికీ విరమణ ఉండదు'' అని భాగవత్ చెప్పారు.

### సంస్కారం పెంపొందించడమే సంఘ్ 'వృత్తి'..

వీర్ సావర్కర్కు భారతరత్న పురస్కారం ఇస్తే దాని ప్రతిష్ఠ పెరుగుతుందని భాగవత్ అన్నారు. దేశ ప్రయోజనాలకు నష్టం వాటిల్లకుండా భారత్-అమెరికాల మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరినట్లు భావిస్తున్నానని చెప్పారు. అన్ని వర్గాలను పరిగణనలోకి తీసుకొని 'ఉమ్మడి పౌరస్మృతి' రూపొందించాలని, అది విభేదాలకు దారితీయకూడదని పేర్కొన్నారు. ప్రచారం చేయడం సంఘ్ పని కాదని, సంస్కారాలను పెంపొందించడమేనని తెలిపారు.

# ఉపగ్రహాలపై నిఘా సామర్థ్యాన్ని సాధించిన భారత్

(మొదటి పేజీ తరువాయి)

ఏఎఫ్ఆర్ సెన్సర్లు స్పష్టంగా చిత్రీకరించాయని.. ట్రాకింగ్ అల్గరిథమ్ లు, ఎలక్ట్రో-ఆప్టికల్ ఇమేజింగ్ వందశాతం కచ్చితత్వాన్ని ప్రదర్శించాయని తెలిపింది. ఈ రెండు సాంకేతికతలను దేశీయంగానే అభివృద్ధి చేశామని, కక్ష్యలోని వస్తువులను ట్రాక్ చేసేందుకు ఇవి ఉపయోగపడతాయని అజిస్టా వెల్లడించింది. కమ్యూనికేషన్, నావిగేషన్, భూమి పరిశీలన, వ్యూహాత్మక అవసరాల కోసం ప్రస్తుతం భారత్ దాదాపు 50 శాటిలైట్లను ఆపరేట్ చేస్తోంది. వీటికి రక్షణ కల్పించేందుకు కక్ష్యలో ఇతర ఉపగ్రహాలు ఏం చేస్తున్నాయనే విషయం తెలుసుకోవడం ఎంతో అవసరమని నిపుణులు చెబుతున్నారు. ఈ నిఘా సామర్థ్యాలపై ఇస్రో ఇప్పటికే దృష్టి పెట్టగా.. వీటికి అజిస్టా వంటి ప్రైవేటు రంగ సంస్థల పరిశోధనలు మరింత దోహదం చేస్తాయని అంటున్నారు.



# 'నక్సలిజం'పై అమిత్ షా కీలక భేటీ

(మొదటి పేజీ తరువాయి)

లొంగుబాటు పాలసీల వంటివి నక్సలిజంపై పోరాటంలో సత్ఫలితాలు ఇచ్చాయి' అని అమిత్ షా తెలిపారు. నిర్దేశించుకున్న గడువులోపు నక్సలిజాన్ని నిర్మూలిస్తామని పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో ఛత్తీస్ గఢ్, తెలంగాణ, ఒడిశా, మహారాష్ట్ర, ఝార్ఖండ్ రాష్ట్రాల అధికారులు, కేంద్ర సంస్థలు, భద్రతాబలగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మావోయిస్టులపై కేంద్రం కొన్నేండ్లుగా ఉక్కుపాదం మోపుతోంది. నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలు తీవ్రతరం చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గతేడాది జనవరి నుంచి ఛత్తీస్ గఢ్‌లో జరిగిన ఎన్ కౌంటర్లలో నంబాల కేశవరావు వంటి అగ్ర నేతలు సహా 500 మందికిపైగా మావోయిస్టులు హతమయ్యారు. అదే వ్యవధిలో రాష్ట్రంలో దాదాపు 1,900 మంది నక్సలైట్లు అరెస్టయ్యారు. 2,500 మందికి పైగా లొంగిపోయిన విషయం తెలిసిందే.

# అసత్య ప్రచారాలు నమ్మొద్దు

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టత వచ్చాక వివరాలు వెల్లడిస్తామని శిఖాగోయల్ అన్నారు. ఓటుకు నోటు, ఫోన్ ట్యాపింగ్ కీలక కేసుల్లోని ఆధారాలు కాలిపోయినట్లు దుష్ప్రచారం జరుగుతోందని, ఆయా కేసులకు సంబంధించిన సామగ్రిని గతంలోనే కోర్టుకు అప్పగించామని వెల్లడించారు. 2015 నాటి ఏసీబీ కేసు విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లోనమోదైన కేసులోనూ ఆధారాలు కోర్టుకు సమర్పించామన్నారు. 2024 వరకు సేకరించిన 136 ఆధారాల్లో 7 మినహా మిగతావన్నీ న్యాయస్థానానికి ఇచ్చేశాం. అన్ని ఆధారాలు, పరికరాలను ఎఫ్ఎస్ఎల్ సురక్షితంగా ఉంచుతుందని, ఏదైనా ప్రమాదం జరిగితే మా బృందం పూర్తి సమాచారాన్ని పునరుద్ధరిస్తుందని శిఖా గోయల్ వెల్లడించారు.

### ఆధారాలు.. భద్రం:

ఈ ఘటనలో, గతంలో సంచలనం సృష్టించిన 'ఓటుకు నోటు', 'ఫోన్ ట్యాపింగ్' కేసులకు సంబంధించిన కీలక ఆధారాలు కాలిపోయాయంటూ సోషల్ మీడియాలో, కొన్ని మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం జరిగింది. అయితే ఈ ప్రచారాన్ని ఎఫ్ఎస్ఎల్ డైరెక్టర్ శిఖా గోయల్ తీవ్రంగా ఖండించారు. కీలక కేసులకు సంబంధించిన ఆధారాలన్నీ సురక్షితంగా ఉన్నాయని, ఎలాంటి డేటా నష్టం జరగలేదని ఆమె స్పష్టం చేశారు.శనివారం ఉదయం 10:08 గంటల సమయంలో ల్యాబ్ కార్యాలయంలోని సీజ్డ్ ప్రాపర్టీస్ విభాగంలో మంటలు చెలరేగాయి. అక్కడి సిబ్బంది గమనించి వెంటనే అప్రమత్తమైనప్పటికీ, మంటలు వేగంగా ల్యాబ్తో పాటు శిక్షణా కేంద్రానికి వ్యాపించాయి. ఈ ప్రమాదంలో కొన్ని అనాలసిస్ డాక్యుమెంట్ ఫైళ్లు మాత్రమే దగ్ధమయ్యాయని, వాటిని కూడా రికవరీ చేసే ప్రక్రియ కొనసాగుతోందని శిఖా గోయల్ వివరించారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని, ప్రాణనష్టం జరగలేదని తెలిపారు. 'ఓటుకు నోటు' కేసుకు సంబంధించిన 16 మెటీరియల్ ఆబ్జెక్టులను 2015లోనే స్వీకరించి, పరీక్షించిన తర్వాత 2021 మార్చిలోనే ఏసీబీ కోర్టుకు తిరిగి సమర్పించామని స్పష్టం చేశారు. ప్రమాదం జరిగినప్పుడు ఈ కేసుకు సంబంధించిన ఒక్క ఆధారం కూడా ఎఫ్ఎస్ ఎల్‌లో లేదని ఆమె తెలిపారు.

### డేటా...రికవరి:

అదేవిధంగా, ఇటీవలి ఫోన్ ట్యాపింగ్ కేసుకు (పంజాగుట్ట పీఎస్ క్రైమ్ నెం. 243/2024) సంబంధించి మార్చి 2024 నుంచి జనవరి 2026 మధ్య అందిన 132 మెటీరియల్ ఆబ్జెక్టులను పూర్తిగా పరిశీలించామని, వాటన్నింటినీ సురక్షితంగా వెలికితీశామని శిఖా గోయల్ తెలిపారు. వాటి నివేదికలు ఇప్పటికే కొన్ని కోర్టుకు సమర్పించగా, మరికొన్ని సిద్ధమవుతున్నాయని అన్నారు. ఒకవేళ ఏవైనా డాక్యుమెంట్లు కాలిపోయినా, వాటి డేటాను తిరిగి పొందే సాంకేతిక సామర్థ్యం తమ బృందానికి ఉందని, ఆధారాల భద్రత విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉంటామని ఆమె హామీ ఇచ్చారు.ల్యాబ్‌లో దగ్ధమైనవి ఇప్పటికే కోర్టులకు సమర్పించిన డాక్యుమెంట్ల కాపీలేనని, ఒరిజినల్స్ కోర్టు వద్ద భద్రంగా ఉంటాయని ఆమె పునరుద్ఘాటించారు. ఈ అగ్నిప్రమాదంపై సామాజిక మాధ్యమాల్లో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# రాహు కేతువుల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలె

(మొదటి పేజీ తరువాయి)

భారీ సభలో ఎన్.రాంచందర్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచిందని బీఆర్ఎస్ పార్టీ అని విమర్శించారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో ఒక్కటి మినహా హామీల అమలులో విఫలమైందంటూ మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే కేంద్ర పథకంతో ఇంటింటికీ తాగునీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ వస్తుందన్నారు.

కొత్తగూడెం కార్పొరేషన్లో పన్నుల వసూళ్లు మినహా పనులు లేవని రాంచందర్ రావు వ్యంగ్యంగా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు లేవని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొనటం వెనుక ఉన్న ఆంతర్యాన్ని గమనించాలంటూ ప్రజలకు సూచించారు. కేంద్రంలోని ఎన్డీయే కూటమి తీసుకువచ్చిన అమృత్ పథకంతో కొత్తగూడెం కార్పొరేషన్ ఆధునీకరణ పనులు చేపడతామన్నారు. కాంగ్రెస్ పార్టీలోని వర్గ పోరుతో కుంభకోణాలు బట్టబయలు అవుతున్నాయని పేర్కొన్నారు. సింగరేణిలో నైనీ టెండర్ల రద్దు వెనుక కుంభకోణం ఉందని ఆరోపించారు. సింగరేణిలో అప్పుల కారణంగా జీతాలు ఇచ్చే స్థాయిని దిగజార్చారంటూ పాలకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ సూచనల మేరకు సింగరేణిపై ఇటీవల కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి సమీక్షించారని గుర్తు చేశారు. సింగరేణిలోని సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్తానని ఈ సందర్భంగా కార్మికులకు తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు హామీ ఇచ్చారు. రాష్ట్ర కేబినెట్లోని బీసీల లెక్క తేల్చాలంటూ రేవంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శాసన సభలో సభ్యత్వం లేకుండా ఒక ముస్లింకి మంత్రి పదవి కేటాయించారంటూ అధికార కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలపై తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు మండిపడ్డారు. ఈ రెండు పార్టీలవి ఒకే విధానాలని ఆరోపించారు.

బీఆర్ఎస్ హయాంలో కుంభకోణాల ఫైల్స్ కాలిపోయాయని.. దీంతో వాస్తవాలు బట్టబయలు కాకుండా కుట్ర జరిగిందంటూ టీ బీజేపీ చీఫ్ నిప్పులు చెరిగారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించిన ఎఫ్ఎస్ఎల్ ఫైల్స్ కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో తగులబడటం వెనుక ఆంతర్యాన్ని గమనించాలంటూ ప్రజలకు ఈ సందర్భంగా టీ బీజేపీ చీఫ్ హితవు పలికారు. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి కేసును 10 ఏళ్లపాటు బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని పేర్కొన్నారు. అవినీతి విచారణల్లో అధికారులను అరెస్ట్ చేశారని.. మరి నాయకులపై చర్యలు ఏవంటూ ఆయా పార్టీల నేతలను సూటిగా ప్రశ్నించారు. తెలంగాణలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిద్దాం, తెలంగాణను కాపాడు కుందామంటూ ప్రజలకు టీ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు స్పష్టం చేశారు.

# స్వయం ఉపాధి మార్గాలపై దృష్టి పెట్టాలె

(మొదటి పేజీ తరువాయి)

మున్సిపాలిటీలో అనేక అభివృద్ధి పనులను జరుగుతున్నాయని, కానీ వాటి వలన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు తమకు లభించడం లేదని, అందోలులో కూరగాయల మార్కెట్ (సంత) లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని, ఆర్టీసీ బస్సులు కూడా అపడం లేదని వారు ఆయన ముందు ప్రస్తావించారు. ఈ విషయంపై స్పందించిన మంత్రి మహిళలు ఆర్థికంగా స్థిరపడేందుకు వ్యాపార రంగాలపై దృష్టి పెట్టాలన్నారు. డ్రై క్లీనింగ్ సెంటర్లు, టైలరింగ్, ఎంబ్రాయిడర్ వర్కింగ్, కూరగాయాలు దుకాణాలు వంటి వాటిని ఏర్పాటు చేసుకునేందుకు తనవంతు సహాయ సాకారాలను అందిస్తానని ఆయన హామీనిచ్చారు. సంగుపేట చౌరస్తా వద్ద కూరగాయాల మార్కెట్ ఏర్పాటుకు షెడ్ను ఏర్పాటు చేస్తానని తెలిపారు. అంతేకాకుండా యువతీ, యువకులకు ఉద్యోగాల కల్పనకు పరిశ్రమల ఏర్పాటు చేయిస్తానని ఆయన తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మంత్రి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీ ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ ఎస్.జగన్మోహన్రెడ్డి, పీసీసీ సభ్యుడు గజ్జడ కిషన్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.జగన్మోహన్రెడ్డి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు ఎస్.సురేందర్గౌడ్, ఆర్.ప్రదీప్గౌడ్, హరికృష్ణాగౌడ్, డి.శివశంకర్, తోట్ల రామకృష్ణ నాయకులు శ్రీనివాస్ యాదవ్, సురోతమ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# మత్తు మందు ఇచ్చి నగలు మాయం చేసిండ్రు

**హైదరాబాద్, ఫిబ్రవరి 8:** నగరంలోనే సంపన్న ప్రాంతమైన జూబ్లీహిల్స్‌లో ఘరానా చోరీ కలకలం రేపింది. నమ్మకంగా పనిలో చేరిన ఓ వంట మనిషి, తోటి పని మనుషులకు మత్తు మందు ఇచ్చి సుమారు రూ.20 లక్షల విలువైన నగదు, నగలతో పరారయ్యాడు. వివరాల్లోకి వెళితే.. నందగిరి హిల్స్ లోని ఓ ఇంట్లో భువన్ అనే నేపాలీ యువకుడు 15 రోజుల క్రితమే వంట మనిషిగా పనిలో చేరాడు. అయితే, బుధవారం తన పుట్టినరోజు అంటూ తోటి పని మనుషులను, వాచ్మెన్ను నమ్మించాడు. బర్త్డే వేడుకల పేరుతో అందరికీ కూల్ డ్రింక్స్ పంపిణీ చేశాడు. ఆ కూల్ డ్రింకులో ముందే మత్తు మందు కలిపిన భువన్, అందరూ స్పృహ కోల్పోగానే అసలు పని మొదలుపెట్టాడు. ఇంట్లోని బీరువాలో ఉన్న సుమారు రూ.20 లక్షల విలువైన నగదు, బంగారు ఆభరణాలను దోచుకుని అక్కడి నుంచి పరారయ్యాడు. గురువారం ఉదయం ఎంతసేపటికీ పని మనుషులు నిద్ర లేవకపోవడం, వాచ్మెన్ అపస్మారక స్థితిలో పడి ఉండటంతో అనుమానం వచ్చిన ఇంటి యజమానులు లోపలికి వెళ్లి చూడగా చోరీ జరిగినట్లుగా గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.

# రాజకీయాల్లో నోరు పారేసుకోవడం మొదలు పెట్టిందే కేసీఆర్

## ఏబీ వెంకటేశ్వరరావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 8:** రాజకీయాల్లో నోరు పారేసుకోవడం అనేది తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ నుంచే మొదలైందని రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు అన్నారు. కేసీఆర్ ను గురువుగా భావించి ఆ పరంపరను రాష్ట్రంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ కొనసాగిస్తున్నారని ఆయన తెలిపారు. జగన్ హయాంలో టీడీపీ నేతలపై వైసీపీ నేతలు బూతులతో విరుచుకుపడిన ఘటనలను ఉద్దేశించి వెంకటేశ్వరరావు మాట్లాడారు.

మన దేశంలో ఎవరు ఎక్కడైనా ఉండొచ్చని, కానీ తెలంగాణ ఉద్యమ సమయంలో ఏపీ వారిని కేసీఆర్ నోటికొచ్చిన బూతులు తిట్టారన్నారు. అప్పటి పరిస్థితిని బట్టి ఆయనకు ధీటుగా మాట్లాడిన వారు ఎవరూ లేరని ఏబీ వెంకటేశ్వరరావు తెలిపారు. ఎదుటి వారిని తొక్కుకుంటూ వెళితే గాని రాజకీయాలు చేయలేమనే మూడ్లో అప్పట్లో కేసీఆర్, ఆ తర్వాత జగన్ ప్రయాణం చేశారని చెప్పారు. ఉన్నతమైన స్థానాల్లో ఉన్న వాళ్లు బూతులు మాట్లాడటం సరికాదని ఏబీ వెంకటేశ్వరరావు సూచించారు.

# యూరియాపై బీఆర్ఎస్ ఆరోపణలు అవాస్తవం

(మొదటి పేజీ తరువాయి)

రైతులకు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ఈ వానాకాలం పత్తి రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కిసాన్ యాప్ విజయవంతం కావడంతో అదే ప్రాతిపదికన యూరియా యాప్‌ను తీసుకొచ్చి పరిశీలిస్తుంటే బీఆర్ఎస్ నాయకులకు వచ్చిన ఇబ్బంది ఏంటో చెప్పాలన్నారు. యాప్ అమలులో ఉన్న జిల్లాల రైతులను అడిగి తెలుసుకుంటే బాగుంటుందనీ, మిగతా అన్ని జిల్లాలలో రైతులకు అవసరం మేరకు యూరియా సరఫరా చేస్తుంటే తిరిగి రైతులలో ఆందోళన సృష్టించడానికి రోజుకొకరు యూరియా అని యాప్ అని మాట్లాడుతుంటే రైతులు నవ్వుకుంటున్నారని వ్యాఖ్యానించారు. యాప్ ద్వారా 22 జిల్లాల రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇప్పటికే 2.64 కోట్ల బస్తాల యూరియాను కొనుగోలు చేశారని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.



# ప్రజా సమస్యల పరిష్కారంలో పాత్రికేయుల పాత్ర మరువలేనిది

- జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్త
- అర్హులైన ప్రతి పాత్రికేయుడికి ఇండ్లు ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ
- ప్రెస్ క్లబ్ నూతన కమిటీకి అభినందనలు : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



హైదరాబాద్, మనం ప్రతినిది : ప్రభుత్వానికి, ప్రజలకి వారధిగా పనిచేసే జర్నలిస్టులు నిజమైన సమాజ, ప్రజా సేవకులు అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కొనియాడారు. నాటి నుంచి నేటి వరకు అనేక మంది జర్నలిస్టులు సమాజానికి స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. ఇటీవల నూతనంగా ఏర్పడ్డ ఉప్పల్ ప్రెస్ క్లబ్ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని ఆదివారంనాడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, అర్హులైన ప్రతి సీనియర్ జర్నలిస్టుకు పట్టాలు, లేదా ఇళ్లు ఇప్పించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ముఖ్యంగా ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధిలో పాత్రికేయుల పాత్ర మరువలేనిదని అన్నారు. ప్రతి (నిమిషం)సమస్యపై కూడా ప్రజలతో మమేకమై, వారి సమస్యలను అటు అధికారులు, ఇటు ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకురావడంలో పాత్రికేయుల పాత్ర అభినందనీయమని ఆయన తెలిపారు. కొత్తగా ఎన్నికైన ఉప్పల్ ప్రెస్ క్లబ్ కమిటీకి తన వంతు సహాయసహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. అంతకుముందు ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఎన్నికైన వేముల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గ్యారంపల్లి శివాజీ, వర్కింగ్ ప్రెసిడెంట్ పారేల్లి సాగర్, ఉపాధ్యక్షులు ఏవి శ్రీధర్ రావు, కూకుట్ల నరోత్తం రెడ్డి, కోశాధికారి గుత్తి శేఖర్, జాయింట్ సెక్రటరీ దాస రాజు, ప్రధాన ముఖ్య సలహదారులు, సీనియర్ జర్నలిస్టులు కోడికంటి శ్రీనివాస్, దొంతుల వెంకట్రామిరెడ్డి, కొలనుపాక చంద్రమౌళి, పల్లా మహేందర్ రెడ్డి, ఎస్. ముత్యంరెడ్డి, కమిటి సభ్యులైన ఓ.రమేష్, రాజులను ఎమ్మెల్యే అభినందించారు.

# ఓటుతో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పండి

## తాండూరులో మున్సిపల్ ఎన్నికల ప్రచారం చేసిన కేటీఆర్



హైదరాబాద్, మనం ప్రతినిధి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇప్పటిదాకా ఉన్న అందరూ ముఖ్యమంత్రుల్లో రేవంత్‌రెడ్డి వంటి ముఖ్యమంత్రి చరిత్రలోనే ఎవరూ లేరని సంచలన వ్యాఖ్యలు చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన, రేవంత్ రెడ్డి పాలనపై ఘాటుగా విమర్శలు గుప్పించారు. ప్రజలను, ప్రతిపక్షాలను, చివరికి ఆడబిడ్డలను అడ్డగోలుగా తిడుతూ నీచమైన మాటలు మాట్లాడుతున్న వ్యక్తి రేవంత్ రెడ్డి అని అన్నారు. ఇప్పటిదాకా చరిత్రలో ఎన్‌టీ రామారావు, చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి నుంచి మొదలుకొని కేసీఆర్ వరకు అనేకమంది ముఖ్యమంత్రుల్ని చూశామని, కానీ ఇంత దారుణంగా మాట్లాడిన నీచమైన వ్యక్తి ఇంకెవరూ లేరని కేటీఆర్ అన్నారు. ఏ ముఖ్యమంత్రి అయినా రాష్ట్రంలో ఒక పట్టణానికి వస్తే ఆ పట్టణానికి చేసే అభివృద్ధి కార్యక్రమాలు చెబుతారు, ప్రజలకి నాలుగు మంచి మాటలు చెప్పి మాట్లాడుతారన్నారు. కానీ, రేవంత్ రెడ్డి మాత్రం ఏ పట్టణానికి వెళ్లినా అడ్డగోలుగా బూతులు మాట్లాడడం తప్పించి చేస్తున్నది ఏమీ లేదన్నారు. కేవలం కేసీఆర్‌ని బూతులు తిట్టాలనే ఏకైక ఉద్దేశంతో రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారన్నారు. రెండు సంవత్సరాల్లో జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో పండుకోవడం తప్పించి పరిపాలన చేసింది లేదని రేవంత్ రెడ్డిని విమర్శించారు. ప్రతిరోజూ వందల కోట్ల రూపాయలు దోచుకోవడమే ఏకైక అజెండా పెట్టుకొని అవినీతికి రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారని కేటీఆర్ విమర్శించారు. ఇక, ప్రజలు తమకు ఇచ్చిన హామీల అమలుకు సంబంధించి అడిగితే అడ్డగోలు మాటలు మాట్లాడుతూ.. ప్రతిపక్షాలు నిలదీస్తే వారిపైన అక్రమ కేసులు పెడతానని రేవంత్ రెడ్డి అంటున్నాడని కేటీఆర్ తెలిపారు. ఎన్ని కేసులు పెట్టుకున్నా భయపడేటోళ్లు ఎవరూ తెలంగాణలో లేరని కేటీఆర్ హెచ్చరించారు. ఎన్ని రకాల కుట్రలు చేసినా రేవంత్ రెడ్డిని భవిష్యత్తులో వదిలిపెట్టేదే లేదని కేటీఆర్ తేల్చి చెప్పారు.

ఈ కాంగ్రెస్ పార్టీ ఉండేది ఇంకో రెండు సంవత్సరాలు మాత్రమే అని, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీకి కరెంటు కట్ అవుతుందని కేటీఆర్ అన్నారు. ఇచ్చిన కాలేజీ బిల్డింగ్‌ను తీసుకెళ్లి కొడంగల్ మెడికల్ కాలేజీ అని పెట్టిన రేవంత్ రెడ్డి తాండూరుకి వెయ్యి కోట్లు ఇస్తానని చెబుతున్న అబద్ధపు హామీలను ప్రజల్లో ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తాండూరు నర్సింగ్ కాలేజీని ఎత్తుకుపోయిన దొంగ రేవంత్ రెడ్డి అని విమర్శించారు. తాండూరు అభివృద్ధికి ఏం చేస్తారో రేవంత్ రెడ్డి చెప్పాలని, ముఖ్యంగా తాండూరుకి ఇచ్చిన నర్సింగ్ కాలేజీ తాండూరులోనే ఉంచుతానని నిజాయితీగా చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ నేతలు మున్సిపల్ ఎన్నికల సందర్భంగా అక్రమంగా సంపాదించిన డబ్బులతో ఓట్లు కొనడానికి వస్తే, ఇప్పటిదాకా వివిధ సంక్షేమ పథకాలు ఎగగొట్టి బాకీ పడిన లక్షల రూపాయలను గుర్తు చేసి నిలదీయాలని ప్రజలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈరోజు తాండూరులో ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లో 36కు 36 వార్డులను కారు గుర్తుకు ఓటేసి గెలిపిస్తే కాంగ్రెస్‌కి గట్టి గుణపాఠం అవుతుందని కేటీఆర్ ప్రజలకు తమ పార్టీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు.




## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వైన్స్, బార్లు బంద్

షాద్ నగర్, ఫిబ్రవరి 8 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో, ఎన్నికల నిబంధనల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల పరిధిలో వైన్స్ షాపులు, బార్లను తాత్కాలికంగా మూసివేయనున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ నెల 9వ తేదీ సాయంత్రం 5 గంటల నుండి 11వ తేదీ వరకు, అలాగే ఫలితాల ప్రకటన నేపథ్యంలో 13వ తేదీన వైన్స్ షాపులు, బార్లు పూర్తిగా బంద్గా ఉంటాయి. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా సాగేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

# సామాజిక సేవల్లో జర్నలిస్టులు ముందుండాలే?

## టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ

హైదరాబాద్, మనం ప్రతినిధి : సమాజంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న జర్నలిస్టుల పాత్ర మరువలేనిదని టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ కొనియాడారు. సామాజిక రుగ్మతల పరిష్కారం, సేవా కార్యక్రమాలు చేపట్టడంలో జర్నలిస్టులు ముందుండాలని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారంనాడు టీయూడబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ జర్నలిస్టుల బృందాన్ని విరాహత్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి జర్నలిస్ట్ తమ సంక్షేమ కార్యక్రమాలతో పాటు సామాజిక బాధ్యతగా సమాజంలో చోటు చేసుకుంటున్న మార్పులు, మూఢ నమ్మకాలు, పలు రుగ్మతులపై వివిధ ప్రజా సంఘాలతో కలిపి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. నాటితో పోల్చుకుంటే? నేటి జర్నలిజంలో నానాటికీ పెరిగిపోతున్న పెడ ధోరణులను



అరికట్టాలని సూచించారు. తమకు తాముగా జర్నలిజం విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క జర్నలిస్టుపై ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. సమస్యల బారిన పడ్డ వర్కింగ్ జర్నలిస్టులతో పాటు, అన్యాయానికి గురైన బాధిత జర్నలిస్టులు, డెస్క్ రిపోర్టర్లు, సబ్ ఎడిటర్స్, అక్రిడిటేషన్స్ సమస్యలు, హక్కుల సాధనకై వారి పక్షాన ఉద్యమించిన చరిత్ర టీయూడబ్ల్యూజేది అని ఆయన గుర్తు చేశారు. ఎప్పుడైనా జర్నలిస్టులకి ఈ యూనియన్ అండగా ఉంటుందని విరాహత్ అలీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతుల వెంకట్రామిరెడ్డి, ఉప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల తిరుపతిరెడ్డి, , ప్రధాన ముఖ్య సలహాదారులు కోడికంటి శ్రీనివాస్, కొలనుపాక చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి గ్యారంపల్లి శివాజీ, వర్కింగ్ ప్రెసిడెంట్ పారేల్లి సాగర్, ఉపాధ్యక్షులు ఏవి శ్రీధర్ రావు, కూకుట్ల నరోత్తంరెడ్డి, కోశాధికారి గుత్తి శేఖర్, జాయింట్ సెక్రటరీ దాస రాజు, తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కల్తీ నెయ్యి పాపాత్ములను త్వరగా శిక్షించు స్వామి



- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

తిరుపతి, ఫిబ్రవరి 8 మనం న్యూస్: కల్తీ నెయ్యి కి పాల్పడిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు త్వరగా శిక్ష పడేలా చూడాలని శ్రీ వెంకటేశ్వర స్వామిని కోరుకున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వెల్లడించారు. కొవ్వుతో చేసిన రసాయనాలతో నెయ్యి చేసి సిట్ పేరిట క్లీన్ చిట్ అని అబద్ధాలు ప్రచారం చేస్తున్న కరుణాకర్ రెడ్డి కి మంచి బుద్ధి ప్రసాదించాలని శ్రీవారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. శ్రీవారి అన్నప్రసాదాలకు వాడే నెయ్యిని కల్తీ చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులకు శిక్ష త్వరగా పడాలని కోరుతూ ఆదివారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆధ్వర్యంలో జనసేన పార్టీ హరే రామ హరే కృష్ణ ఆలయం నుంచి గరుడ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించింది. ర్యాలీని ఉద్దేశించి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ కల్తీ నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని ఎన్ డిడిబి నిర్ధారించిందన్నారు. అలాగే సిట్ కూడా ఛార్జ్ షీట్ లోని 35,36 పేజీల్లో నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసినట్లు నిర్ధారించిందని ఆయన చెప్పారు. పాలు, పెరుగు, వెన్న వాడకుండా కేవలం రసాయనాలతో నెయ్యి చేశారని ఆయన తెలిపారు. రసాయనాల్లో వాడిన మోనోగ్లిజరైట్స్, లాక్టిక్ యాసిడ్, బీటా కిరోటిన్, పామ్ కెర్నల్ ను జంతువుల కొవ్వు ను రెండు వందల నుంచి రెండు వందల యాభై సెంటిగ్రేడ్ హీట్ లో కరిగిస్తే తయారయ్యేవని ఆయన వివరించారు. ఇంత స్పష్టంగా కల్తీ నెయ్యి లో జంతువుల కొవ్వు కలిసినట్లు నిర్ధారణ అయినా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎదురుదాడి చేయడం వారి అవివేకమని ఆయన విమర్శించారు. ఒకపక్క వైవీ సుబ్బారెడ్డి నెయ్యిలో కల్తీ జరిగిందని చెబితే లడ్డూ ప్రసాదాలను కల్తీ చేసిన మనకు భగవంతుడు ఎటువంటి శిక్ష వేశాడో అని మాజీ మంత్రులు రోజా, జోగి రమేష్ లు మాట్లాడుకోవడం భగవంతుడే వారి చేత నిజం చెప్పించారన్నారు. తాడేపల్లి ప్యాలెస్ లో ఉండే జగన్మోహన్ రెడ్డికి ముడుపులు చెల్లించేందుకు కరుణాకర్ రెడ్డి వేసిన ప్లాన్ మేరకే నెయ్యి టెండర్ నిబంధనలు మార్చి కల్తీ నెయ్యి కి పాల్పడ్డారని ఆయన విమర్శించారు. దీనితో భక్తుల సొమ్ము రెండు వందల యాభై కోట్లు నష్టం వాటిల్లిందని ఆయన ఆరోపించారు. హవాలా ద్వారా 25 కోట్లు చేతులు మారిందని ఆయన తెలిపారు. కానీ కరుణాకర్ రెడ్డి మాత్రం నెయ్యి కల్తీ జరగలేదని అందులో జంతువుల కొవ్వు కలవలేదని అబద్ధాలు ప్రచారం చేస్తున్నాడని ఆయన చెప్పారు. నెయ్యి కల్తీ జరగలేదని కరుణాకర్ రెడ్డి శ్రీవారి పాదాల చెంత ప్రమాణం చేయాలని ఆయన సవాల్ చేశారు. కాగా చట్టపరంగా కల్తీ నెయ్యి దందా కు పాల్పడిన వారందరికీ శిక్ష పడటం ఖాయమని ఆయన చెప్పారు. కరుణాకర్ రెడ్డి వెంటనే ప్రజలకు క్షమాపణలు చెప్పాలని లేకుంటే వేంకటేశ్వర స్వామి పెద్ద శిక్ష వేయడం ఖాయమని ఆయన హెచ్చరించారు. కరుణాకర్ రెడ్డికి మంచి బుద్ధి ప్రసాదించాలని శ్రీవారిని ప్రార్థిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, నగర అధ్యక్షులు రాజా రెడ్డి, క్రికెట్ విజయ్, సుధాకర్, సాని శ్రీనివాస్ రాయల్, కార్పొరేటర్లు ఎస్ కే బాబు, పొన్నాల చంద్ర, ఆదం సుధాకర్ రెడ్డి,వరికుంట్ల నారాయణ , సునీల్ చక్రవర్తి, ఆముదాల వెంకటేష్,దూది శివ, కేఆర్ శంకర్, జానపద కళాకారుల అధ్యక్షులు యాదగిరి, సుభాషిణి, శిరీష, రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బాలసుబ్రమణ్యం,ఆళ్వార్ మురళీ, బుజ్జిబాబు, సుధాకర్ , మణి, జానకి రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో అతి తక్కువ ఖర్చుతో వివాహాది శుభ కార్యాలు

- ఉచితంగానే వివాహాలు
- కళ్యాణ వేదిక వద్ద భక్తులకు అందుబాటులో వివిధ పూజా కార్యక్రమాలు
- పురోహిత సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహణ



తిరుమల, ఫిబ్రవరి 8,మనం న్యూస్: తిరుమలలోని శ్రీవారి కళ్యాణ వేదిక వద్ద ఉన్న పురోహిత సంఘం ఆధ్వర్యంలో భక్తులు, గృహస్తులకు అవసరమైన వివిధ సంప్రదాయ పూజ కార్యక్రమాలను నిర్దేశిత రుసుముతో నిర్వహిస్తున్నారు. ఈ పురోహిత సంఘం ద్వారా వివాహం, ఉపనయనం, సత్యనారాయణ వ్రతం, నామకరణం, అన్నప్రాసన, అక్షరాభ్యాసం, వాహన పూజ తదితర ముఖ్యమైన ధార్మిక కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు భక్తుల సౌకర్యార్థం ఈ కార్యక్రమాలను తక్కువ ఖర్చుతో చేసుకునేవిధంగా టీటీడీ అందుబాటులో ఉంచింది.

**కళ్యాణ వేదిక వద్ద పురోహిత సంఘం ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమాలు, ఫీజులు ఇలా ఉన్నాయి:**

- వివాహం - ఉచితం
- ఉపనయనం - రూ.300
- సత్యనారాయణ వ్రతం - రూ.300
- కేశఖండన - రూ.200
- నామకరణం - రూ.200
- అన్నప్రాసన - రూ.200
- అక్షరాభ్యాసం - రూ.200
- వాహన పూజ - రూ.200
- చెవిపోగులు కుట్టడం - రూ.50
- చెవిపోగులు కుట్టడం (కాటేజ్లో) - రూ.100
- మేళం (ఒక సెట్టు) - రూ.100
- మేళం (రెండు సెట్లు) - రూ.300
- దస్త్ర పూజ - రూ.200
- ఇతర ధార్మిక కార్యక్రమాలు - రూ.200

భక్తులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం తిరుమల కళ్యాణ వేదిక వద్దనున్న పురోహిత సంఘాన్ని సంప్రదించవచ్చు.

# శ్రీవారి సేవలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



తిరుమల, ఫిబ్రవరి 8,మనం న్యూస్: తిరుమలలో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్న రాష్ట్ర రోడ్లు, భవనాలు పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి.శ్రీవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, సీఎం చంద్రబాబునాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించానని అన్నారు. ప్రజల సంక్షేమం రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని.. శ్రీవారి ఆశీర్వాదంతో ప్రజలకు మరింత సేవ చేసేందుకు కృషి చేస్తామని మంత్రి.తెలిపారు. మంత్రికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేసిన ఆలయ అధికారులు.

# తిరుమల అపచారాలకు జగన్, చంద్రబాబు ఇద్దరూ బాధ్యులే

- కాదని కాణిపాకంలో ప్రమాణం చేయగలరా?
- ధర్మారెడ్డిని ఎందుకు కాపాడుతున్నారు?
- టిటిడి డెయిరీతోనే శాశ్వత పరిష్కారం



తిరుపతి/మంగళగిరి, ఫిబ్రవరి 8 మనం న్యూస్: ఒకప్పుడు వైభవం, ఉత్సవాల గురించి మాట్లాడుకునే తిరుమల క్షేత్రం, నేడు అవినీతి, అపచారాలు, రాజకీయాల గురించి మాట్లాడాల్సి రావడం కోట్లాది మంది హిందువుల మనోవేదనకు కారణమవుతోందని భారతచైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్రయాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడారని తీవ్ర ఆరోపణలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలైనా, నిజమైన దోషులపై చర్యలు తీసుకోకుండా కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఈ అంశాన్ని వాడుకుంటున్నారని ఆయన విమర్శించారు.

**టీటీడీ సొంత డెయిరీతోనే శాశ్వత పరిష్కారం... వెయ్యి గోవులిస్తానన్నా ప్రభుత్వంలో చలనం లేదు**

కల్తీ నెయ్యి వంటి అపచారాలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఉండాలంటే, టెండర్లు, కాంట్రాక్టులు కాదని, టీటీడీ ఆధ్వర్యంలో సొంతంగా డెయిరీ ఫామ్ ఏర్పాటు చేయడమే ఏకైక శాశ్వత పరిష్కారమని రామచంద్రయాదవ్ స్పష్టం చేశారు. తాను పుంగనూరు నుండి తిరుమలకు పాదయాత్ర చేసి మరీ ఈ విషయాన్ని ప్రభుత్వానికి సూచించానని, టీటీడీ డైరీ ఏర్పాటుకు ముందుకు వస్తే, దాతల సహకారంతో లక్ష గోవులను, తన సొంత 22 ఎకరాల మామిడి తోటను ఉచితంగా ఇస్తానని ప్రకటించినా, ప్రభుత్వం నుండి కనీస స్పందన లేకపోవడం బాధాకరమన్నారు.-టీటీడీ డెయిరీ ఏర్పాటు కేవలం నెయ్యి కోసమే కాదని, ఇదొక బహుళ ప్రయోజన ప్రాజెక్టు అని ఆయన వివరించారు.

దీని ద్వారా రాష్ట్రంలోని అన్ని దేవాలయాలకు స్వచ్ఛమైన నెయ్యి, పాలు, పెరుగు అందించవచ్చని, పదివేల మందికి పైగా గోపాలకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చని తెలిపారు. అంతేకాకుండా, గోవుల పేడ ద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేసి తిరుమల అవసరాలు తీర్చుకోవచ్చని, దీనికి సంబంధించిన ప్రపోజల్స్ కూడా అందించామని గుర్తుచేశారు. హెరిటేజ్ సంస్థ ద్వారా డైరీ వ్యాపారంలో లాభాలు తెలిసిన చంద్రబాబు, టీటీడీ డెయిరీకి ఎందుకు వెనుకడుగు వేస్తున్నారని ప్రశ్నించారు./ ప్రభుత్వాలు మారినప్పుడల్లా, తిరుమలను సొంత జాగీరులా భావించి, తమకు కావాల్సిన ఏజెంట్లను నియమించుకోవడం పరిపాటిగా మారిందని రామచంద్రయాదవ్ అన్నారు.

గత ప్రభుత్వంలో ధర్మారెడ్డి అయితే, నేటి ప్రభుత్వంలో వెంకయ్య చౌదరి వంటి వారిని పెట్టుకుని దర్శనాలు, వ్యాపారాలు, అక్రమాలకు తిరుమలను స్థావరంగా మార్చుతున్నారని ఆరోపించారు. ఈ కల్తీ నెయ్యి అపచారానికి గత, ప్రస్తుత ప్రభుత్వాల అధినేతలైన జగన్మోహన్ రెడ్డి, చంద్రబాబు నాయుడు ఇద్దరూ నూటికి నూరు శాతం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

**DUBBAKA NAGARAJU**
Advocate
Cell 9440934166

H NO. 4-108
Near Govt. Boys High School
Mulkanoor Village
Bheemadevarapally Mandal
Hanumakonda District

పత్రిక ప్రకటన

Date: 8/2/2026

ఇందుమూలంగా సమస్త ప్రజానికానికి తెలియచేయునది ఏమనగా నా క్లియంట్ అయిన చిదురాల స్వరూప సత్యనారాయణ, భర్తః సత్యనారాయణ, వయస్సు: 48సం,,రాలు, వృత్తి: గృహిని, నివాసం: ఇంటినెం. 6-4, ముల్కనూర్ గ్రామం, భీమదేవరపల్లి మండలం, హనుమకొండ జిల్లా, ప్రస్తుత నివాసం పద్మానగర్ భీమండి, తానే, మహారాష్ట్ర(ఆధార్‌నెం. 243449538573) అను నాకు నా భర్త యగు చిదురాల సత్యనారాయణ @ సత్యనారాయణ విశ్వనాథం, తండ్రి: విశ్వనాథం గారు నాకు తన పేరున ముల్కనూర్ గ్రామము, భీమదేవరపల్లి మండలం, హనుమకొండ జిల్లా నందు ఇంటినెంబర్. 6-4గల ఇల్లు కూల్చి వేయగా ఏర్పడిన నివేశన ఖాళీ స్థలం విస్తీర్ణం 480 చదరపు గజాలు నాకు తేదీ: 11-06-2018 రోజున దాన సెటిల్మెంట్ దస్తా. వేజు నెం. 125/2018 ద్వారా రిజిస్ట్రేషన్ చేసినాడు, ఇట్టి ఇంటి నెంబర్ నా పేరున ముల్కనూర్ గ్రామ పంచాయతీలో మార్పిడి చేస్తుకుంటున్నాను. ఇట్టి నివేశన స్థలం యొక్క దిశలు, తూర్పుః చిదురాల వెంకటనారాయణ గారి ఇల్లు, పడమరః చిదురాల ప్రభాకర్ గారి ఇంటినెం. 6-3గల ఇల్లు, ఉత్తరంః గుర్రపు వెంకటయ్య గారి ఇంటి నెం. 6-7 గల ఇల్లు, దక్షిణం: గ్రామపంచాయతీ రోడ్డు , కావున ఇట్టి ఇంటి నివేశన స్థలంను నా పేరున మార్పిడి చేసుకుంటున్నాను, ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నచో 15రోజుల్లోగా నాకు గాని లేదా గ్రామపంచాయతీ వారికి గాని మీకు ఏ విధమైన చట్టపరమైన అభ్యంతరాలు ఉన్నచో తెలియ చేయాలని ఇస్తున్న పత్రిక ప్రకటన.

DUBBAKA NAGAR
ADVOCATE
H. No. 4-108, Post & Vill: Mulka
Mdl: Bheemadevarapally
Cell: 9440934166

## ఫిబ్రవరి 21,22 తేదీల్లో తెలంగాణ సాహితి లిటరరీ ఫెస్ట్

ఫిబ్రవరి 21,22 తేదీల్లో తెలంగాణ సాహితి లిటరరీ ఫెస్ట్ -2026ను ఏ.వి. కళాశాల, హైదరాబాద్ నందు నిర్వహిస్తున్నాము. ఈ సందర్భంగా దశాబ్ది సాహిత్య సంచిక తీసుకువస్తున్నాము. ఈ ఫెస్ట్‌లో కవిత్వం, కథ, నవల, పాట, విమర్శ, మహిళా, యువ సాహిత్యాలపై చర్చలుంటాయి. పుస్తకావిష్కరణలు, పుస్తకప్రదర్శనలు, ఫోటో ఎగ్జిబిషన్, నాటక ప్రదర్శనలు ఉంటాయి.

**ధన్యవాదములతో.....**

**- అనంతోజు మోహన్ కృష్ణ**

### గుంటూరు జిల్లా రచయితల సంఘం

## సాహితీ పురస్కారాలు - 2026

గుంటూరు జిల్లా రచయితల సంఘం సాహితీ పురస్కారాల కోసం కథ, కవితా సంపుటాలను ఆహ్వానిస్తున్నాం. కవులు, కథకులు 2025 లో వెలువడిన తమ కథ, కవితా సంపుటాలు మూడు ప్రతులను మార్చ్ 31, 2026 లోపు పంపగలరు. ఎంపికైన కథ, కవితా సంపుటాలకు గుంటూరులో జరుపు సభలో రూ. 5000/- నగదు బహుమతితోపాటు రచయితలకు సత్కారం వుంటుంది.

పుస్తకాలు పంపవలసిన చిరునామా:
నానా,
ఇంటి నెంబర్: 63-5-596,
ఎన్.ఎన్.ఆర్ నిలయం, బాలాజీనగర్ 3/4,
పాత గుంటూరు, గుంటూరు-522001
9849139337

**- సి. భవానీదేవి, అధ్యక్షులు**
**- ఎస్.ఎం సుభాని, ప్రధాన కార్యదర్శి**

## పిరికి చర్య

ఆయనేం దేశాన్ని
ఎవని మెప్పుల కోసమో
విపణి వీధిలో తాకట్టుపెట్టలేదు కదా!

నూటనలభై కోట్ల తలల్ని
అగ్ర రాజ్యానికి హారతి బిల్లల్ని చేయలేదు కదా!
పరాయి గడ్డమీద నోరుమూసుకొని

ఇక్కడ మాత్రం నిరంతరం
మతాల క్రూసేడులను రగిలించలేదు కదా!
రాజ్యాంగం సాక్షిగా
కిందుకులాలను జింక పిల్లల్లా
వేటాడి వెంటాడే
మనువు సంతానాన్ని జేబులో
దాచుకోలేదు కదా!

సామాన్యున్ని చూసి ముక్కు విరుస్తూ
రాకెట్టులా ఆకాశయానం చేస్తున్న
రూపాయి బిళ్లను అచ్చుగుద్దలేదు కదా!

తల్లిలాంటి మహిళలను
శూర్పణఖలంటూ
ముసలి మంత్రగత్తెలంటూ
మొరుగుతూ
దుశ్శాశన పర్వాలకు
తెరతీయలేదు కదా!
ప్రజాసమస్యల ప్రస్తావనలకు
భయంచెంది
పవిత్రమైన బాధ్యతను తుంగలో
అడుగంటా తొక్కి
చీకటి కలుగులో దాక్కోలేదు కదా!
దేశం కోసం నిజంగా ఒరగబెట్టిందేమిటో
మీడియా సాక్షిగా చర్చకు పిలిస్తే
దేశవిదేశాల అందాల్ని చూస్తూ
మైమరచి పోలేదు కదా!

మహాత్మా పూలే ఏం చేసాడు?
ప్రజల కోసం ఆలోచించాడు
చదువు దేశానికి -జీవితానికీ
కొత్త వెలుగులిస్తుందని బోధించాడు
మహిళ కూడా మనిషేనని చెప్పాడు
ఆమె చదివితే
ఇంటిలోని చెత్తనే కాదు

దేశంలోని చీకటినంతా ఊడ్చిపారేస్తుందన్నాడు
మనుషులంతా సమానమని చెప్పాడు
కిందికులాల మీది కుట్రలను ఫోరెన్సిక్ చేసి
నిజాలేమిటో అక్షరబద్ధం చేసాడు

ఇదేకదా! మీ తాతల వారసత్వం
మనుషులంతా ఒక్కటేనని
ఎవరు చెప్పినా
మీరు చేసే పని ఇదేకదా!
మనుషుల్ని చంపుతారు
అప్పటికే చస్తే
వ్యక్తిత్వ హననం యథేచ్ఛగా
సాగిస్తారు
విగ్రహాలై నిల్చుంటే
పశువుల్లా మీదపడి కూల్చుతారు
పిరికివాళ్లారా!
ఆయన విగ్రహం కూలుస్తారేమో!
ప్రజల గుండెల్లోని
పూలేను ఎలా కాలుస్తారు?
రాజ్యాంగంలో చేరిన
ఆయన ఆశయాన్ని ఎలా
నాశనం చేస్తారు?
**(పూలే విగ్రహం కూల్చివేతకు నిరసనగా)**

**-తోకల రాజేశం**
9676761415



## అగ్నిపరీక్ష ఓటరుకే

మోరీలు కడితే కౌన్సిలర్లు కారు ప్రాజెక్టులు కడితే
ఎమ్మెల్యేలు కారు నోటు పునాదులపై మొలిచె
మునిసిపాలిటి సీటైన అసెంబ్లీ చోటైన
సీసలు బాసలు వీధివీధిన
సిగ్గుమాలిన బాగోతాల నమోదు గుదిగుచ్చిన
మార్గదర్శక పారదర్శక సూత్రాలే అరుదు
నమస్కరించిన వాళ్లంతా
సచ్చీలురా సత్యనిష్ఠ గరిష్ఠులా
పదవులపై చూపులు ప్రజలపై మోపులు
పట్టుబడిన పగటి చోరులు కొందరు
పట్టుబడి బయటపడిన హోరులు మరికొందరు
పోటెత్తిన పోటిలో పోటుగాల్లే అందరు
అన్ని సీమల్లోనూ ప్రజాతంత్ర దళారుల
క్షీణ ధోరణుల వక్ర రాజకీయం
అన్ని పేటల్లోనూ ప్రజాస్వామ్య తలారుల
అల్ప స్వభావాల చక్ర రాజకీయం
ఇక చెడుగుడు క్షాళన కల్ల
సామ్యవాద సౌమ్యబోధ భావనలోక డొల్ల
ఏ పార్టీవాళ్లు ప్రయోజనాల పరిరక్షణకి నిలబడ్డారు
ఒంటరిగానో సమూహంగానో కూలబడ్డారు
అభివృద్ధి వ్యూహాలను అంతర్గత మోహాలను
ఉడికించే ప్రసంగాలతో ఉద్రేకపు వ్యాసంగాలతో
అనువఇంచలేని అగాధాలతో మూలపడ్డారు
అగ్నిపరీక్ష ఓటరుకే చించేది ఆలోచించేది ఎవరిని
ఉంచేది ఓటరే రాజకీయ మదగజాన్ని విదిలించే
అంకుశం ఎప్పటికీ ఓటే

**- కోటం చంద్రశేఖర్**
9492043348

## మరాఠీలో ప్రగతిశీల కవి 'విందా కరందీకర్'



పేదరికం మనిషిని కూలేసే సామాజిక రుగ్మత. మనసు పెట్టి ఆ సామాజిక రుగ్మతను జయించే క్రమంలో అవిశ్రాంత రచనలు చేసిన మరాఠీ రచయిత విందా కరందీకర్. సమాజ చైతన్యం కోసం అవిరళంగా కృషిచేశాడు 'స్వేద గంగ' కవిత్వ కవి విందా కరందీకర్ ఒకరు. ఆయన అసలు పేరు గోవింద్ కరందీకర్. కానీ ఆయన 'విందా కరందీకర్' కలం పేరుతో కవిత్వం రాశారు. గద్యరచన మాత్రం గోవింద్ కరందీకర్ పేరుతో చేశారు. బడిబాట రోజులలోనే రచనావ్యాసంగం మెదలైన విందా కరందీకర్ తొలి రచన పాఠశాల మాగజైన్‌లో ప్రచురితమైనది. ఆయనను ప్రభావితం చేసిన అనేక మందిలో వినోబా భావే, మహాత్మా గాంధీ,,బెర్ట్రాండ్ రస్సెల్, టి.ఎస్.ఇలియట్, సిగ్మండ్ ఫ్రాయిడ్,అరిస్టాటిల్,కార్ల్ మార్క్స్ ,రాబర్ట్ బ్రౌనింగ్ వంటి మేధావులు,సాహిత్యకారులు ఎందరో ఉన్నారు. నగేష్, శ్రీనివాస అయ్యంగార్,ఎ.కె.రామానుజం వంటి కవులు రచయితలెందరో పరిచితులు. ఆ పరిచయాలన్నీ ఆయన సాహిత్య సృజనకు ఉపకరించాయి.

ఆగస్టు 23,1918న మహారాష్ట్ర లోని దేవ్‌గడ్ తాలూకాలో గల ధలవాలి ఊరులో పుట్టిన కరందికర్ కవితా రచనలలో 1949లో స్వేద నది(స్వేద్ గంగా) రాశారు. ఆయన ఎంపిక చేసిన కవితల రెండు సంకలనాలు, సంహిత (1975)లో, అట్లనే ఆదిమయ (1990)లో ప్రచురించబడ్డాయి. పిల్లల కోసం ఆయన రాసిన కవితా రచనలలో రాణిచా బాగ్, సశ్యాచే కాన్, మరి 'పరి గ పరి' ఉన్నాయి. కరందీకర్ రాసిన మరాఠీ కవితలలో ప్రయోగం ఒక లక్షణం. ఆయన తన సొంత కవితలను ఆంగ్లంలోకి అనువదించారు, వీటిని 'వింద కవితలు'టైటిల్‌తో 1975లో ప్రచురించారు. ఆయన జ్ఞానేశ్వరి మరియు అమృతానుభవ వంటి పాత మరాఠీ సాహిత్యాన్ని కూడా ఆధునీకరించారు.

వసంత్ బాపట్, విందా కరందీకర్, మంగేష్ పద్గాంకర్ 'కవిత్రయం' మహారాష్ట్రలోని వివిధ పట్టణాలలో అనేక సంవత్సరాలుగా తమ కవిత్వాన్ని బహిరంగంగా వినిపించారు. వసంత్ బాపట్ మరియు పద్గాంకర్‌లతో పాటు, కరందీకర్ 1960, 1970 దశకాలలలో మహారాష్ట్ర అంతటా కవిత్వం పఠిస్తూ ప్రయాణం చేయడం సాహిత్య చరిత్రలో గొప్ప విషయం.అల్గాన్‌క్విన్ రౌండ్ టేబుల్ తర్వాత రూపొందించబడిన 'ముర్గి క్లబ్' అనే మరాఠీ సాహిత్య బృందంలో కరందీకర్ సభ్యుడు కూడా. దీనిలో కరందీకర్‌తో పాటు వసంత్ బాపట్, మంగేష్ పద్గాంకర్, గంగాధర్ గాడ్గిల్, సదానంద్ రేగే మరింకా శ్రీ పు భగవత్ ఉన్నారు. మార్చి 14, 2010న ముంబైలో పరమపదించిన విందా కరందీకర్ అందుకున్న అవార్డులలో ముఖ్యమైన భారతదేశంలో అత్యున్నత సాహిత్య పురస్కారం జ్ఞానపీఠ్ అవార్డును 2006లో పొందారు. మరాఠీ సాహిత్యంలో విష్ణు సఖారామ్ ఖండేకర్ 1974లో, అలాగే విష్ణు వామన్ శిర్వాద్కర్ (కుసుమాగ్రజ్) 1987లో అందుకుంటే, వారి తర్వాత జ్ఞానపీఠ్ అవార్డు గెలుచుకున్న మూడవ మరాఠీ రచయిత ఆయన. విందా కరందీకర్ తన సాహిత్య కృషికి కేశవసుత్ బహుమతి, సోవియట్ ల్యాండ్ నెహ్రూ సాహిత్య అవార్డు, కబీర్ సమ్మాన్, 1996లో సాహిత్య అకాడమీ ఫెలోషిప్ వంటి అవార్డులను కూడా అందుకున్నారు.

విందాకు చదువు పట్ల అభిరుచి ఉండడం గమనించిన తండ్రి ఇతడిని కార్లే అనే పల్లెటూరిలో ఉన్న దూరపు బంధువు వద్దకు పంపించాడు. అక్కడ విఠోబా అనే వ్యక్తి కొల్హాపూర్‌కు తీసుకు వెళ్లి సాఠే అనే మాస్టరు ఇంటిలో ఇతనికి ఆశ్రయం కల్పించి వారాలు ఏర్పాటు చేశాడు. సాఠే పనిచేసే పాఠశాలలో విందా 1932లో చేరాడు. అక్కడ ఇతనికి సంస్కృత ఉపాధ్యాయుడు నగేశ్, సహాధ్యాయి దేవధర్‌లు కవిత్వం పట్ల ఆసక్తిని కలిగించారు. ఇతని మొదటి కవితను అచ్చువేసిన ఘనత ఈ పాఠశాల పత్రికకే దక్కింది. తరువాత ఇతడు కొల్హాపూర్‌లోని రాజారామ్ కాలేజీలో చదివాడు. అక్కడ ఇతడిని ఫారసీ మాష్టారు మాధవ జులియన్, మురళీధర్ అనే మిత్రుడు ప్రభావితం చేశారు. మరాఠీ భాషపట్ల సంపూర్ణమైన ప్రేమ ఉన్నా ఇతడు ఇంగ్లీషు బాగా అధ్యయనం చేశాడు.



1939లో నిజాం పాలను వ్యతిరేకంగా జరిగిన హైదరాబాదు ఉద్యమంలో పాల్గొని అరెస్టు అయ్యి పదకొండు నెలల కఠిన జైలుశిక్ష అనుభవించాడు.

గోరే మాస్టర్ పరిచయం వల్ల వినోబా భావే, మహాత్మా గాంధీల సాహిత్యం చదివాడు. రాహుల్ సాంకృత్యాయన్ 'వోల్గా నుండి గంగా వరకు', రష్యన్ విప్లవ రచయిత ప్రిన్స్ క్రొపాట్కిన్ వ్రాసిన 'భోజన సమస్య' అనే గ్రంథాలను గోరే మాస్టర్ ప్రోద్బలంతో చదివాడు. 1946లో ఎం.ఎ.పరీక్ష పట్టా పొందిన తర్వాత కర్ణాటకలోని బాగల్కోట్లో ఉన్న బసవేశ్వర కాలేజీలో ఇంగ్లీషు ఉపన్యాసకుడిగా ఉద్యోగంలో చేరాడు. అక్కడ శ్రీనివాస అయ్యంగార్ ప్రేరణతో సోషియల్ వెల్ఫేర్ అనే ఆంగ్ల పత్రికకు ఎన్నో వ్యాసాలు, కవితలు వ్రాశాడు.

ఒక దళితురాలిని వివాహం చేసుకున్నందుకు ఇతడు సంఘ బహిష్కరణకు గురి అయ్యాడు. కొంత కాలానికే ఆమె చనిపోవడంతో ఆయన మనసు విరిగి శాంతి కోసం రాత్రింబవళ్ళు సంగీతంలో మునిగిపోయాడు. 1947లో వితంతువు సుమను వివాహం చేసుకున్నాడు. సుమ తండ్రి మంచి కవి. కవి పుత్రి, కవి పత్ని అయిన సుమకు సహజంగానే కవిత్వం యొక్క ప్రాధాన్యత తెలిసివచ్చింది. విందా వద్దగల దాదాపు 100 మంచి కవితలను1949లో విందా మొట్టమొదటి కవితల పుస్తకం 'స్వేదగంగ'ను ప్రచురించింది. దీని ద్వారా కరందీకర్ ప్రతిభ లోకానికి బహిర్గతమయ్యింది. వీరికి పుట్టిన ముగ్గురు పిల్లలు కూడా ఒకరిని మించి ఒకరు మేధావులు.

విందా కరందీకర్ కీలక ఆంగ్ల అనువాదాలలో ది సేక్రెడ్ హెరెసీ సెలెక్టెడ్ పోయెమ్స్, విందా కరందీకర్ స్వయంగా అనువదించారు. దిలీప్ చిత్రే సంపాద కీయం చేసిన,'వెన్ ది వరడ్స్ బికమ్ ఎర్త్', 'ది మైగ్రేటరీ బర్డ్స్' వంటి కవితలున్న అత్యంత సమగ్రమైన సంపుటులు వెలుగులోకి వచ్చాయి.కరందీకర్ ఆంగ్లానువాద పోయమ్ ఎర్లీ మార్నింగ్‌కు నా అనువాదం 'తెల్లారుజామున'..

'తెల్లవారుజామున, దేవుని కళ్ళపై క్రీమ్/చంద్రకాంతి చల్లగా/ మృదువుగా మరి కోమలంగా ఉంటుంది/తీవ్రమైన తపస్సు చేస్తూ/ తలపై భారం మోపిన 'పీపల్' చెట్టు/నిలబడి ఒక పాదంపై నిలుస్తుంది/ మరియు దిగువన ఒక నీడ మాత్రమే దాని పాదాల వద్ద ఉంటుంది/తలపై తేనె పాత్రలతో/కొబ్బరి చెట్లు మధురలో అమ్మకానికి ప్రయాణిస్తున్నాయి.. తెల్లవారుజామున, మనస్సు యొక్క తెల్లటి అద్దడు కాగితం ఇవన్నీ తడిపివేస్తుంది...మరింకా మరెన్నో!

**- డా.టి.రాధాకృష్ణమాచార్యులు**
9849305871

## భాషా, సాహిత్యాల హారం నాయిని

నాయని కృష్ణకుమారి తెలుగు సాహిత్యానికి, జానపద సాహిత్యానికి, ద్రావిడ భాషల పరిశోధనకు ఎనలేని సేవలు అందించిన కవయిత్రి, రచయిత్రి, విశ్వవిద్యాలయ అధ్యాపకురాలు. ఆమె తన రచనలతో, అధ్యాపక జీవితంతో తెలుగు భాషా, సాహిత్యాలకు కొత్త పుంతలు తొక్కించారు. ఆలోచనాత్మకత, భావప్రకటన, సమాజంపై ఆమె చూపించిన ప్రగాఢ ఆసక్తి ఆమె రచనలలో స్పష్టంగా కనిపిస్తాయి.

నాయని కృష్ణకుమారి గుంటూరు జిల్లాలో 1930, మార్చి 14 న జన్మించారు. ఈమె తల్లిదండ్రులు హనుమాయమ్మ, నాయని సుబ్బారావు. ఈమెకు ఒక తమ్ముడు, ముగ్గురు చెల్లెళ్లు ఉన్నారు.ఆమె అక్షరాలా బాల్యం నుంచి కవిత్వ తత్త్వం ఆకళించుకున్న కవయిత్రి. సుబ్బారావుగారు ప్రముఖసాహితీవేత్తలతో జరుపుతున్న చర్చలు వింటూ చిన్నతనంలోనే నలుగురిలో నిర్భయంగా మెలగడం, మాట్లాడడం నేర్చారు ఆమె. ఆమె మాతృభాషపై ఉన్న మమకారంతో, తెలుగు భాషా సంస్కృతుల అధ్యయనంపై ఉన్న ఆసక్తితో చిన్ననాటి నుంచే సాహిత్య రచనకు ఆకర్షితులయ్యారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఆమె విద్యాభ్యాసం ద్వారా పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంపొందించు కున్నారు.

ఆమె పాఠశాల చదువు నరసరావుపేట, శ్రీకాకుళంలలో పూర్తిచేశారు. గుంటూరులో కాలేజీచదువు పూర్తి అయిన తరువాత 1948లో ఆమె తెలుగు ఎం.ఎ. చెయ్యడానికి విశాఖపట్నం వెళ్లారు. అక్కడ ఉన్న మూడేళ్లూ ఆమె సాహిత్యాభిలాషని తీర్చి దిద్దడానికి ఎంతగానో తోడ్పడినాయి. అంతకుముందే, ఆమె బి.యే. చదువుతున్న రోజులలో ఆంధ్రులచరిత్ర క్లాసులో రాసుకున్న నోట్సు ఆధారంగా ఆంధ్రులకథ అన్న పుస్తకం రాసి ప్రచురించారు. అప్పటికి ఆమె వయసు 18 ఏళ్లు. ఆపుస్తకం ఆనాడు స్కూళ్లలో పాఠ్యపుస్తకంగా తీసుకుంది ఆంధ్రప్రభుత్వం. విశాఖపట్నంలో ఉన్నప్పుడు ఆమెకి అనేకమంది రచయితలతో పరిచయం అయింది. కృష్ణకుమారిగారు విశేషంగా సాహిత్యసభలలో, నాటకాలలో పాల్గొంటూ, తన సాహిత్య కృషికి బలమైన పునాదులు వేసుకున్నారు. ఆమె తెలుగు యం.ఏ. అయినతరువాత, మద్రాసులో ఒక ఏడాది లెక్చరరుగా పనిచేసి, తరువాత హైదరాబాదు వచ్చి స్థిరపడ్డారు. ఉస్మానియా యూనివర్సిటీలో లెక్చరరుగా మొదలు పెట్టి, రీడరయి, ప్రొఫెసరయి, ఆ తరువాత, పొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్సిటి వైస్ ఛాన్సలర్‌గా 1999 లో పదవీ విరమణ చేశారు.

నాయని కృష్ణకుమారి రచనలు సమాజంలోని విభిన్న అంశాలను స్ప ృశించి సాహిత్యంలో ఉన్నతమైన స్థానం సంపాదించాయి. ఆమె సృజనాత్మకత వివిధ రంగాలలో వ్యాపించి ఉంది. ఆమె కవిత్వం వ్యక్తిగత భావోద్వేగాలు, ఆత్మశోధన, సామాజిక సమస్యలను ప్రతిబింబిస్తుంది. 'ఆకాశ దీపాలు' వంటి కవితాసంకలనాలు సున్నితమైన భావనలతో పాటు, సామాజిక చైతన్యాన్ని వ్యక్తపరుస్తాయి.

ఉస్మానియా యూనివర్సిటీలో తిక్కన కవితావైభవంమీద పి.హెచ్.డి మొదలు పెట్టేరు కానీ పూర్తి చేయ్యలేదు. ఆతరువాత, ఆమె భర్త మధుసూదనరావు, మిత్రులు అంతటి నరసింహం ప్రోత్సహించగా, తెలుగు జానపదసాహిత్యంలో పరిశోధన చేసి, పి.హెచ్.డి. పట్టా అందుకున్నారు. ఆమె సిద్ధాంతగ్రంథం, జానపదగేయగాథలు అన్న శీర్షికతో 1977లో ప్రచురించారు. ఆ తరువాత ఆమె తన దృష్టి అంతా జానపదసాహిత్యంమీదే కేంద్రీకరించింది.

తెలుగు జానపద సాహిత్యం మీద ఆమె చేసిన పరిశోధనలు ప్రాముఖ్యత సంతరించు కున్నాయి. జానపద గేయాలు, కథలు, సామాజిక జీవన విధానానికి సంబంధించిన విభిన్న కోణాలను ఆమె పరిశోధించారు.

ద్రావిడ భాషల పరస్పర సంబంధాలను, సాహిత్య పరంపరను విశ్లేషిస్తూ ఆమె రచనలు సాహిత్య చరిత్రలో నూతన అధ్యాయాలకు పునాదులు వేశాయి.

సామాజిక అంశాలను ప్రతిబింబించే నాటకాలు రచించడం ద్వారా ఆమె ప్రజల్లో చైతన్యం రేకెత్తించారు. ఆమె రచనలలో ఆలోచనాత్మకత ప్రత్యేకంగా కనిపిస్తుంది. జానపద సాహిత్యానికి సంబంధించిన చరిత్ర, దాని విశిష్టత, సామాజిక, సాంస్క ృతిక అంశాలను ప్రతిపాదించే గొప్ప రచన. ద్రావిడ భాషల సాహిత్యంపై సమగ్ర విశ్లేషణ చేసి, ద్రావిడ భాషల పరస్పర సంబంధాలను వివరించిన పరిశోధనాత్మక రచన.



### సాహిత్య కృషి

అగ్నిపుత్రి (1978).. ఆయాతా (కథల సంకలనం)
ఏం చెప్పను నేస్తం (కవితాసంకలనం. 1988)
పరిశీలన (వ్యాససంకలనం. 1977)
పరిశోధన (ఆంధ్ర సారస్వత పరిషత్ ప్రచురణ. 1979)
తెలుగు జానపద వాఙ్మయము. పరిశోధన గ్రంథం ( 2000)
జానపద సరస్వతి. (జానపద సాహిత్య పరిషత్ 1996)
కాశ్మీర దీపకళిక (యాత్రాచరిత్ర)

నాయని కృష్ణకుమారి తన జీవిత కాలంలో అనేక గౌరవాలను అందుకున్నారు. ఆమె సాహిత్యంపై చేసిన కృషికి భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం పలు అవార్డులు, పురస్కారాలు ప్రదానం చేశాయి. నాయని కృష్ణకుమారి జీవితం తెలుగు భాషాభిమానులకు, సాహితీ ప్రేమికులకు ఓ మార్గదర్శకం. ఆమె రచనలు భావోద్వేగాలతో పాటు, సమాజంపై ఒక స్ఫూర్తిదాయకమైన చూపును అందించాయి. ఆమె 2016 జనవరి 30న కన్నుమూశారు. కానీ, ఆమె రచనలు, పరిశోధనలు తెలుగు సాహిత్యాన్ని శాశ్వతంగా వెలుగొందించాయి. నాయని కృష్ణకుమారి రచనలు, పరిశోధనలు ఆమెను తెలుగు సాహితీ ప్రపంచంలో చిరస్థాయిగా నిలిపాయి. ఆమె జీవితం తెలుగు భాషా, సాహిత్య చరిత్రలో అద్భుతమైన అధ్యాయంగా నిలిచింది.

**- రామ కిష్టయ్య సంగన భట్ల**
9440595494

## తెలంగాణా వైభవం - మహిళా చైతన్యం



పలు ఉద్యమాల ఫలితంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. రాష్ట్రం ఏర్పడి పుష్కరకాలం గడిచినా తెలంగాణ మహిళ అస్తిత్వానికి సంబంధించిన సాహిత్యం అంతగా రాలేదనే చెప్పాలి. కానీ ఇటీవలి కాలంలో వచ్చిన ' తెలంగాణా వైభవం - మహిళా చైతన్యం' అనే పుస్తకం ఆ లోటును భర్తీ చేసింది. చంటి ప్రసన్న కేంద్రం ప్రచురించిన ఈ పుస్తకం 2025 అక్టోబర్‌లో విడుదలైంది. అనతి కాలం లోనే అంటే కేవలం రెండున్నర నెలల వ్యవధిలోనే 'DECCAN CROWN& TELANGANA WOMEN EMPOWERMENT' అనే పేరుతో ఈ పుస్తకానికి ఇంగ్లీషు అనువాదం కూడా రావడం చంటి ప్రసన్న కేంద్రం ఫౌండర్, రచయిత్రి రాజీవ లక్ష్మీ వాసన్ గారి పట్టుదలకు నిదర్శనం. ఇక పుస్తక విశ్లేషణలోకి వెళతాను. ఈ పుస్తకంలో ప్రధానంగా ఐదు అధ్యాయాలున్నాయి. 1. తెలంగాణ - చరిత్ర మైలు రాళ్ళు..2. తెలంగాణ-నారీశక్తి..3.తెలంగాణ సంస్కృతి-పండుగలు.. 4. తెలంగాణ కట్టడాలు- ప్రాచీన చరిత్ర.. 5.తెలంగాణ ముఖ్య వనరులు..మొదటి అధ్యాయంలో పదకొండు వ్యాసాలున్నాయి. అవన్నీ దాదాపు శాతవాహనుల కాలం నుంచి నేటిదాకా తెలంగాణలోని స్త్రీల పోరాట పటిమను, స్త్రీ విద్యను, స్త్రీ చైతన్యాన్ని తెలిపే వ్యాసాలు. అశమ కులు మొదలు శాతవాహనుల దాకా స్త్రీ సాధికారత గురించిచెప్పడం, కుతుబ్ షాహీల కాలంలోని స్త్రీలను చారిత్రకంగా విశ్లేషించడం, బ్రిటిష్ కాలంలో తెలంగాణలోని స్త్రీ విద్య, సంస్కరణ ఉద్యమంలో తెలంగాణలో స్త్రీల పాత్ర, తెలంగాణ ఉద్యమంలో స్త్రీల పాత్ర అనే వ్యాసాలు మచ్చుకు కొన్నిటిని పేర్కొన్నాను. సమాజాన్ని ప్రతిబింబించేదే ఉత్తమ సాహిత్యం. తెలంగాణ పోరాట నవలల్లో ఉన్న స్త్రీలు ఎవరో కాదు, తెలంగాణ రైతాంగ పోరాటంలో పాల్గొన్న మహిళలే.. తెలంగాణ సాహిత్యంలో మహిళ అనే వ్యాసం కూడా ఈ కోవకు చెందిందే.

తెలంగాణ-నారీశక్తి అనే రెండో అధ్యాయంలో మొత్తం పదమూడు వ్యాసాలున్నాయి. కాకతీయుల కాలం నాటి రాణి రుద్రమ దేవి, సమ్మక్క సారాలమ్మలు మొదలు అనిశెట్టి రజిత దాకా తెలంగాణలో ఉన్న ప్రముఖ స్త్రీలకు సంబంధించిన వ్యాసాలున్నాయి. జమీందారిణి రాణి శంకరమ్మ గురించి రంగరాజు పద్మజి రాసిన వ్యాసం ప్రత్యేకమైంది. 'మల్లు స్వరాజ్యం ఒక నిప్పు కణం','పోరాట తేజం ఆరుట్ల కమలాదేవి' అనే రెండు వ్యాసాలు కమ్యూనిష్టు పార్టీలో వుండి స్త్రీలు ఉద్యమంలో దూసుకు పోయిన వైనాన్ని వెల్లడిస్తాయి. చదువు కోవడం కొరకు పోరాటం చేసి, రాజకీయంగా ఎదిగిన సంగెం లక్ష్మీబాయి జీవితం..తెలంగాణ మహిళలు ఆ రోజుల్లో చదువుకోవడానికి ఎంత పోరాటం చేసారో చెపుతుంది. సదాలక్ష్మి శాసనసభకు ఎన్నికైన తొలి దళిత మహిళ. తన ఆత్మగౌరవం నిలుపుకోవడానికి ముగ్గురు పిల్లలతో భర్తనుంచి విడిపోయి నిలదొక్కుకొని నిలిచిన ధీర వనిత. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ భాష-యాస ఎంత అవమానం పాలైందనే సంగతి మనందరికీ తెలిసిందే. దానిని ధైర్యంగా ఎదురొడ్డి నిలిచి తెలంగాణ యాసనే శ్వాసగా చేసుకొని తెలంగాణ భాషలో రచనలు చేసి చూపిన విదుషీమణి యశోదారెడ్డి.

మూడో అధ్యాయంలో వున్న ఆరు వ్యాసాలు తెలంగాణ సంస్క ృతిని కళ్ళుముందుంచుతాయి. జముకుల కళ, కాకి పడిగెలు, తోలు బొమ్మలాటలు, పట చిత్రాలు, డప్పు వాయిద్యాలు, చిందు యక్షగానాలు, ఒగ్గుకథలు, బుర్ర కథలు, కోలాటాలు వంటి కళా ప్రక్రియలు తెలంగాణ సొంతం. తోలుబొమ్మల తయారీలో స్త్రీల శ్రమను గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. జంతువుల పచ్చి చర్మాన్ని నానబెట్టి, వాసన రాకుండా ఉండడానికి ఉప్పు రాసి ఎండబెట్టి, శుభ్రం చేసి, పలుచటి చర్మాన్ని ఊడదీసి బొమ్మను కుట్టడానికి అనువుగా వచ్చేదాకా కసరత్తు చేసి బొమ్మను తయారు చేస్తారు. వాటికి రంగులు వేయడం రెండో దశ. చింత గింజలను, జీడి గింజలను కాల్చి పొడిచేసి, గుగ్గిలం, ఆముదం, చెట్ల నుంచి వచ్చే జిగురు, జాజు వంటి ప్రకృతి సహజమైన రంగులనే వాడేవారు. తెలంగాణ సంస్కృతిలో బోనాల పండుగ, బతుకమ్మ పండుగ ప్రత్యేకమైనవి. మలిదశ తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ ఉవ్వెత్తున ఉద్యమమై లేచి అంతర్జాతీయంగా వాసికెక్కింది. అయితే ఇటీవలి కాలంలో దాండియా, సినిమా స్టెప్పులతో బతుకమ్మ ఆడే విధానం కల్తీ కావడం విచారకరం.

' తెలంగాణ కట్టడాలు-ప్రాచీన చరిత్ర ' అనే నాలుగో అధ్యాయంలో పన్నెండు వ్యాసాలున్నాయి. చార్మినార్, సాలార్జంగ్ మ్యూజియం, హనుమకొండ వేయి స్తంభాల గుడి, ఈ మధ్యనే యునెస్కో గుర్తించిన రామప్ప దేవాలయం, భద్రకాళి ఆలయం, ఆలంపురం జోగులాంబ, బాసరసరస్వతీ పీఠం, తెలంగాణలో స్వయంభూ దేవాలయాలు మొదలైనవి ఉన్నాయి. అంతగా ప్రాచుర్యం పొందని అద్భుతమైన చారిత్రక దేవాలయాలు హైదరాబాదుకు అతి చేరువలో ఉన్నాయన్న విషయం ఈ వ్యాసాల వల్ల తెలుస్తోంది. ఎరుకేశ్వరాలయం ఎరుకసాని నిర్మింపచేసింది. పచ్చల సోమేశ్వరాలయంలో సరోజనమ్మ అనే మహిళ పూజారిగా ఉండడం విశేషం. తెలంగాణలోని గద్వాల్, కొత్తకోట, నారాయణ పేట, మహాదేవ్ పూర్ టస్సర్ సిల్క్, సిద్ధిపేట గొల్లభామ చీరలు, పోచంపల్లి ప్రాంతాలు చేనేతకు ప్రసిద్ధి. అయితే నేతన్నల బతుకు పోరు జీవన్మరణ సమస్యలుగా ఉండడం బాధాకరం. సీమాంధ్రుల కాలంలో నీటి విషయంలో తెలంగాణకు అన్యాయమే జరిగింది. అందుకే ఉద్యమ సమయంలో ' మా నీళ్ళు మాకే కావాలి'.' అనే నినాదం ఊపందుకుంది. కృష్ణ, గోదావరి నదులమీద మరిన్ని ప్రాజెక్టులు తేవలసిన అవసరం ఉంది అంటుంది రచయిత్రి.

ఇంగ్లీషు అనువాదానికి తెలుగు మూలానికి స్వల్ప మార్పులు కనిపించాయి. తెలుగులో బండారు సునీత రాసిన 'మల్లు స్వరాజ్యం ఒక నిప్పు కణం' అనే వ్యాసాన్ని Mallu swarajyam & A Spark of Fire in the History of Telangana అనే పేరుతో డా. పద్మ రాసారు. వి. రజిత రాసిన Youth as the Corner stone of Telanagain's development Trajectory అనే వ్యాసాన్ని అదనంగా చేర్చారు. అనువాదం విషయానికి వస్తే తెలంగాణ జలవనరులు అనే వ్యాసాన్ని తెలుగులో చాట్ల విద్యుల్లత రాసింది. ఆ పేరు ఆంగ్లంలో Chats electricityగా అనువాదమైంది. ఇది మచ్చుకు చిన్న ఉదాహరణ మాత్రమే.. ఇలాంటివి గూగులమ్మ చేసిన అనువాదం అని వెంటనే స్ఫురిస్తుంది. ఇలాంటి విషయాలలో మరింత శ్రద్ధ పెడితే బాగుండేది. విషయపరంగా తెలుగు, ఆంగ్లం రెండు పుస్తకాలు చాలా పరిజ్ఞానంతో కూడి ఉన్నాయి. అందుకే పోటీ పరీక్షలకు చదివే విద్యార్థులకు, పరిశోధకులకు రిఫరెన్స్ బుక్స్ గా ఉపయోగ పడతా యనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ పుస్తకాలను అన్ని గ్రంథాలయాలకు, విశ్వవిద్యాలయాలకు, డిగ్రీ కళాశాలలకు చేరవేసే బాధ్యతను ఆయా అధికారులు తీసుకుంటే బాగుంటుంది.

**- గిరిజ పైడిమర్రి**
9949443414




ప్రతులకు : చంటి ప్రసన్న కేంద్రం, మేడ్చల్
కాంటాక్టు నెంబర్ : 7780740694, 9849793914
అన్ని ప్రధాన పుస్తక కేంద్రాలు

## ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలి



- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజా గౌడ్

జగిత్యాల, ఫిబ్రవరి 08(మనం న్యూస్): జగిత్యాల పట్టణంలోని మెప్మా భవనంలో రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల బ్యాలెట్ పేపర్ల ను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజా గౌడ్ పర్యవేక్షించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా బ్యాలెట్ పేపర్ల ధృవీకరణ చేపట్టినట్లు తెలిపారు. నిర్దేశిత ఎన్నికల నిబంధనల ప్రకారం పరిశీలన ప్రక్రియ కొనసాగిందని తెలిపారు. బ్యాలెట్ పేపర్ల సీల్లు మరియు సీరియల్ నంబర్లను తనిఖీ చేశారు. సంబంధిత రికార్డులతో బ్యాలెట్ పేపర్ల వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, ఎన్నికల సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## బిఆరెస్ పార్టీకి గుడ్ బై చెప్పిన సీనియర్ నేతలు



మంథని,ఫిబ్రవరి08 (మనంన్యూస్): బిఆరెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ మదాడి. శ్రీనివాస్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కేటి.అనంత రెడ్డిలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.మంత్రి శ్రీధర్ బాబు వారికీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.వారితో పాటురెడ్డి సంఘము మాజీ అధ్యక్షులు ఎంఎస్ రెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు రామడుగు మారుతీ, రాదంటి శంకర్ లు మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్బంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం చాలా సంతోష కరమన్నారు.మంథని పట్టణంతో పాటు మంథనినియోజకవర్గం అభివృద్ధి కోరకు వారు ముందుకు రావడం, పేద బడుగు బలహీన,మైనారిటీ వర్గాల అభివృద్ధి కొరకు వారి అనుభవంతో పాటు సలహాలు సూచనలు కుడా తీసుకుంటూ,రానున్న రోజుల్లో రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిల నేతృత్వంలో పార్టీని బలోపేతం చేసే దిశగా ముందుకు వెళ్ళుతామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయిలీ.ప్రసాద్,తొట్ల తిరుపతి యాదవ్, పెండ్రు సురేష్ రెడ్డి, మంథనిసత్యం,ఆరెల్లి కిరణ్ గౌడ్,శశిభూషణ్ కాచే,ఆకులకిరణ్, భీమునిస్వామి,మెండే. రాజయ్య,ఆర్ల నారాయణ,పెండ్లి ప్రభాకర్ రెడ్డి,కూర కోటేష్,అజీమ్ ఖాన్, లెక్కలకిషన్ రెడ్డి, చంద్రు రాయమల్లు, జగదీష్,ధోబ్బల.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

- మంథనిపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేస్తాం
- మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



మంథని,ఫిబ్రవరి08 (మనంన్యూస్): మంథని పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని రాష్ట్రఐటీ,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు.మంథని పట్టణంలో మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు1వవార్డు అభ్యర్థి కుర్ర లింగయ్య,2వవార్డు అభ్యర్థి నూకల కమల్,9వ వార్డు మారుపాకనిహారిక,13వ వార్డు ఎల్లంకి వంశీ, పలు వార్డులలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మంథని మున్సిపల్ ప్రజలను ఆయన కోరారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన వెంటనే పట్టణ అభివృద్ధికి చాలా నిధులను కేటాయించి అభివృద్ధి పనులను నడుస్తున్నాయన్నారు. రానున్న రోజులలో మరింత అభివృద్ధి చేస్తామని,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించుకొని మంథని పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని మంత్రి శ్రీధర్ బాబు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభ్యర్థులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ప్రజలు, పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శివ కళ్యాణం

- ఘనంగా ఆంజనేయస్వామి దేవాలయం వార్షికోత్సవ వేడుకలు



జగిత్యాల, ఫిబ్రవరి 08(మనం న్యూస్): కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా విలసిల్లుతున్న జగిత్యాల పురానిపేటలోని ఆంజనేయస్వామి దేవాలయం 17 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీ భద్రకాళి సమేత శ్రీవీరభద్రస్వామి, ధత్తాత్రేయ సహిత సప్త దశ వార్షికోత్సవ ఉత్సవాలు పురానిపేటలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ఆదివారం భక్తుల కోలాహలంతో ఉదయం స్వామి వారలకు పంచామృతాభిషేకం భక్తులచే ఘనంగా నిర్వహించారు.ఆలయంలో పూజారి శ్రీధర శర్మ నాగరాణి, వేద బ్రహ్మానోత్తములు భక్తుల శివణామస్మరణతో అంగరంగ వైభవంగా శివ పార్వతుల కళ్యాణన్ని జరిపించారు.శివ, పార్వతుల ఉత్సవ మూర్తులను అందంగా అలంకరించి ముస్తాబు చేసిన వేదికపై ఆశీనులను చేసి శివ కళ్యాణన్ని హాజరైన భక్తులమధ్య బజ్జూరి శ్రీలేఖ -సందీప్, ఉప్పుగ్గళ్ళ రవీందర్-గంగ దంపతులచే శాస్త్రోక్తంగా జరిపించారు. సాయంత్రం పెళ్లి కానీ యువతీ, యువకుల తరుపున బియ్యం సమర్పించి సుంకు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.రాత్రి ప్రభల ఊరేగింపు కార్యక్రమం ఆంజనేయస్వామి ఆలయం నుండి గాజుల పోచమ్మ దేవాలయం,విశ్వేశ్వరా ఆలయం, టవర్ సర్కిల్, వైశ్యభవన్, ఎల్ జీ రామ్ లాడ్జి మీదుగా ఆలయం వరకు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనగా కోరిన కోర్కెలు తిరుతాయని భక్తులు ప్రభలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కొత్త ప్రతాప్, నలుమాస్ గంగాధర్, కొయ్యడ రమేష్, గంప వేణు, ఆనంతుల దయకర్, చెట్ల రవీందర్, కొయ్యడ శేఖర్, బట్టు చంద్ర శేఖర్, చెట్ల జానకి, బట్టు సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణ

- అంబేద్కర్ ఆశయాలు ఆదర్శాలు భవిష్యత్ తరాలకు స్పూర్తి
- డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్



జగిత్యాల పిబ్రవరి 08( మనం ప్రతినిధి ): అంబేద్కర్ ఆశయాలు ఆదర్శాలు భవిష్యత్ తరాలకు స్పూర్తి దాయకం అని డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ అన్నారు. జిల్లాలో కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణ అనే కార్యక్రమాన్ని ఉదయం 9.30 గం. లకు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా , జగిత్యాల ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ వార్త డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్ ఎల్లాల రాజేందర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రటరీ, సాక్షి జగిత్యాల డిస్ట్రిక్ట్ ఇంచార్జి కందుకూరి శశిధర్ లు పూల మాలతో నివాళ్లు అర్పించి సేవలను స్మరించారు.

**ఈ సందర్బంగా డిక్కీ కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ మాట్లాడుతూ**

అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్పూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నామని నల్లా శ్యామ్ తెలిపారు. అంబేద్కర్ గురించి విస్తృతంగా తెలుసుకొనుటకు స్వచ్ఛందంగా ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఇట్టి కార్యక్రమం అందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ముఖ్య అతిథిలు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాజేందర్ రేడ్డీ మాట్లాడుతూ మహారాష్ట్రలోని చిన్న గ్రామంలో పుట్టి ప్రపంచ మేధావిగా గుర్తించబడుతున్న అంబేద్కర్ ఆదర్శనీయులని అన్నారు. భారత రాజ్యాంగం రచన కమిటీ చైర్మన్ గా ప్రపంచంలోని రాజ్యాంగలను అధ్యయనం చేసి అత్యుత్తమ సూత్రాలను అంశాలను మన రాజ్యాంగంలో పొందుపరిచి సామాజిక న్యాయం ఆర్థిక సమానత్వం కోసం కృషి చేశారని రాజేందరరెడ్డి పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయమన్నారు. ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రెటరీ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏడాది కాలంగా అంబేద్కర్ గారి స్మరణం కార్యక్రమం నిర్వహించడం బహుజనుల హక్కులకై చేసిన త్యాగాలను గుర్తుచేసుకోవడం నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమ నిర్వాహకులు నల్ల శ్యామ్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేనేని రవీందర్ రావు,సహాయ కార్యదర్శి, తెలంగాణ శక్తి ఎడిటర్ అనంతర కాంతారావు రాష్ట్ర తప్పస్ కార్యదర్శి భువనగిరి దేవయ్య పట్టణ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ముసిపట్ల దేవేందర్ పట్టణ ప్రెస్ క్లబ్ కార్య నిర్వహణ కార్యదర్శి రంజిత్ కుమార్ అంబేద్కర్ సంఘం జిల్లా సీనియర్ నాయకులు దుమల గంగాధర్ దాసర్ల కమలాకర్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి కంటి అంజయ్య సుమన్ కారంగుల అభిషేక్ , కడారి రమేష్ బొల్లం ప్రభాకర్ శ్రీనివాస్, ఎస్ఎస్టి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కాయతి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు

మంథనిఫిబ్రవరి08(మనం న్యూస్): పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆదివారం మంథని పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఓటర్లను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల.శీను బాబు కోరారు.మంథని మున్సిపల్ పరిధిలో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మంత్రిదుద్దిళ్ల శ్రీధర్ బాబు బలపరిచిన2వ వార్డు(ఎరుకులగూడెంలో) కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి నూకల కమల్ తో పాటు మంథని పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న కౌన్సిలర్లను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్ అభ్యర్థులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధి బీఆర్ఎస్తోనే సాధ్యం



- అవకాశం ఇవ్వండి అండగా నిలుస్తం
- అవినీతిరహిత పాలన అందిస్తాం
- మోసపోతే మళ్లీ గోసపడక తప్పదు
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని,ఫిబ్రవరి08 (మనంన్యూస్): కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతర్వాత కూల్చివేతలు తప్ప చేసిందేమీ లేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బాగంగా మంథని మున్సిపల్ పరిధిలోని 10,11వ వార్డుల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్ల కాలంలో మంథని ప్రజలకు ఎలాంటి కష్టాలు, ఇబ్బందులు రాకుండా చూసు కున్నామని, కానీ కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండేళ్ల కాలంలో ఏంత మార్పు జరిగిందో,ఎన్ని ఇండ్లను కూల్చివేశారో ఆలోచన చేయాలన్నారు. మంథని మున్సిపాలిటీ కాంగ్రెస్ చేతుల్లోకి వెళ్తేకమీషన్లు,కరెప్షన్లు పెరిగిపో తాయని, సామాన్యుడిని నిలువుగా దోపిడి చేస్తారని ఆయన అన్నారు.మంథని సమగ్రాభివృద్ధి బీఆర్ఎస్తోనే సాధ్యమవుతుందని, గతంలో జరిగిన అభివృద్ధిని చూడాలని ఆయన అన్నారు. మంథని పట్టణ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని,తాము ఎల్లప్పుడు మంథని ప్రజలకు అండగా నిలుస్తామని అన్నారు. మంథని ప్రాంత అభివృద్ధి అంటూ గొప్పలు చెప్పుకోవడం తప్ప మంథని ఎమ్మెల్యే ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదని,గత మున్సిపల్ ఎన్నికల సమయంలో మంథనికి మానీఫెస్టోకురూపకల్పన చేసిన మంథని ఎమ్మెల్యే దాని అమలులో విఫలం అయ్యారని అన్నారు. మళ్లీ ఎన్నికలు,ఓట్లు రావడంతోనే అభివృద్ధి జపం చేస్తున్నారని ఆయన విమర్శి ంచారు. మంథనిమున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగురితే అవినీతి రహిత పాలన అందిస్తామని, ప్రతి అభ్యర్థినీతినిజాయితీగా పాలన అందిస్తాడని అన్నారు. కాంగ్రెస్సోళ్ల మాయమాటలు నమ్మి మళ్లీ మోసపోతే గొసపడక తప్పదన్నారు. మంథని మున్సిపాలిటీ అభివృద్ధి,సమర్థవంతమైన పాలన కోసం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఆదరించి ఆశీర్వదించాలని, అన్ని వార్డుల్లో అభ్యర్థుల విజయానికి అండగా నిలువాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభ్యర్థులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన టిపిసిసి కార్యదర్శి

మంథనిఫిబ్రవరి08 (మనంన్యూస్): మంథని పట్టణంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నూకల బానయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా ఆదివారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ.శ్రీనుబాబు పరామర్శించారు. బానయ్య అనారోగ్యానికి గల కారణాలను శ్రీను బాబు కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని అండగా మేము ఉంటామని ఆయన భరోసా కల్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కోసం సర్వం సిద్ధం చేయండి



జగిత్యాల, ఫిబ్రవరి 8(మనం ప్రతినిధి): జిల్లాలో ఈనెల 11న జరిగే రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల కోసం సర్వం సిద్ధం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్ అధి కారులను ఆదేశించారు. ఆదివారం ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో పోలింగ్ సామగ్రిని తనిఖీ చేశారు. పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలతోపాటు రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కౌంటర్ లలో ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఈనెల 9 వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఎన్నికల అధికారులు మరియు తదితరులు ఉన్నారు.

## ఆదర్శ హాస్పిటల్‌లో రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్ర చికిత్స



కరీంనగర్ స్పోర్ట్స్, ఫిబ్రవరి 8(మనం న్యూస్): ఉత్తర తెలంగాణలో మొట్టమొదటిసారిగా రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్ర చికిత్స డాక్టర్ రాధాకృష్ణ ఆధ్వర్యంలో కరీంనగర్ ఆదర్శ హాస్పిటల్ లో ఆదివారం చేశారు. ఈ సందర్భంగా ఆదర్శ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కరివేద సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ ప్రజలకు కరీంనగర్ చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు రోబోటిక్ వైద్యం కోసం హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేకుండా కరీంనగర్ లోని ఆదర్శ హాస్పిటల్ లోనే రోబోటిక్ వైద్య సేవలతో పాటు అన్ని రకాల అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తామని తెలిపారు.ఈ సదుపాయాలను జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.

## ప్రమాదానికి గురైన వ్యక్తులను ఆస్పత్రికి తరలించిన టిపిసిసి కార్యదర్శి





మంథని,ఫిబ్రవరి08 (మనంన్యూస్): ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ట్రాలీ బోల్తా పడిన ట్రాలీ కింది నుంచి గాయపడిన వ్యక్తిని.బయటకు తీసి మంథని ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య చికిత్స కోసం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల.శ్రీధర్ బాబు తరలించారు.మంథని మున్సిపల్ పరిధిలోని గంగపూరీ సమీపంలో మంథని నుంచి సిద్ధపల్లి వైపు సిమెంట్ బ్రిక్స్ లోడ్ తో వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి పొలంలోపడిపోయింది.ఈ ప్రమాద సమయంలో అదే మార్గంలో వెళ్తున్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు వెంటనే స్పందించి సంఘటన స్థలాన్ని పరిశీలించి క్షత గాత్రులను ట్రాలీ నుండి తీసేందుకు ప్రయత్నించారు.పోలీస్ అధికారుల సమన్వయం చేసుకుని జెసిబినీ తెప్పించి, ట్రాక్టర్ కింద ఇరుక్కున్న లేబర్ను క్షేమంగా బయటకు తీయడంలో కీలక పాత్ర పోషించారు.అనంతరం గాయపడిన వ్యక్తికి మెరుగైన వైద్యం అందేలా మంథని ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ తో ఫోన్ లోమాట్లాడి, అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు.

## జమ్మికుంటపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం




జమ్మికుంట, ఫిబ్రవరి 8 (మనం న్యూస్): జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ అన్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 25, 26, 27, 28, 12, 22, 23, 24, 7 వార్డులలో ఆదివారం ప్రచారం నిర్వహించి కార్నర్ మీటింగ్ లో జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి సిఎన్ రెడ్డి తో కలిసి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వీధుల్లో తిరుగుతున్నప్పుడు అనేక సమస్యలు ఎదురవుతున్నాయని,గత 10 సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు అభివృద్ధి ఏం చేయలేదని, ఇక్కడున్న ఎమ్మెల్యే కి సోషల్ మీడియాలో హైప్ తప్ప అభివృద్ధిపై దృష్టి లేదని అన్నారు. సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే పరిష్కారం చూపెడుతుందని, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదవారికి ఆసరాగా నిలుస్తుంది అన్నారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా స్పష్టంగా ఉందని బిఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు అప్పుడు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని, వార్డుల్లో ఉన్న డ్రైనేజ్, సీసీ రైడ్ రోడ్లు, ఇతర సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# ప్రజలను మోసం చేసిన పాలనపై నిలదీయాలి

- **హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**జమ్మికుంట, ఫిబ్రవరి 8 (మనం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో ఒక్కటైనా అమలు చేయకుండా కాలం వెళ్లదీస్తోందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. జమ్మికుంట పట్టణంలోని 12, 22, 23, 24, 25, 30, 15వ వార్డుల్లో ఆదివారం నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల వార్డు స్థాయి ప్రచార సమావేశాల్లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలారా ఒక్కసారి నిజంగా ఆలోచించండి. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో ఒక్కటైనా అమలు చేశారా? అని ప్రశ్నించారు. రైతుబంధు ఇప్పటివరకు రాలేదని, తులం బంగారం హామీ మాటే మాయమైందని, వృద్ధులకు 4,000 పెన్షన్ లేదని, మహిళలకు 2,500 ఆర్థిక సాయం ఇవ్వలేదన్నారు. బతుకమ్మ చీరల జాడే లేదని 420 హామీలు ఇచ్చి, ఒక్క హామీ కూడా నెరవేర్చని కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఎందుకు ఓటేయాలని నిలదీశారు. రైతులు, కార్మికులు, యువతకు అన్యాయం... కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు యూరియా బస్తాలు కూడా సకాలంలో అందించలేని స్థితిలో ఉందని, రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరిని ఎమ్మెల్యే ఎండగట్టారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లేవు, నిరుద్యోగ భృతి లేదు అంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలన మొత్తం బకాయిల పాలనగా మారిందని పేర్కొంటూ, వివిధ వర్గాలకు సంబంధించిన బకాయిలను ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. రైతుబంధు బకాయిలు, సన్నబియ్యానికి బోనస్ బకాయి, రైతు కూలీలకు చేయూత ఇవ్వడం లేదని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవని, విద్యా భరోసా కార్డు జాడలేదని, ఆటో కార్మికులకు సాయం లేదని, వృద్ధులు, వితంతువులకు పెన్షన్ పెంపు లేదని, బీడీ కార్మికులు, దివ్యాంగులకు పెరిగిన పెన్షన్ లేదని, షాదీ ముబారక్ బకాయిలు, విద్యార్థినిలకు స్కూటీలు లేవని, ఫీజు రీయింబర్స్మెంట్ రెండేళ్లుగా చెల్లించలేదని ఇలా ప్రతి వర్గాన్ని మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు ఓటేయాలి? అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. జమ్మికుంట ప్రజల కనీస అవసరాలపై హామీ జమ్మికుంట పట్టణ అభివృద్ధి,తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం, వీధి దీపాలు, పేదల గృహాల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు. ఎన్నికల సమయంలో మీ ఇంటి ముందుకు వచ్చే కాంగ్రెస్ నాయకులను వారి హామీలపై గట్టిగా ప్రశ్నించండి. మాయమాటలు నమ్మొద్దు అని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. మన తెలంగాణను కాపాడుకోవాలంటే, హుజురాబాద్ నియోజకవర్గ గౌరవం నిలబెట్టాలంటే, జమ్మికుంట అభివృద్ధి కొనసాగాలంటే - రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేయాలి అని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ప్రజల దీవెనలే దారి అభివృద్ధే గమ్యం



**చేవెళ్ల, ఫిబ్రవరి 08 (మనం న్యూస్):** ప్రజల ఆశీర్వాదాలే తన రాజకీయ ప్రయాణానికి దారిగా, అభివృద్ధే తన గమ్యంగా ముందుకు సాగుతున్నామని భాజపా 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మనీషా అనంత రెడ్డి అన్నారు. ప్రజల దీవెనలే దారి అభివృద్ధే గమ్యం అనే నినాదంతో 12వ వార్డు ప్రజల మద్దతు కోరుతూ విస్తృతంగా ప్రచారం నిర్వచేస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటువేసి గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా మనీషా అనంత రెడ్డి మాట్లాడుతూ.... రాజకీయాలు పదవుల కోసం కాదని, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడానికేనని అన్నారు. వార్డులోని ప్రతి సమస్యను తన బాధ్యతగా తీసుకుని, పారదర్శకంగా, నిబద్ధతతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. 12వ వార్డు అభివృద్ధిలో భాగంగా రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ సమస్యల పరిష్కారం, తాగునీటి సరఫరా, పారిశుధ్య మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. అలాగే మహిళల భద్రత, పిల్లల విద్య, యువతకు ఉపాధి అవకాశాల కల్పన కోసం భాజపా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వార్డు స్థాయిలో సమర్థంగా అందిస్తామని పేర్కొన్నారు. మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు.

## వార్డు అభివృద్ధే నా లక్ష్యం



- **ప్రజల ఆశీర్వాదంతో 16వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతా.**

**చేవెళ్ల, ఫిబ్రవరి 08 ( మనం న్యూస్):** 16వ వార్డు అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని కౌన్సిలర్ అభ్యర్థి సమత వెంకటరెడ్డి తెలిపారు. ప్రజల మౌలిక సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సమత వెంకటరెడ్డి మాట్లాడుతూ... వార్డులో తాగునీరు, పారిశుధ్యం, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు వంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తాను. ప్రతి ఇంటి సమస్య నా సమస్యగా భావించి పని చేస్తాను అని అన్నారు.యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు సంక్షేమ పథకాలు, వృద్ధులకు అవసరమైన సదుపాయాలు అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజలతో నేరుగా సంప్రదింపులు కొనసాగిస్తూ పారదర్శక పాలన అందించడమే తన లక్ష్యమని చెప్పారు. ప్రజల ఆశీర్వాదంతో 16వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని సమత వెంకటరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## నాయకురాలిని కాదు ప్రజా సేవకురాలిగా పని చేసా

- **అభివృద్ధి కావాలంటే ఆశీర్వదించండి**
- **సంగారెడ్డి మున్సిపాలిటీ రెండోవాడు స్వతంత్ర అభ్యర్థి గౌడ చర్ల మంజుల**



**సంగారెడ్డి, ఫిబ్రవరి 8 మనం ప్రతినిధి:** సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో రెండోవాడు స్వతంత్ర అభ్యర్థిగా గౌడ్ చర్ల మంజులను ఆశీర్వదించి గెలిపించినట్లయితే రాజకీయ నాయకురాల్ని కాకుండా ప్రజా సేవకురాలిగా పనిచేస్తానని ఆమె అన్నారు ఆదివారం నాడు మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా రెండో వార్డులో ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడుతూ. రెండో వార్డ్ అభివృద్ధి కావాలంటే స్వతంత్ర అభ్యర్థి గా నిలిచిన గౌడ చర్ల మంజులను ఆశీర్వదించి బలపరిచినట్లయితే రెండోవాడు అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తానని రాజకీయ నాయకురాలిని కాకుండా ప్రజాసేవకురాలిగా మీ ముందు ఉంటానని ఆమె ఆదివారం నాడు ప్రజలకు ప్రచారం చేశారు అంతేకాకుండా ప్రధాన సమస్యలైన త్రాగునీటి సమస్య అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సీసీ కెమెరా ఓపెన్ జిమ్ కమ్యూనిటీ హాల్స్ తదితర వార్డుకు సంబంధించిన ఏ సమస్యలో ఉన్న తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను వార్డుల్లో ప్రతి ఒక్కరికి అందించే విధంగా నిరంతరం పనిచేస్తానని పేర్కొన్నారు ఒంటరి మహిళలకు పెన్షన్ వితంతు పెన్షన్ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఆరోగ్యశ్రీ వంటి సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తానని పేర్కొన్నారు.

## పాజెక్టుల సాకుతోరాష్ట్రాన్ని దోచుకున్న కేసీఆర్ కుటుంబం

- **కెసిఆర్, హరీష్ రావుల తప్పుడు నిర్ణయాల వల్లే మల్లన్నసాగర్ నిర్వాసితులకు అన్యాయం**
- **కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి సంక్షేమం పరుగులు**
- **గడ్డం వివేక్, రాష్ట్ర మంత్రి**



**సిద్దిపేట, జనవరి 8(మనంప్రతినిధి):** ప్రాజెక్టు పేరుతో కెసిఆర్ కుటుంబం అందినంత దోచుకుందని రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ పేర్కొన్నారు. గజ్వేల్ లో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం పాల్గొని ప్రసంగించారు. కమిషన్ల కోసం ప్రాజెక్టులను బినామీ కాంట్రాక్టర్లకు అప్పజెప్పారన్నారు. అసెంబ్లీకి, జనం మధ్యకు రాని కెసిఆర్ ప్రజలకు ఏం చేస్తారని ప్రశ్నించారు. కెసిఆర్ హరీష్ రావు తప్పుడు నిర్ణయాల వల్లే మల్లన్న సాగర్ ముంపు గ్రామాల ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగినట్లు పేర్కొన్నారు. త్వరలో ముంపు గ్రామాల ప్రజలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిపించి వారి సమస్యలపై చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. పేదల జీవితాల్లో వెలుగు నింపడానికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో చారిత్రక పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లు మంత్రి వివేక్ పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం రాష్ట్రంలో పరుగులు తీస్తుందని పేర్కొన్నారు. ఆరు గ్యారంటీల పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని వివరించారు. గజ్వేల్ కు నిధులు ఇవ్వడం లేదని బిఆర్ఎస్ చేస్తున్న ఆరోపణల్లో అర్థం లేదని ఇటీవల పట్టణ అభివృద్ధి కోసం రూ 18 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. మహిళల కోసం రూ 50 వేల కోట్లతో అడ్వాన్స్ టెక్నాలజీ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, పేదల ఇండ్ల నిర్మాణం, సన్న బియ్యం, రేషన్ కార్డ్ లు ప్రతి ఒక్క అర్హులకు అందే విధంగా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇంకా ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. డిసిసి అధ్యక్షురాలు ఆంక్షా రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మాజీ ఎంపీపీ మోహన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పుర పోరులో కాశిపురం లక్ష్మిప్రచార జోరు



**సంగారెడ్డి, ఫిబ్రవరి 8 మనంప్రతినిధి:** సంగారెడ్డి మున్సిపాలిటీ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి బలపరిచిన కాష్ పురం లక్ష్మి ప్రచార హోరులో రోజురోజుకు ముందుకు సాగుతుంది ఆదివారం నాడు ప్రచారంలో భాగంగా 28 వార్డుల్లో పార్టీ నాయకులు కార్యకర్తలతో ఆమె ఇంటింటా ప్రచారం జోరందుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి కావాలంటే టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కాశీపురం లక్ష్మిని గెలిపించినట్లయితే సంగారెడ్డి 28వ వార్డు ను.అన్ని విధాల సకల అంగులతో 28వ వార్డును అభివృద్ధిపరిచేందుకు ముందుకు సాగుతానని ఆమె హామీ ఇచ్చారు. అభివృద్ధి కావాలంటే టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించినట్లయితే మున్సిపాలిటీ వార్డులు అభివృద్ధి చెందుతాయని ఆమె ప్రజలకు విన్నవించారు కాంగ్రెస్ ప్రభుత్వం



వచ్చిన రెండు సంవత్సరాల నుండి సంగారెడ్డి మున్సిపాలిటీకి ఒక్క రూపాయి కూడా నిధులు తేలేక పోయిందని అభివృద్ధి అంటే టిఆర్ఎస్ ఉద్యమకారుడు మాజీ సీఎం కేసీఆర్ హయాంలోని అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. 28వ వార్డు అభ్యర్థిగా కాశీపురం లక్ష్మిని ఆదరించి ఆశీర్వదించి గెలిపించినట్లయితే నిరంతరం ప్రజాసేవస్సుకు పనిచేస్తానని ఆమె హామీ ఇచ్చారు.



## దామరగిద్దను ఆదర్శం చేస్తా: బేగరి అనిల్

**చేవెళ్ల, ఫిబ్రవరి 08 (మనం న్యూస్):** స్థానికంగా ఉంటూ ప్రతి నిత్యం ప్రజల్లో ఉంటా.. దామరగిద్దను తన కుటుంబంగా భావిస్తాను. ఎవరికి ఏ ఆపద వచ్చినా తక్షణమే స్పందిస్తా. ఆశీర్వదించండి దామరగిద్ద వార్డును అభివృద్ధిలో ఆదర్శం చేస్తానని 9వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి బేగరి అనిల్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 9వ వార్డులో ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటువేయాలని అభ్యర్థించారు. ప్రచారంలో అనిల్ కి విశేష స్పందన ఓటర్ల నుంచి వచ్చింది. తనదైన శైలిలో ఓటర్లను పేరుపేరునా పలకరిస్తూ.. వారి అభిమానం చూరగొంటున్నారు. మహిళలు, యువత, రైతులు పార్టీలకతీతంగా ఆయనకు మద్దతు పలకడం విశేషం. ఈ సందర్భంగా బ్యాగరి అనిల్ మాట్లాడుతూ.. తన ఐదు సంవత్సరాలు వార్డు సభ్యులుగా సేవచేసి ప్రజల అభిమానం పొందారని తెలిపారు. గ్రామంలో సీసీరోడ్లు, అండర్ డ్రైనేజీ, వీధి దీపాలు, పొలాలకు వెళ్లెందుకు ఫార్మేషన్ రోడ్లు, బీటీ రోడ్డు గెలిచిన వెంటనే చేయిస్తానని చెప్పారు. వార్డును అభివృద్ధిలో ఆదర్శం చేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 17వ వార్డు భవిష్యత్తు ఓటర్ల చేతుల్లోనే



- **కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముడవత్ కృష్ణ నాయక్**

**చేవెళ్ల, ఫిబ్రవరి 08 (మనం న్యూస్):** 17వ వార్డు భవిష్యత్తు హోటర్ల చేతిలోనే ఉందని అభ్యర్థి ముడవత్ కృష్ణ నాయక్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 17వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ఓటు అభ్యర్థించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక సమస్యలు ఇంకా అలాగే ఉండటమే గత పాలకుల వైఫల్యానికి నిదర్శనమని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, అదే స్ఫూర్తితో వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ముడవత్ కృష్ణ నాయక్ తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే కౌన్సిలర్గా, సమస్యలపై రాజీపడని నాయకుడిగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు భద్రత, వృద్ధులకు సంక్షేమ పథకాలు సమర్థంగా అమలు చేయడమే తన లక్ష్యమని ఆయన చెప్పారు. ఇప్పటివరకు జరిగిన నిర్లక్ష్యానికి రేపటి ఓటే సమాధానం అని, మార్పు కోరుకునే ప్రతి ఓటరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సేవ చేసే అవకాశం ఇవ్వండి

- **12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి జూకన్నగారి స్వాతి శ్రీకాంత్ రెడ్డి**

**చేవె ళ్ల, ఫిబ్రవరి 08 (మనం న్యూస్) :** జరగనున్న ఎన్నికల్లో ప్రజలు దీవించి గెలిపిస్తే వార్డును అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి స్వాతి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జి పామేనా భీమ్ భారత్, పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ గుర్తు చేయి గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అభివృద్ధి అధికార పార్టీ కాంగ్రెస్తోనే సాధ్యమని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీల మాటల గారడితో ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శించారు. ప్రజలు గమనించి చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశమివ్వండి... మీ సేవకురాలిగా పనిచేస్తా

- **12వ వార్డు భాజపా కౌన్సిలర్ అభ్యర్థి దేవర మనీషా అనంత్ రెడ్డి**

**చేవెళ్ల, ఫిబ్రవరి 08(మనం న్యూస్) :** స్థానిక మున్సిపల్ ఎన్నికల్లో 12 వ వార్డు కౌన్సిలర్గా వార్డు ప్రజలంతా ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే మీసేవకురాలిగా పని చేస్తానని బాజాపా కౌన్సిలర్ 12వ వార్డు అభ్యర్థి దేవర మనీషా అనంత్ రెడ్డి ప్రజలను కోరారు.

జ శనివారం 12వ వార్డులో కుటుంబ సభ్యులు బిజేపీ కార్యకర్తలతో కలిసి ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తూ తనకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలంటూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ప్రజలందరూ మనీషా అనంత్ రెడ్డికి బ్రహ్మరథం పట్టారు. ఈ ప్రచారంలో ఆమె వెంట కుటుంబ సభ్యులు, బాజాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మీ నమ్మకమే నా బలం మీ ఆశీర్వాదమే నా బాధ్యత



**చేవెళ్ల , ఫిబ్రవరి 08 ( మనం న్యూస్):** ప్రజల ఆశీర్వాదంతో అభివృద్ధి బాటలో ముందుకు సాగుతామని, మీ నమ్మకమే నా బలం మీ ఆశీర్వాదమే నా బాధ్యత అనే భావోద్వేగ నినాదంతో ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి జూకన్నగారి శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... రాజకీయాల్లో పదవి కోసం కాదు, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలనే తపనతోనే పోటీ చేస్తున్నానని తెలిపారు. 12వ వార్డులోని ప్రతి కుటుంబ సమస్య తన సమస్యగా భావిస్తూ, మాటలకంటే పనితోనే తన నిబద్ధతను నిరూపిస్తానని అన్నారు.వార్డు అభివృద్ధిలో భాగంగా మౌలిక వసతులైన రహదారులు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. అలాగే విద్యార్థులకు మెరుగైన వాతావరణం, మహిళలకు భద్రత, యువతకు ఉపాధి అవకాశాల కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలతో నేరుగా మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకోవడం, వెంటనే పరిష్కారం చూపడమే తన రాజకీయ విధానమని పేర్కొన్నారు. ప్రజల నమ్మకమే తన శక్తి అని, వారి ఆశీర్వాదమే తనపై ఉన్న పెద్ద బాధ్యత అని భావోద్వేగంగా వెల్లడించారు. 12వ వార్డు ప్రజలు కూడా జూకన్నగారి శ్రీకాంత్ రెడ్డి పై విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. సాదాసీదాగా ప్రజల్లో ఉంటూ, అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తిగా ఆయన మంచి గుర్తింపు సంపాదించుకున్నారని స్థానికులు అంటున్నారు. మొత్తానికి, ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ఆశీర్వాదాన్ని అభివృద్ధిగా మార్చడమే తన ధ్యేయమని 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి జూకన్నగారి శ్రీకాంత్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. ఈ నెల 11వ తేదీన జరిగే ఎన్నికల్లో హస్తం పార్టీ గుర్తుకు ఓటువేసి గెలిపించాలన్నారు.

## జిల్లా స్థాయి అబాకాస్ పోటీల్లో బొమ్మనపల్లి విద్యార్థుల ప్రతిభ

**చిగురుమామిడి, ఫిబ్రవరి 8 (మనం న్యూస్):** కరీంనగర్ నగరంలోని కల్యాణి గార్డెన్లో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి అబాకాస్ పోటీ పరీక్షల్లో చిగురుమామిడి మండలంలోని,స్థానిక బొమ్మనపల్లి విస్డం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించారు. ఈ పోటీల్లో పాఠశాల నుంచి పాల్గొన్న 1వ తరగతి విద్యార్థిని ఉ. దీపిక ప్రథమ బహుమతిని గెలుచుకోగా, 3వ తరగతి విద్యార్థిని అ. సహస్ర తృతీయ బహుమతిని, 4వ తరగతి విద్యార్థిని ఖీ. దీపాన్విత ప్రథమ బహుమతిని కైవసం చేసుకుని , విస్డంపాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి కంది సంధ్య మరియు ప్రధానోపాధ్యాయులు శ్రీ మోర సత్యనారాయణ విజేతలైన విద్యార్థులను అభినందిస్తూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే అబాకాస్లో ఇలాంటి ప్రతిభ కనబరచడం మా పాఠశాలకు గర్వకారణమని, భవిష్యత్తులో ఇలాంటి విజయాలు మరిన్ని సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయానికి వెనుక నిరంతర కృషి చేసిన గణిత బోధకులు శ్రీమతి శ్వేత మరియు శ్రీమతి సౌజన్య సేవలను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా ప్రశంసిస్తూ అభినందనలు తెలియజేసింది. విద్యార్థుల సమగ్ర వికాసానికి ఇటువంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని, భవిష్యత్తులో కూడా విద్యార్థులను ఇలాంటి పోటీలకు ప్రోత్సహిస్తామని యాజమాన్యం పేర్కొంది.



## ఫిబ్రవరి 10న జాబ్ మేళా నిర్వహణ

- జిల్లా ఉపాధికల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్
- వన్ ఇన్సూరెన్స్ ఖమ్మం సంస్థలో 15 ఉద్యోగ ఖాళీల భర్తీకి జాబ్ మేళా నిర్వహణ

ఖమ్మం, ఫిబ్రవరి 8(మనం న్యూస్): జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం ఖమ్మం వన్ ఇన్సూరెన్స్ సంస్థలో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 10న మంగళవారం ఉదయం 10 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధికల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 21-35 సంవత్సరాల వయస్సు, ఏదేని డిగ్రీ అర్హత కలిగి ఖమ్మంలో పని చేసే విధంగా ఫీల్ సేల్స్, రిలేషన్షిప్ మేనేజ్మెంట్, బేసిక్ రిస్క్ అడ్వైజరీ గా ఉద్యోగాల కొరకు జాబ్ మేళాకు హాజరు కావాలని, ఎంపికైన వారికి వార్షిక వేతనం 2.4 లక్షల నుండి 3.5 లక్షల వరకు ఉంటుందని, అలాగే పనితీరు ఆధారిత ప్రోత్సాహకం, చట్టబద్ధమైన ప్రయోజనాలు వర్తిస్తాయని, ఆసక్తి, అర్హత గల నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధికల్పన అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వైరా పట్టణ అభివృద్ధి బాధ్యత తీసుకుంటా

వైరా వాసిగా, డిప్యూటీ సీఎంగా
ఈ ఎన్నికలు వైరా పట్టణ అభివృద్ధికి సంబంధించిన ఎన్నికలు
వైరా పట్టణ ఎదుగుదలను ఎవరు అడ్డుకుంటారో చూస్తాం
వైరా పట్టణంలో జరిగిన ప్రతి అభివృద్ధి కాంగ్రెస్ హయాంలోనే
యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఓ వరం
అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, చిరు వ్యాపారులకు షాపింగ్ కాంప్లెక్స్
మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



వైరా, ఫిబ్రవరి 08 (మనం న్యూస్): వైరా పట్టణ అభివృద్ధి బాధ్యత తీసుకుంటానని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.వైరా మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ప్రచారంలో భాగంగా ఆయన వైరా రింగ్ రోడ్డు సెంటర్లో మాట్లాడారు. వైరా ప్రాంతవాసిగా డిప్యూటీ సీఎం గా తాను వైరా పట్టణ అభివృద్ధి బాధ్యత తీసుకుంటానని, వైరా పట్టణ అభివృద్ధిని ఎవరు అడ్డుకుంటారో చూస్తామని, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి అభ్యర్థులు అందరినీ గెలిపించాలని డివిడి సీఎం కోరారు. రోడ్లు డ్రైనేజీలు ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసుకొని భవిష్యత్తు తరాలకు ఒక మోడల్ వైరా పట్టణాన్ని అందిద్దామని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. ఈ మున్సిపల్ ఎన్నికలు వైరా పట్టణ అభివృద్ధికి సంబంధించిన అభివృద్ధి చేసుకుందామా? లేదా? గత పది సంవత్సరాల మాదిరిగానే పట్టణాన్ని వదిలేద్దామా అనేది ఓటర్లు ఆలోచన చేయాలని డిప్యూటీ సీఎం కోరారు. వైరా పట్టణంలో జరిగిన ఏ అభివృద్ధి కార్యక్రమం శంకుస్థాపన, ప్రారంభం అన్ని కాంగ్రెస్ హయాంలో జరిగినవి అని 10 సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన వారు చేసిన కొత్త పని ఒకటి లేదన్నారు. శాంతినగర్ కాలనీ, ఎస్సీ, ఎస్టీ కాలనీ అన్ని కాంగ్రెస్ హయాంలో ఏర్పడినవే అన్నారు.

కరెంటు, ఆసుపత్రి, కాలేజీ, డిగ్రీ కళాశాల అన్ని కాంగ్రెస్ హయాంలోనే వచ్చాయన్నారు. 200 కోట్లతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ వైరా పట్టణానికి ఓ వరం అన్నారు. పేదలకు ఉచితంగా వైద్యం అందించేందుకు 100 పడకల ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందని, విద్యా సౌకర్యాలు మెరుగుపరిచేందుకు జూనియర్ కళాశాల నిర్మాణానికి నిధులు కేటాయించారని తెలిపారు. ఐటిఐ ని అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ గా మార్చం పాలిటెక్నిక్ కళాశాలలో మంజూరు చేశామని తెలిపారు. రోడ్డు పక్కన వ్యాపారాలు చేసుకునే షాపులను కూలగొట్టి ఐదు సంవత్సరాలు అయ్యిందని, మొండి గోడలతో వైరా పట్టణం కలతప్పిందని, స్థానికులు వివరిస్తే నిన్నటికి నిన్న ఇక్కడే ఫైల్ తెప్పించి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి సాంక్షన్ చేయించినట్టు వివరించారు. వైరాకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం ఫైల్ వడివడిగా ప్రాసెస్ జరుగుతుందని తెలిపారు. ఇక్కడి ప్రజలంతా వ్యవసాయంపై ఆధారపడిన వారే వైరా ప్రాజెక్టును అభివృద్ధి చేసుకోవాలని కుడి ఎడమ కాలువలకు లైనింగ్ చేశామని, ప్రజా ప్రభుత్వం వచ్చాకే రెండవ దశ లైనింగ్ కార్యక్రమం ప్రారంభమైందని ఇందుకోసం ఎన్ని కోట్లయినా ఖర్చు చేస్తామని తెలిపారు. గతంలో గ్రామపంచాయతీ బిల్డింగ్ చెరువు ఒడ్డున ఉండేది కానీ దాని ప్రధాన రహదారి మీదకు తీసుకొచ్చి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరును కట్టించిన ఘనత నాటి కాంగ్రెస్ సర్పంచ్ దుర్గాప్రసాద్ అని తెలిపారు.

ఆధునిక వసతులతో స్మశాన వాటిక, ముస్లిం మైనార్టీ సోదరులకు బడ్జెట్ పెంచాం ఇదిగా నిర్మాణానికి నిధులు కేటాయిస్తానని తెలిపారు.

## అందరికి ఆదర్శప్రాయుడు మంచికంటి



ఖమ్మం, ఫిబ్రవరి 8(మనం న్యూస్): కమ్యూనిస్టులందరికి ఆదర్శప్రాయుడు మంచికంటి రాంకిషన్ రావు అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు కొనియాడారు. స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయం, సుందరయ్య భవన్ నందు ఆదివారం అమరజీవి మంచికంటి రాంకిషన్ రావు 31వ వర్ధంతి సభ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు, మంచికంటి రాంకిషన్రావు చిత్రపటానికి పూలమాల వేసి విప్లవ జోహార్లు అర్పించారు.అనంతరం నున్నా మాట్లాడుతూ మంచికంటి నిబద్ధత, ధైర్యం కలిగిన వ్యక్తి అని, ఎన్నో ఆటంకాలు వచ్చినా పార్టీ కోసం తుది వరకు పోరాడిన వ్యక్తి అని, సైద్ధాంతిక నిబద్ధత, మిలిటెన్సీ పోరాట పటిమ కలిగినవాడన్నారు. చీలిక సమయంలోనూ మార్క్సిజం, లెనినిజాన్ని అమలు జరిపిన నిజమైన కమ్యూనిస్టు అన్నారు. నాడు తెలంగాణ సాయుధ పోరాటంలోనూ నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా దళాలు నడిపి పేద ప్రజలను, దొర గడీల నుండి విముక్తి చేసిన గొప్ప పోరాట ధీశాలి అని అన్నారు. నాడు కమ్యూనిస్టు ఉద్యమంపై కాంగ్రెస్ దాడులు జరుగుతున్నా ఎదురొడ్డి ముందు నిల్చి పోరాడిన గొప్ప యోధుడన్నారు. పార్టీ నిర్ణయం చేసిన వెంటనే తనకు ఉన్న 600 ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచిపెట్టిన ప్రజా నాయకుడని, భూస్వామ్య కుటుంబంలో పుట్టినా, పేద ప్రజల పక్షాన చివరి వరకు పోరాడిన వ్యక్తి అన్నారు. శాసన సభ్యునిగా నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం శాసనసభలోనూ, ప్రభుత్వంపై పోరాడిన వ్యక్తి అన్నారు. ఖమ్మం జిల్లా సిపిఐ(యం) ఉద్యమ నిర్మాతలలో ఒకరైన మంచి కంటి జీవితం అందరికీ ఆదర్శప్రాయం అలాంటి కామ్రేడ్ స్ఫూర్తితో పార్టీపై విశ్వాసాన్ని ఉంచి ప్రజా సమస్యలపై మరింత ఉద్యమించాలన్నారు.

ఈ సభలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, సీనియర్ నాయకులు యం. సుబ్బారావు, టి.ఎల్. నరసయ్య నాదెండ్ల శ్రీనివాస్, నెల్లూరు వీరబాబు, పగడాల నాగేశ్వరరావు, డాక్టర్ భారవి, బోడపట్ల రవీంద్ర, రఫీ,నాగేశ్వరరావు పుల్లారావు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## కుటుంబ నేపథ్యమంతా విద్యావేత్తలే..

- విద్య వేత్తగా ప్రజల్లోకి..
- ప్రజా సమస్యలే ఎజెండాగా..
- ప్రజల్లో మమేకమై.. ప్రచారం నిర్వహిస్తూ..
- 47వ వార్డులో సిపిఐ అభ్యర్థి గుర్రం వెంకటేశ్వర్లు ( జివిఆర్ )
- ఇంటింటి ప్రచారంతో ప్రజల్లోకి



పాల్వంచ, ఫిబ్రవరి 8(మనం న్యూస్): కాంట్రాక్టర్, విద్యావేత్తగానే కాకుండా ప్రజలకు ఎంతో కొంత సేవ చేద్దామనే సంకల్పంతో మున్సిపల్ పోరుకు సిద్ధమయ్యారు తెదేపా, ప్రజా సంఘాలు బలపరిచిన 47వ సిపిఐ అభ్యర్థి గుర్రం వెంకటేశ్వర్లు( జివిఆర్ ). తన స్థాయిని మరిచి, పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన జివిఆర్ ప్రజా సంక్షేమం, మౌలికవసతుల కల్పన, డివిజన్ సమగ్రాభివృద్దే ఎజెండాగా ప్రచారానికి పదును పెట్టారు.

### సిపిఐ అభ్యర్థిగా ప్రజల్లోకి..

సిపిఐ నేతల సూచన మేరకు జివిఆర్ బరిలో నిలిచారు. వ్యక్తిగతంగా సౌమ్యుడైన గుర్రం వెంకటేశ్వర్లుకు వార్డులో మంచి పట్టు ఉంది. డివిజన్ అభివృద్ధికి పటిష్టమైన ప్రణాళికతో ముందుకు కదులుతూ.. తెదేపా, సిపిఐ, ప్రజా సంఘాల బాధ్యులతో ప్రచార పర్వం కొనసాగిస్తున్నారు.

ప్రజల నుండి సమస్యలను ఆకలింపు చేసుకుని, పరిష్కారానికి వ్యూహరచన చేస్తున్నారు. కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సహకారంతో పరిష్కారానికి మార్గం చూపుతానని జివిఆర్ పేర్కొన్నారు. ఆదివారం పాత పాల్వంచలో విస్తృతంగా పర్యటించారు. 'మనం' న్యూస్ తో ప్రత్యేకంగా మాట్లాడారు.

### కుటుంబ నేపధ్యమిలా..

పాత పాల్వంచ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన గుర్రం వెంకటేశ్వర్లుకు ప్రముఖ వ్యాపారవేత్త గా పేరు ఉంది. కుటుంబ సభ్యులంతా విద్యావంతులే. స్వతహాగా సామాజిక స్పృహ కలిగిన జివిఆర్ తనకొచ్చిన అవకాశాన్ని ప్రజాసేవకు కేటాయించాలనే సదుద్దేశంతో తొలిసారి సిపిఐ వైపు అడుగులు వేసినట్లు స్పష్టం చేశారు.

### ప్రచారంలో దూసుకుపోతూ..

ప్రత్యేక కార్యాచరణతో ప్రచారంలో జివిఆర్ దూసుకుపోతున్నారు. తెదేపా, సిపిఐ నేతలు, కార్యకర్తలతో పాదయాత్రగా ప్రజలను కలుస్తున్నారు. గడపగడపకు తిరిగి, ఓట్లు అభ్యర్థించారు. కంకి కొడవలి గుర్తుకు ఓటేసి, అభివృద్ధికి సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డివిజన్లో కార్నర్ మీటింగ్ ద్వారా ప్రజలను చైతన్యపరిచారు. అభివృద్ధికి ఓటే ఆయుధమని స్పష్టం చేశారు. సామాన్య ప్రజల కష్టసుఖాలు తనకు తెలుసని, సమస్య తన దృష్టికి తెస్తే.. పరిష్కార మార్గం చూపుతానని గంటాపదంగా చెప్పారు. ప్రచారపర్వంలో డివిజన్ సెక్రటరీ బర్ల వెంకటరత్నం, జాయింట్ సెక్రటరీ అహ్మద్ జానీ, సీపీఐ 46వ డివిజన్ కార్యదర్శి ఎస్ ఏ రెహమాన్, తెదేపా సీనియర్ నాయకులు, డివిజన్ ఇంచార్జ్ కటారి చంద్రశేఖర రావు, కాల్వ గోపాల స్వామి, మేడిది రూపాస్, శనగ శ్రీనివాస్, పుట్టి వెంకటేశ్వర్లు, బర్ల శ్రీనివాస్, మేడిద కిరణ్, పెద్ద ఎత్తున మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

- శాసనసభ్యులు తెల్లం



పాల్వంచ, ఫిబ్రవరి 8(మనం న్యూస్): కాంగ్రెస్ తోనే అభివృద్ధికి బాటలు పడనున్నాయని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, సిపిఎం, ప్రజా సంఘాలు బలపరిచిన 8వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి సిరిపురపు లలితలు పేర్కొన్నారు. ఆదివారం డివిజన్ పరిధి పలు ప్రాంతాల్లో తెల్లం, కాంగ్రెస్ నాయకులతో కలిసి, లలిత విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా తెల్లం మాట్లాడుతూ.. కొత్తగూడెం కార్పొరేషన్ లో కాంగ్రెస్( హస్తం) పీఠం కైవసం చేసుకోవడం ఖాయమని జోష్యం చెప్పారు. 60 స్థానాల్లో మెజారిటీ స్థానాలు కాంగ్రెస్ కేనని పేర్కొన్నారు. 8వ వార్డు లో లలిత బంపర్ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమన్నారు. గత పాలకుల వైఫల్యం వల్లే నిరుద్యోగం పెరిగిందన్నారు.

### పేదల సంక్షేమమే లక్ష్యం..

పేదల సంక్షేమం, నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన, అన్ని వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ తోనే సాధ్యమని 8వ వార్డు అభ్యర్థి సిరిపురపు లలిత అన్నారు. అన్ని ప్రాంతాల్లో ప్రజలు కాంగ్రెస్ వైపు ఉన్నారని, అభూత కల్పన, కట్టు కథలతో విపక్ష పార్టీలు ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పలు పథకాలు ప్రజల్లో ప్రాచుర్యం పొందాయని గుర్తు చేశారు. 'చేతి' గుర్తుకు ఓటేసి, అభివృద్ధిని కాంక్షించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ లకావత్ వెంకటేశ్వర్లు, చల్లగుండ్ల వీరభద్రం, కందుకూరి రాము, చిరంజీవి, ఎర్రం రవికుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం వాసి 'వడ్లమాని'కి ఎస్వీ యూనివర్సిటీ డాక్టరేట్



ఖమ్మం, ఫిబ్రవరి 8(మనం న్యూస్): ఖమ్మం నగర వాసి వడ్లమాని మారుతి సుబ్రహ్మణ్యంకు ఉత్తర ప్రదేశ్ లోని ఎస్వీ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేసింది. ఉత్తర ప్రదేశ్ గజ్రౌలలోని శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం 11వ స్నాతకోత్సవం సందర్భంగా వడ్లమానికి ఈ పురస్కారాన్ని ప్రధానం చేశారు. యూనివర్సిటీ కులపతి సుధీర్ గిరి, నాసా శాస్త్రవేత్త డిఎస్ చౌహన్ చేతుల మీదుగా వడ్లమాని ఈ డాక్టరేట్ ను అందుకున్నారు. 'డిజైన్ అండ్ ఎనాలిసిస్ ఆఫ్ ఫాల్ట్ టాలరెన్స్ ఇన్ క్లౌడ్ కంప్యూటింగ్' విభాగంలో సుబ్రహ్మణ్యం పీహెచ్డీ పూర్తి చేశారు. ఖమ్మం శ్రీ కవిత కళాశాలలో ఎంటెక్ పూర్తి చేసిన ఆయన యూపీలోని శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో 2017 నుంచి 2025 వరకు పీహెచ్డీ పూర్తి చేశారు. ప్రస్తుతం కోదాడ అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో సహాయ ఆచార్యుడిగా పని చేస్తున్నారు. వడ్లమాని సుబ్రహ్మణ్యం తండ్రి వడ్లమాని లక్ష్మి నారాయణ అవధానిగా ఖ్యాతి గడించారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో వేద పండితుడైన తండ్రి బాటలో నడిచిన మారుతి సుబ్రమణ్యాం వేదవిద్యతో పాటు సాంకేతిక విద్యలోనూ రాణించి గౌరవ డాక్టరేట్ పొందారు.
యజ్ఞ యాగాదులు, వేద క్రతువులతో వేద విద్యలో కొనసాగుతున్న ఆయన అత్యున్నత సాంకేతిక విద్యలో డాక్టరేట్ పొందడం విశేషం. మూడు దశాబ్దాల కాలంగా వేద విద్యలో అనేక యజ్ఞ యాగాలు, క్రతువులు నిర్వహిస్తున్న మారుతి సుబ్రమణ్యాం గడిచిన 20 సంవత్సరాలుగా సాంకేతిక విద్యలో రాణిస్తూ ఎస్వీ యూనివర్సిటీ కులపతితో పాటు నాసా శాస్త్రవేత్త చేతుల మీదుగా డాక్టరేట్ పొందడం ఖమ్మం జిల్లాలోని వేద పండితులు గర్వించదగిన విషయం. ప్రొఫెసర్ పీకే భారతి డాక్టర్ ఎం రుద్రకుమార్ దిశా నిర్దేశంతో తాను డాక్టరేట్ సాధించగలిగానని మారుతి సుబ్రహ్మణ్యం చెబుతున్నారు. భవిష్యత్తులో పోస్ట్ డాక్టరేట్ లక్ష్యంగా తన సాంకేతిక విద్యను ముందుకు సాగిస్తానని ఆయన స్పష్టం చేశారు. వడ్లమానికి డాక్టరేట్ పట్ల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ కుమార్, వైస్ చైర్మెన్ జయపాల్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ భూపతి రావు, పాండురంగ ప్రసాద్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రైవేట్ ఆసుపత్రులు పి ఎం పి సెంటర్లను తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

- ఇద్దరు పిఎంపిలకు నోటీసులు



భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 08 (మనంప్రతినిధి): కొత్తగూడెం ప్రాంతంలోని ప్రైవేట్ వైద్య సంస్థలపై జిల్లా వైద్య,ఆరోగ్య అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ తనిఖీలు నిర్వహించారు. గాయత్రి నర్సింగ్ హోమ్, యామిని హాస్పిటల్, సిను ఇ ఎన్ టి హాస్పిటల్ తో పాటు చి. రమేష్ (పి ఎం పి ), నియోమీ (పి ఎం పి) క్లినిక్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రైవేట్ ఆసుపత్రులకు పలు సూచనలు అందించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య సేవల జాబితాను స్పష్టంగా ప్రదర్శించాలని, సేవల ధరల జాబితాను ప్రజలకు కనిపించేలా ఉంచాలని, ఐ టి డి ఎ ప్రాజెక్ట్ అధికారి సూచించిన రేట్ల ప్రకారం మాత్రమే చార్జీలు వసూలు చేయాలని, విధులు నిర్వహిస్తున్న వైద్యుల పేర్ల జాబితాను ప్రదర్శించాలని, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణను సక్రమంగా నిర్వహించాలని, అవసరమైన అన్ని పత్రాలను రిసెప్షన్ వద్ద అందుబాటులో ఉంచాలని డి ఎం అండ్ హెచ్ ఓ పి ఎం పి ఫస్ట్ ఎయిడ్ క్లినిక్ల తనిఖీలో అధిక శక్తి యాంటీబయాటిక్స్ నిల్వలో ఉన్నట్లు గుర్తించారు.ల్యాబ్ పరీక్షల కోసం రిఫరల్ స్లిప్లు జారీ చేస్తున్నట్లు గమనించారు. రోగులకు ఇంజెక్షన్లు ఇస్తున్నట్లు గుర్తించారు. పై కారణాల వల్ల ఇద్దరు పి ఎం పిలకు నోటీసులు జారీ చేసారు. 6 రోజుల్లోగా వివరణ సమర్పించాలని ఆదేశించారు. లేనిపక్షంలో తగిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎం పి హెచ్ ఓ ఓ డాక్టర్ భద్రు మరియు, డి పి ఎం ఓ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## దళారీలు అవినీతి లేని పాలనే లక్ష్యం..

- 53వ డివిజన్ బిఆర్ఎస్ అభ్యర్థి ముదంగుల మహేష్
- త్రాగునీరు సమస్య లు పరిష్కరిస్తా
- డివిజన్ ప్రజల దీవెనతో విజయం సాధిస్తా



కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 8 (మనం న్యూస్): ప్రజలు ప్రతినిత్యం ఇబ్బందులు పడుతున్న డివిజన్ లో ఉన్న సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ఎన్నికల బరిలో నిలుచున్న అన్నారు. 53వ డివిజన్ బి ఆర్ ఎస్ కార్పొరేటర్ అభ్యర్థి ముద్దంగుల మహేష్ అన్నాడు. కొత్తగూడెం నగరంలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 53వ డివిజన్ నుంచి విద్యావంతుడైన యువకుడు ముదంగుల మహేష్ బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై ఎన్నికల బరిలో నిలిచి ప్రజల మన్ననలు పొందుతున్నాడు. ప్రజా సమస్యలపై స్పష్టమైన అవగాహనతో పాటు అభివృద్ధి పట్ల దృఢ సంకల్పంతో ఆయన ముందుకు సాగుతున్నారు. 53 వ డివిజన్ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని మహేష్ తెలిపారు. ముఖ్యంగా ప్రజలను ఇబ్బంది పెడుతున్న కోతుల సమస్య నివారణకు ప్రత్యేక చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఇందుకోసం సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేస్తానని తెలిపారు. అలాగే 53వ డివిజన్లోని త్రాగునీటి సమస్యలు, పారిశుధ్య లోపాలు, డ్రైనేజీ సమస్యలు వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించి అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రతి గల్లీకి త్రాగునీరు సమస్యలు పరిష్కారంతో పాటు ప్రతి లైన్లో పరిశుభ్రతే లక్ష్యంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. యువత రాజకీయాల్లోకి రావాలని ప్రజా పాలనలో భాగస్వాములు కావాలని కోరుకునే ఆలోచనతోనే తాను రాజకీయాల్లో అడుగుపెట్టానని మహేష్ తెలిపారు. ప్రజల నమ్మకమే తన బలమని డివిజన్ను అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రజల ఆశీర్వాదం అవసరమని ఆయన అన్నారు. ప్రస్తుతం 53వ డివిజన్లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజల సమస్యలను నేరుగా వింటూ పరిష్కార మార్గాలు వివరిస్తున్న ముదాంగుల మహేషకు స్థానికంగా ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. ప్రజా పాలనలో కొత్త ఆలోచనలు పారదర్శకత జవాబుతారీతనం కలిగిన యువ నాయకుడిగా ఆయనపై ప్రజల్లో ఆశలు పెరుగుతున్నాయి.

### 53వ డివిజన్ అభివృద్ధే నా ప్రధాన లక్ష్యం

ప్రతి ఇంటికి త్రాగునీరు అందేలా చేయడమే కాకుండా వాటర్ పైపుల మర్మతుల పనులు చేపడతాను. పారిశుధ్య సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తాను. కోతుల వలన ప్రజలు నిరంతరం అనేక రకాలుగా ఇబ్బందులకు గురౌతున్న నేపథ్యంలో కోతుల సమస్యకు శాశ్వత నివారణ చర్యలు చేపడతాను. ప్రజల నమ్మకంతో 53వ డివిజన్ను ఆదర్శ డివిజన్గా తీర్చిదిద్దుతాను. ఈ కార్యక్రమంలో ముదంగుల మహేష, ధూడల బుచ్చయ్య, ముదంగుల భాస్కర్, జుకంది రాణి, శ్రీను, పల్లపు నాగేంద్రబాబు, పల్లపు జ్యోతి, బత్తుల వెంకటలక్ష్మి, కంది వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.100.23 కోట్లతో పాలకొల్లు నియోజకవర్గానికి సురక్షిత తాగునీరు



- వేడంగిలో అమరజీవి జలధార పథకానికి మంత్రి డా.నిమ్మల రామానాయుడు శంకుస్థాపన

**పోడూరు, ఫిబ్రవరి 8 మనం న్యూస్:** పోడూరు మండలం వేడంగి గ్రామంలో విజ్జేశ్వరం నుంచి నేరుగా కలుషితం లేని గోదావరి నీటిని ఇంటింటికి అందించే అమరజీవి జలధార పథకం పనులకు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు శనివారం శంకుస్థాపన చేశారు.ఈ పథకం కింద రూ.62.35 కోట్లతో ప్రధాన పనులు, రూ.37.88 కోట్లతో డిస్ట్రిబ్యూషన్ పనులు చేపట్టగా మొత్తం రూ.100.23 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ, ప్రజలంతా ఆరోగ్యంగా సుఖసంతోషాలతో జీవించాలన్న ఉద్దేశంతో కలుషితం లేని గోదావరి జలాలను గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలకు అనుగుణంగా ఈ మంచినీటి పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.జగన్ ఐదేళ్ల పాలనలో జలజీవన్ పథకం నిధులను సరిగా వినియోగించలేదని విమర్శించిన మంత్రి, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గోదావరి డెల్టా తాగునీటి అవసరాలను గుర్తించి పథకం గడువును 2027 వరకు పొడిగించినందుకు నరేంద్ర మోదీ, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్లకు కృతజ్ఞతలు తెలిపారు. జగన్ ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని వెనక్కి నెట్టాడని, అధికారం కోల్పోయిన ఆవేశంతో వైసీపీ నాయకులు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. విధ్వంస పాలనకు క్రెడిట్ వైఎస్ జగన్ మోహన్ రెడ్డిదైతే, విజనరీ పాలనకు క్రెడిట్ చంద్రబాబుదేనని స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని, ప్రజలు మంచి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ సయ్యద్ మౌలానా పాజిల్,టిడిపి సీనియర్ నాయకులు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, మాజీ ఎంపీపీ దాసరి రత్నరాజు, జిన్నూరు ఎంపీటీసీ నరసింహారావు,బిజెపి నాయకులు ఉన్నమట్ల కబర్థి,యర్రంశెట్టి పద్మారావు, ఎంపీపీ సుమంగళి సాగర్,వేడంగి సర్పంచ్ చెల్లబోయిన పద్మ పార్వతీ శారద,మట్టపర్రు గ్రామ సర్పంచ్ దొమ్మేటి శ్రీను, వేడంగి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు మేడిశెట్టి వీర వెంకట సత్యనారాయణ (బుజ్జి ), వాటర్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ పెనుమత్స రామభద్ర రాజు, కూటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధే మాధ్యేయం



- తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు

**నరసాపురం, ఫిబ్రవరి 8 (మనం న్యూస్):** గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ధ్యేయమని నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు అన్నారు. సోమవారం నరసాపురం మండలం పాత నవరసపురం గ్రామంలోని కాజ డ్రైనుపై నూతనంగా నిర్మిస్తున్న వంతెన, లాకులు, ఏటుకట్టు కంకరరోడ్డు నిర్మాణ పనులను పొత్తూరి రామరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు జరుగుతున్న ఏటిగట్టు ప్రాంతాన్ని, డ్రైనేజీ పనులను పర్యవేక్షించారు. నిర్మాణ పనులను ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి నాణ్యతతో పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలోని సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. యలమంచిలి, నరసాపురం మండలాలలోని గ్రామాలు తరచూ వరదలకు గురై వ్యవసాయం పూర్తి స్థాయిలో పాడైపోయేదని ఈ నిర్మాణాలతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని రామరాజు ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, నాయకులు ఇనుకొండ వెంకటేశ్వరరావు తిరుమాని రాము, మేడితి చిట్టిమోజు, ఎర్రంశెట్టి నాగేశ్వర రావు, నాగిడి రాంబాబు, తిరుమాని హేమంత్, కొప్పినీడి నాగు, శ్రావణ్ కుమార్, పెదపాటి శాంతరాజు, మాత రతన్ రాజు, ముచ్చర్ల శ్రీను, నీటిపారుదల శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## శ్రీశైల మల్లన్న తలపాగా ఊరేగింపులో పాల్గొన్న వుటుకూరి



**కాత్రేనికోన, ఫిబ్రవరి 8 (మనం ప్రతినిధి):** గుంటూరు జిల్లా మంగళగిరి నందు వెలసివున్న గంగ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి దేవస్థానము నందు శ్రీశైల తలపాగా కార్యక్రమం ఆదివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు వుటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, ఆల్ ఇండియా వివర్స్ పెడరేషన్ జాతీయ అధ్యక్షులు బండారు ఆనంద్ , రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం ప్రధానకార్యదర్శి మాడిశెట్టి శివశంకరయ్య, మంగళ గిరి అమరావతి దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు బల్ల వెంకటరమణ , ప్రధానకార్యదర్శి అల్లక తాతరావు, కోశాధికారి అల్లక నమ శివాయ కార్యవర్గ సభ్యులు మరియు విజయవాడ దేవాంగ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు, యన్ టి ఆర్ జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు మరియు పద్మశాలి ప్రముఖులు ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గుడాల గోపి నాయకత్వంపై దుష్ప్రచారం యడ్ల తాతాజీ ఖండన



- ఇంచార్జిని మార్చాలన్న ప్రచారం కుట్రే
- వైఎస్ఆర్సిపి ఇంచార్జి గుడాల గోపాలకృష్ణ

**పోడూరు ఫిబ్రవరి 8 మనం న్యూస్ :**పాలకొల్లు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జి గుడాల గోపాలకృష్ణ (గోపి)పై ఇటీవల ప్రచారంలోకి వచ్చిన వార్తలను వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ యడ్ల తాతాజీ తీవ్రంగా ఖండించారు. పోడూరు మండలంలోని ఎనిమిది గ్రామాల్లో పార్టీ కార్యక్రమాలు జరగలేదని, కార్యకర్తలను పట్టించుకోవడం లేదని ఇంచార్జిని మార్చాలంటూ సాగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని ఆయన స్పష్టం చేశారు. పెనుమాదం, వేడంగి, కొమ్ముచిక్కాల, జిన్నూరు, అప్పన్న చెరువు, వద్దిపర్రు, రావిపాడు, మట్టపర్రు గ్రామాల్లో గుడాల గోపి పర్యటించలేదని చేస్తున్న ఆరోపణల వెనుక రాజకీయ దురుద్దేశం దాగి ఉందన్నారు. కొన్ని అనివార్య కారణాల వల్ల ప్రత్యక్ష పర్యటనలు జరగకపోయినా, పార్టీ వ్యవహారాలపై ఆయన ఎప్పటికప్పుడు దృష్టి సారిస్తున్నారని తెలిపారు. ఇంచార్జ్పై తప్పుడు కథనాలు రాయడం ద్వారా పార్టీని బలహీనపర్చాలనే ప్రయత్నం జరుగుతోందని మండిపడ్డారు. గుడాల గోపి నాయకత్వాన్ని పాలకొల్లు నియోజకవర్గ ప్రజలు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు బలంగా కోరుకుంటున్నారని యడ్ల తాతాజీ స్పష్టం చేశారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న నాయకుడిని లక్ష్యంగా చేసుకుని కావాలనే రాద్ధాంతం సృష్టిస్తున్నారని, ఇలాంటి ప్రచారాలను కార్యకర్తలు, ప్రజలు నమ్మవద్దని పిలుపునిచ్చారు. పార్టీ ఐక్యతను దెబ్బతీయాలనే ప్రయత్నాలను వైఎస్ఆర్సిపి శ్రేణులు సమైక్యంగా తిప్పికొట్టాలని ఆయన హెచ్చరించారు.

# సమయానికి సమావేశం ప్రారంభిస్తారా?

- సమస్యలపై చర్చిస్తారా?
- సర్వసభ్య సమావేశంపై ఆసక్తిగా ఎదురు చూస్తున్న ప్రజలు

**కాత్రేనికోన, ఫిబ్రవరి 8 (మనం ప్రతి నిధి):** కాత్రేనికోన మండల సర్వ సభ్య సమావేశం ఈనెల 13వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బి రాజేశ్వరరావు తెలియజేశారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీలు సర్పంచులు అధికారులు సమక్షంలో మండలంలోని సమస్యలపై చర్చించడం జరుగుతుంది. సమావేశాలకు కొందరు ఎంపీటీసీ సభ్యులు సకాలంలో హాజరు కాకపోవడంతో సమావేశ కార్యక్రమం అనుకున్న సమయానికి ప్రారంభం కావడం లేదు, ఆలస్యంగా సమావేశాలు ప్రారంభం కావడంతో సమస్యలపై చర్చించే అవకాశం లేక తూతూ మంత్రంగా సమావేశాలు నిర్వహించామన్నట్లు సమావేశానికి రావడం సంతకాలు పెట్టడం ఏవో కొన్ని అంశాలపై మాత్రమే చర్చించడం తదుపరి సమావేశం ముగించడం జరుగుతుంది. దీనితో మండలంలో దీర్ఘకాలంగా ఉన్న కీలక అంశాలపై చర్చలు జరగడం లేదని సమస్యలు పరిష్కారం కావడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నూతన ఎంపీడీఓ ఈ అంశం పై ద్రుష్టి సారించి సమయానికి సమావేశం ప్రారంభం అయ్యే విధంగా చూడాలని, సభ్యులు అందరికి సమావేశం సమాచారం పూర్తి స్థాయిలో చేర వేసి హాజరయ్యే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు. ఓల్ అయినాపురం డ్రైన్ వెంబడి ఉన్న పొలాలు, వేట్ల పాలెం, సత్తెమ్మ చెట్టు వరకూ ఉన్న వరి పొలాలు ముంపు నీటి సమస్య, కాత్రేనికోన మండలం లో సాంఘిక సంక్షేమ హాస్టల్స్ సమస్య, ఎస్సీ, తీర గ్రామాలలో రోడ్లు నిర్మాణాలు, సచివాలయం లలో సిబ్బంది కొరత, అద్దె భవనాల్లో అంగన్వాడీ కేంద్రాలు నిర్వహణ, తనేలు పేట లో స్కూల్ నిర్మాణం, కాత్రేనికోన మెయిన్ సెంటర్ లలో ట్రాఫిక్ ఇబ్బందులు,రబీ సాగు కు సాగునీటి సరఫరా ఇబ్బందులు లేకుండా చూడటం వంటి ముఖ్య మైన అంశాలు పై సమావేశంలో చర్చించాలని ప్రజలు కోరుతున్నారు. కొందరు అధికారులు, ప్రజా ప్రతినిధులు కూడా సమావేశానికి సక్రమంగా హాజరు కాకపోవడం కూడా జరుగుతుంది. కొంతమంది హాజరైన సమావేశం జరుగుతున్నా మధ్యలో వెళ్లిపోవడం, కొంతమంది సమావేశానికి వచ్చామా, వెళ్లిపోయామా అన్నట్లు ఉంటున్నారు, ప్రజా సమస్యలు అధికారులు దృష్టికి తీసుకు వచ్చి పరిష్కరానికి కృషి చేయాల్సిన ప్రజా ప్రతినిధులు తమ భాద్యతలు విస్మరిస్తున్నారని సమాజం లో ప్రజలు విమర్శిస్తున్నారు. సమావేశంలో కొద్ది మంది ప్రజా ప్రతినిధులు (ఎంపీటీసీ లు, సర్పంచ్ లు )మాత్రమే సమస్యలు పై అధికారులు దృష్టికి తీసుకు రావడం, పరిష్కరించాలని కోరడం జరుగుతుంది.ప్రజా ప్రతినిధులు అందరూ సమస్యలు అధికారులు ద్రుష్టి కి తీసుకురావడం ద్వారా అధికారులు పై ఒత్తిడి తీసుకురావడానికి అవకాశం ఉంటుందని, స్థానికం గా పరిష్కారం కానీ సమస్యలు అధికారులు ద్వారా శాసన సభ్యులు, జిల్లా ఉన్నత స్థాయి అధికారులు దృష్టికి తీసుకువెళ్లడం ద్వారా మండలం లో సమస్యలు పరిష్కారం కావడం మండలం అభివృద్ధికి పాటుపడాలని, ప్రజలు నమ్మకం ను నిలబెట్టేందుకు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు. మరి ఈ సారి సమావేశంలో అయినా మార్పు వస్తుందో లేదో చూడాలి.

# తిరుమల లడ్డు పేరుతో చీప్ రాజకీయం హిందూ ధర్మంపై దాడి

- ఆధారాలు లేకుండా చంద్రబాబు-పవన్ వ్యాఖ్యలు ఖండనీయం
- టీటీడీ నిధులతో జగనన్న నిర్మించిన దేవాలయాల్ని మరిచిపోయారా?
- జోగాడ ఉమామహేశ్వరరావు



**పోడూరు, ఫిబ్రవరి 8 మనం న్యూస్:** పవిత్రమైన తిరుమల శ్రీవారి లడ్డూ అంశాన్ని రాజకీయ లాభాల కోసం వాడుకుంటూ హిందూ ధర్మాన్ని అవమానిస్తున్నారని వైఎస్ఆర్సిపి పశ్చిమగోదావరి జిల్లా ఉపాధ్యక్షుడు జోగాడ ఉమామహేశ్వరరావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మూడు పార్టీల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పత్రికల్లో వచ్చిన వార్తల ఆధారంగా అంటూ, ఎటువంటి రుజువులు లేకుండా తిరుమల లడ్డూ తయారీలో మరుగుదొడ్లలో వాడే రసాయనాలు ఉపయోగించారంటూ మాట్లాడటం పూర్తిగా పచ్చి అబద్ధమని ఆయన మండిపడ్డారు. అధికారంలో ఉండి కూడా ప్రతిపక్షంలో ఉన్నట్లుగా వ్యవహరిస్తూ, పవిత్రమైన ప్రసాదంపై పదే పదే వ్యాఖ్యలు చేయడం ద్వారా హిందూ సమాజం మనోభావాలను గాయపరుస్తున్నారని విమర్శించారు. తిరుమల వంటి పుణ్యక్షేత్రాన్ని రాజకీయ కులంకషంగా వాడుకోవడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. తిరుమల తిరుపతి దేవస్థానం నిధులతో గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హిందూ సంప్రదాయాలకు గౌరవం ఇస్తూ అనేక దేవాలయాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. దేవాలయాల అభివృద్ధి, ధార్మిక కార్యక్రమాలకు టీటీడీ నిధులను పారదర్శకంగా వినియోగించారని తెలిపారు. అలాంటి ప్రభుత్వంపై, హిందూ ధర్మాన్ని గౌరవించిన నాయకత్వంపై నోరు పారేసుకునే నైతిక హక్కు చంద్రబాబు, జనసేనకు లేదన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో మూడు పార్టీల ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మౌనం పాటించడం మరింత అనుమానాలకు తావిస్తోందని, చంద్రబాబు-పవన్ వ్యాఖ్యలపై ఇటు టీడీపీ, అటు జనసేన పార్టీల కార్యకర్తలు, అభిమానులు సైతం అసహ్యం వ్యక్తం చేస్తున్నారని జోగాడ ఉమామహేశ్వరరావు స్పష్టం చేశారు. హిందూ ధర్మం, భక్తుల విశ్వాసాలతో చెలగాటం ఆడితే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. హిందూ ధర్మంపై వరుస దాడులు చరిత్ర మరిచి నాటకాలు... 2014-19 మధ్య టీడీపీ-బీజేపీ-జనసేన సహకారంతో సాగిన పాలనలో అప్పటి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అనేక చోట్ల హిందూ దేవాలయాలను కూల్చిన చరిత్ర ప్రజలకు ఇంకా గుర్తుందని జోగాడ ఉమామహేశ్వరరావు గుర్తు చేశారు. అప్పట్లో దేవాలయాల విధ్వంసానికి మౌనంగా మద్దతిచ్చిన పవన్ కళ్యాణ్ ఆ చరిత్ర మరిచిపోయి నేడు హిందూ ధర్మ రక్షకులుగా నటించడం విడ్డూరమన్నారు.

## కొంకి వారి పుష్పాలంకరణ కార్యక్రమం లో ఉచ్చిల రవి



**కాత్రేనికోన, ఫిబ్రవరి 8 (మనం ప్రతినిధి):** నిమ్మకాయల కొత్త పల్లి గ్రామానికి చెందిన కొంకి చిట్టిబాబు మంగాదేవి దంపతుల కుమార్తె శ్రీ దుర్గా పుష్పాలంకరణ కార్యక్రమం హైదరాబాద్ లోని బాల నగర్ నందు ఆదివారం ఘనంగా జరిగింది. కార్యక్రమం లో కాత్రేనికోన మండలం ఉప్పూడి గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు ఉచ్చిల రవి కుమార్ జ్ఞాన శ్రీ దంపతులు, బడుగు ఉమా మహేశ్వర రావు, కొంకి అభిమన్యుడు, అరుణ,కొంకి సీత బంధువులు మిత్రులు హాజరై చిన్నారి ని ఆశీర్వదించారు.

# పెదపాలపర్రులో ఘనంగా 1987 పదో తరగతి పూర్వ విద్యార్థుల కలయిక

- డాక్టరేట్ పొందిన సహ విద్యార్థి బొప్పన రవి కుమార్ కు అభినందన




**ముదినేపల్లి, ఫిబ్రవరి 8 మనం న్యూస్:** ఏలూరు జిల్లా ముదినేపల్లి మండలంలోని పెదపాలపర్రు ఈఎస్ సీ ఎం జెడ్ పి హెచ్ పాఠశాల 1987 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల స్నేహ సమావేశం ఆదివారం ఆత్మీయ వాతావరణంలో ఘనంగా జరిగింది. సుమారు నాలుగు దశాబ్దాల తర్వాత మళ్లీ ఒకే వేదికపై కలిసిన పూర్వ విద్యార్థులు తమ బాల్య జ్ఞాపకాలను, పాఠశాల రోజులను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. అప్పటి గురువుల బోధనలు, స్నేహ బంధాలు, బడి ప్రాంగణంలో గడిపిన మధుర క్షణాలను గుర్తు చేసుకుని పరస్పరం అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారు తమ జీవితాల్లో పోషించిన పాత్రను స్మరించారు. గ్రామాభివృద్ధి, విద్యాభివృద్ధి, భవిష్యత్ తరాలకు మంచి విద్య అందించాల్సిన అవసరంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టరేట్ పొందిన నాటి సహచర విద్యార్థి , సీనియర్ జర్నలిస్టు బొప్పన రవి కుమార్ కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. రవి కుమార్ దంపతులను ఘనంగా సత్కరించారు. పెదపాలపర్రు స్కూల్ నుండి డాక్టరేట్ పొందిన తొలి వ్యక్తి గా రవి కుమార్ నిలిచారని ఈదర సీతారామయ్య తెలిపారు. ఇది తమ బ్యాచ్ కు ఎంతో గర్వకారణమైన విషయమని నెక్కంటి చౌదరి ప్రస్తుతించారు. కార్యక్రమంలో శ్రీను, రామ్మోహన్, వేణు, లక్ష్మి రాణి, నాగ లక్ష్మి, ఉమ, ఉష, రమ, లక్ష్మి కుమారి, పద్మ, కమల, శ్రీదేవి, సుశీల తదితరులు పాల్గొన్నారు. స్నేహ సమావేశంలో భాగంగా జ్ఞాపికల మార్పిడి, పాత ఫోటోలతో జ్ఞాపకాల తాలూకు అనుభూతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్న పూర్వ విద్యార్థులు ఈ సమావేశాన్ని జీవితంలో మరచిపోలేని అనుభూతిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పూర్వ విద్యార్థుల మధ్య అనుబంధం మరింత బలపడిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సమావేశాలను నిర్వహించాలనే సంకల్పం వ్యక్తం చేశారు.



## ఈ అమ్మడు డ్రెస్‌పై నెటిజన్ల కామెంట్ల జోరు

**పాలకొల్లు, ఫిబ్రవరి 8,మనం ప్రతినిధి** ఈ అమ్మడు డ్రెస్ పై నెటి జన్ల కామెంట్ల జోరు ఊబందుకుంది. ఈమె వస్త్రధారణ చూసిన వారందరూ ఈ అమ్మడు డ్రెస్ తీరు చూస్తుంటే సభ్య సమాజం అసహ్యం చుకునే పరిస్థితి నెలకొందని కొందరు వ్యాఖ్యాని స్తున్నారు. ఈమె వస్త్రధారణ చూసిన వారందరూ సరికొత్త ప్యాషన్ గా భావించి పెంట కుప్పలపై పడువున్న చినిగిపోయిన జీన్ ప్యాంటు లను ధరించాలి ఏమోనని మరికొందరు నేటిజెన్లు వ్యాఖ్యా నించడం గమనార్హం. సీనియర్ నటి సురేఖ వాణి కుమార్తె సుప్రియ ఈ విధంగా వస్త్రధారణ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. సమాజంలో వస్త్రధారణ చేసిన ప్రతి ఒక్కరు భారతీయ సాంప్రదా యం ప్రకా రం కనిపించాలి కాని ఇలాంటి వస్త్రధారణ చేయ డం తగదని మరికొందరు వ్యాఖ్యానించడం గమనార్హం.

# శ్రీ మావుళ్ళమ్మకు స్వర్ణనిధికి బంగారం విరాళం



**భీమవరం, ఫిబ్రవరి 8 (మనం న్యూస్):** భీమవరం పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజల ఇలవేలుపు ఆరాధ్య దైవం శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి నిలువెత్తు స్వర్ణ నిధికి ఆదివారం భీమవరం పట్టణానికి చెందిన చెందిన గోంట్ల వెంకట రామారావు, వెంకట లక్ష్మి సత్యవతి దంపతులు రూ .1,17000 వేల రూపాయల విలువ చేసే 8 గ్రాముల బంగారం విరాళంగా అందచేసారు. ఈ సందర్భంగా వెంకట రామారావు దంపతులకు ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మ శ్రీ మద్దిరాల మల్లికార్జున శర్మ పూజలు ఆశీర్వచనాలు నిర్వహించారు. దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ మావుళ్ళమ్మ అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రం, ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు రామాయణం శ్రీనివాస్, పాపోలు ఏడుకొండలు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులను నిలదీయండి

- మంత్రి రామానాయుడు.



**పాలకొల్లు, ఫిబ్రవరి 8,మనం ప్రతినిధి:** పశ్చిమ గోదావరి జిల్లా యలమంచిలి మండలం బూరుగుపల్లి గ్రామం లో 3.55 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన వైసిపి నాయకులు ఎన్నికల పేరుతో మీ వద్దకు వస్తే గత ఐదేళ్ల పాలనలో ఎటువంటి అభివృద్ధి సంక్షేమాన్ని ఎందుకు పట్టించుకోలేదని నిలదీయాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. యలమంచిలి మండలం బూరుగుపల్లి గ్రామంలో రూ 3.55 కోట్లతో పలు అభివృద్ధి పనులకు కూటమి నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ముందుగా శిరగారపల్లి గ్రామంలో 176 మంది రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో అభివృద్ధి జరిగిందని, నేడు మళ్లీ కూటమి ప్రభుత్వంలో జరుగుతుందన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి సున్నా అన్నారు. గోదావరి ఏటిగట్టు పటిష్ట పనులను 18 కోట్లతో జరుగుతున్నాయని, మరో 23 కోట్లతో కనగాయలంక కాజ్వే వద్ద వంతెన నిర్మాణం చేపట్టబోతున్నట్లు చెప్పారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతోనే 101 కోట్లతో పాలకొల్లు నియోజకవర్గం లో కలుషితలేని గోదావరి జలాలను ఇంటింటికి తాగునీరు అందించేందుకు పెద్ద ఎత్తున పనులు చేపడుతున్నట్లు చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్న అభివృద్ధి సంక్షేమానికి ఎటువంటి లోటు లేకుండా చంద్రబాబు పరుగులు పెట్టేస్తున్నారని, అటువంటి మంచి ప్రభుత్వాన్ని ప్రజలంతా ఆశీర్వదించాలని మంత్రి రామానాయుడు కోరారు. గత వైసీపీ ప్రభుత్వంలో దుర్మార్గమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జగన్ తీసుకువస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు రద్దు చేశారని ఇది నిజమైన రైతు ప్రభుత్వానికి నిదర్శనమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు, ఎంపీపీ ధనలక్ష్మి, నీటి సంఘాల డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు పిన్మచ్ప రామభద్ర రాజు, సొసైటీ అధ్యక్షులు బోనం శ్రీరామకృష్ణ, రుద్రరాజు సత్యనారాయణ రాజు, చిలుకూరి బాలాజీ, డేగల సత్యనారాయణ, చేగొండి రవిశంకర్, బోనం నాని, మామిడి చెట్టు పెద్దిరాజు, కడలి గోపి, కొడవటి వరబాబు తదితరులు పాల్గొన్నారు.

# పండగలా దిగివచ్చాడు

## సిరాజ్ అంకితభావానికి హ్యాట్సాఫ్!



హైదరాబాద్‌లోని పోలీస్ అకాడమీలో క్రికెట్ సాధన చేస్తున్నాడు మహ్మద్ సిరాజ్ . అప్పుడే అతడికి ఒక ఫోన్ కాల్ వచ్చింది. అది చేసింది టీమ్ ఇండియా మేనేజ్‌మెంట్. ప్రపంచకప్ ఆడాల్సిన హర్షిత్ రాణా గాయపడ్డాడని, తన స్థానంలో జట్టులోకి రావాలన్నది కాల్ సారాంశం. కొన్ని గంటల్లోనే ముంబయి విమానం ఎక్కేశాడు సిరాజ్. కట్ చేస్తే తర్వాతి రోజు రాత్రి టీ20 ప్రపంచకప్‌లో భాగంగా యూఎస్ఏతో భారత్ ఆడిన తొలి మ్యాచ్‌లో అతడు బరిలోకి దిగడమే కాదు.. 3 వికెట్లతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మహ్మద్ సిరాజ్ టీ20 ప్రపంచకప్‌లో ఆడడం అన్నది ఎవ్వరూ ఊహించని విషయం. ఏడాదిన్నరకు పైగా టీ20 జట్టులోనే లేడు. చాలా కాలంగా జట్టు ఎంపికకు అతడిని పరిగణనలోకే తీసుకోవట్లేదు సెలక్టర్లు. టీమ్ ఇండియా తరఫున 45 టెస్టులు, 50 వన్డేలు ఆడి ప్రధాన బౌలర్లలో ఒకడిగా ఎదిగిన సిరాజ్‌కు టీ20ల్లో మాత్రం పేలవ రికార్డు ఉంది. ప్రపంచకప్‌నకు ముందు అతను 16 టీ20లు ఆడి 32.28 సగటుతో 14 వికెట్లు మాత్రమే తీశాడు. టీ 20ల్లో పెద్దగా వికెట్లు తీయకపోగా.. ధారాళంగా పరుగులిచ్చేస్తాడన్న ముద్ర పడిపోయింది అతడిపై. దీంతో అతడిని 2024 జులైలో శ్రీలంక పర్యటన తర్వాత టీ20 జట్టులోకే ఎంపిక చేయలేదు సెలక్టర్లు. బుమ్రా (జీఙూతీఅ్ దీఎతీష్ట్ర), అర్షదీప్ కాకుండా హర్షిత్ రాణా, ప్రసిద్ధ్ కష్ణలకే ప్రాధాన్యం దక్కుతోంది. కానీ ప్రసిద్ధ్ చివరగా ఆడిన సిరీస్‌ల్లో పేలవ ప్రదర్శన చేయడంతో అతడిని పక్కన పెట్టేశారు.

### అనుకోకుండా తుది జట్టులోకి..

అయితే హర్షిత్ రాణా టోర్నీ ఆరంభానికి ఒక్క రోజు ముందు గాయపడడంతో అనూహ్యంగా సిరాజ్‌కు అవకాశం దక్కింది. కానీ.. ప్రత్యామ్నాయ బౌలర్‌గా ఎంచుకున్న సిరాజ్‌కు తుది జట్టులో చోటు కష్టమనే అనుకున్నారంతా. కానీ ప్రధాన పేసర్ బుమ్రా జ్వరం కారణంగా తొలి మ్యాచ్‌లో అందుబాటులో లేకుండా పోవడంతో అనుకోకుండా సిరాజ్‌కు తుది జట్టులో చోటు దక్కింది. ఈ అవకాశాన్ని పూర్తిగా ఉపయోగించుకుంటూ 3 కీలక వికెట్లతో విజంభించాడు సిరాజ్. 162 పరుగుల లక్ష్యం అంటే టీ20ల్లో పెద్ద కష్టమేమీ కాదు.

అమెరికా టాప్ ఆర్డర్ నిలబడితే ఛేదన సాధ్యమయ్యేదే.

కానీ సిరాజ్ తన తొలి ఓవర్లోనే ప్రమాదకర ఆండ్రీస్ గాస్‌ను పెవిలియన్కు చేర్చాడు. తర్వాత తెలుగు కుర్రాడు సాయితేజను ఔట్ చేశాడు. మిడిలార్డర్లో ధాటిగా ఆడుతున్న శుభమ్ రంజానేకు కూడా చెక్ పెట్టి యుఎస్ఏ ఓటమిలో కీలకపాత్ర పోషించాడు.

# భారత్‌లో తొలిసారిగా.. కిక్ బాక్సింగ్ లీగ్




భారత్‌లో తొలిసారిగా కిక్ బాక్సింగ్ సూపర్ లీగ్(కేఎస్ఎల్) జరగబోతుంది. ఈ మేరకు దిల్లీలో లీగ్ ప్రారంభోత్సవ వేడుకలు జరిగాయి. వాకో ఇండియా నేషనల్ ఛాంపియన్‌షిప్ పోటీలు జరుగుతున్న వేళ కేఎస్ఎల్‌ను ప్రారంభించారు. భారత్‌లో కిక్ బాక్సింగ్‌ను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ లీగ్‌ను తీసుకొచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. ''నిర్మాణాత్మక పోటీలు, అథ్లెట్లకు కాంట్రాక్టులు, ప్రతిభకు ప్రోత్సాహకాలు, మారుమూల క్రీడాకారులకు మంచి అవకాశాలు కల్పిస్తూ భారత్‌లో కిక్‌బాక్సింగ్‌కు గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా కేఎస్ఎల్‌ను ప్రారంభించాం. సీజన్ 1లో ఎనిమిది ఫ్రాంఛైజీ జట్లు ఉంటాయి. ఒక్కో జట్టులో 34 మంది ఫైటర్లుంటారు. ఈ లీగ్‌లో మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. క్రీడాకారుల్లో 60 శాతం పురుషులు, 40 శాతం మహిళలుంటారు. 20 శాతం అంతర్జాతీయ అథ్లెట్లు పాల్గొనే అవకాశం ఉంది. ఈ లీగ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారికి రూ. కోటి నగదు బహుమతి ఉంటుంది''అని నిర్వాహకులు తెలిపారు. కేఎస్ఎల్ సహ-వ్యవస్థాపకుడు అజయ్ అడ్లఖ మాట్లాడుతూ.. ఈ లీగ్‌ను ఎంతో పటిష్ఠంగా, పారదర్శకంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. దీని ద్వారా అథ్లెట్స్‌కు, జట్లకు, భాగస్వాములకు లాభం చేకూరుతుందన్నారు. కేఎస్ఎల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పలువురు ప్రభుత్వ ప్రతినిధులు, జాతీయ క్రీడాశాఖ అధికారులు, క్రీడాకారులు, కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ఇమాన్వికి బంపరాఫర్



ముందు చిన్న సినిమాలతో మొదలై.. కాలం కలిసి రావడంతో పెద్ద సినిమాలలో నటించేసి, స్టార్‌హీరోలతో జతకట్టి.. ఎట్టకేలకు తామూ స్టార్ హీరోయిన్లమే అనిపించుకోవడానికి హీరోయిన్లు పడే కష్టం అంతాఇంతా కాదు. కానీ.. మన ఇన్స్టా స్టార్ ఇమాన్వీ ఇస్మాయిల్ మాత్రం ఇవేమీ చేయకుండానే.. తొలి సినిమాకే ఏకంగా పానిండియా సూపర్‌స్టార్ ప్రభాస్కే హీరోయిన్ అయి కూర్చుంది. 'ఫౌజీ' సినిమాలో కథానాయికగా దర్శకుడు హను రాఘవపూడి ఈ మద్దుగుమ్మను ఎంపిక చేయగానే.. 'తంతే బూరెల గంపలో పడటం అంటే ఇదే' అంటూ పలువురు అభిప్రాయాలు వెలిబుచ్చారు. నిజానికి కూడా ఆమె అదృష్టం మామూలుగా లేదు. ఎందుకంటే 'ఫౌజీ' నిర్మాణంలో ఉండగానే మరో భారీ అవకాశం ఈ అందాలభామను వరించినట్టు తెలిసింది. వివరాల్లోకెళ్తే.. పవన్కల్యాణ్ కథానాయకుడిగా సురేందర్‌రెడ్డి దర్శకత్వంలో ఓ సినిమా రూపొందనున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో కథానాయికగా ఇమాన్వీ అయితే బావుంటుందనే అభిప్రాయాన్ని పవన్తో సురేందర్‌రెడ్డి వ్యక్తం చేశారట. పవన్ కూడా ఈ విషయంపై సానుకూలంగా స్పందించారట. ఈ విషయంలో తాను పట్టించుకోనని, పాత్రకు ఎవరు సూట్ అయితే.. వారినే ఎంపిక చేయమని పవన్ ఖరాకండీగా చెప్పారట. దాంతో ఇమాన్వీ ఎంపిక దాదాపు ఖరారైందని తెలిసింది.

# 'పెద్ది' నెక్స్ట్ సాంగ్ డేట్ ఫిక్స్



మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా హీరోయిన్ జాన్వీ కపూర్ కలయికలో దర్శకుడు బుచ్చిబాబు సానా కలయికలో చేస్తున్న అవైటెడ్ సినిమానే పెద్ది. మంచి హైప్ ని సెట్ చేసుకుంటూ వస్తున్న ఈ సినిమా నుంచి ఆస్కార్ విన్నర్ ఏ ఆర్ రెహమాన్ ఇచ్చిన ఫస్ట్ సింగిల్ చికిరి చికిరి ఏకంగా 200మిలియన్ కి పైగా వ్యూస్ అందుకుంది. ఇక నెక్స్ట్ సాంగ్ ఎప్పుడా అని ఎదురు చూస్తున్న ఫ్యాన్స్ కి లేటెస్ట్ బజ్ ఇప్పుడు వినిపిస్తోంది. దీని ప్రకారం మేకర్స్ ఈ ఫిబ్రవరి 14 ప్రేమికుల దినోత్సవం కానుకగా విడుదల చేస్తున్నట్టు తెలుస్తోంది. మరి దీనిపై అధికారిక క్లారిటీ బయటకి రావాల్సి ఉంది. అలాగే ఈ సాంగ్ పక్కా మాస్ నెంబర్ అన్నట్టు కూడా సమాచారం. ఇక ఈ సినిమాలో జగపతి బాబు, శివ రాజ్ కుమార్ అలాగే మిర్జాపూర్ ఫేమ్ దివ్యేందు శర్మ తదితరులు సాలిడ్ పాత్రల్లో నటిస్తున్నారు. అలాగే వృద్ధి సినిమాస్ వారు నిర్మాణం వహిస్తున్న ఈ సినిమా పాన్ ఇండియా లెవెల్లో ఈ ఏప్రిల్ 30న గ్రాండ్ గా రిలీజ్ కి రాబోతుంది.

### అక్కినేని ఫ్యాన్స్‌కి సర్‌ప్రైజ్ అప్డేట్..

# సోగ్గాళ్ళు మళ్లీ వస్తున్నారు డేట్ మార్క్ చేసుకోండి!



ఇటీవల కాలంలో మన తెలుగు ఆడియెన్స్‌లో సూపర్ హిట్ అయ్యిన ఫ్యామిలీ ఎంటర్టైనర్ చిత్రాల్లో అక్కినేని నాగార్జునతో దర్శకుడు కళ్యాణ్ కృష్ణ తెరకెక్కించిన చిత్రం సోగ్గాడే చిన్ని నాయన కూడా ఒకటి. కింగ్ నాగార్జునని మళ్లీ ఫామ్ లోకి తీసుకొచ్చిన ఈ సినిమాకి సీక్వెల్ కూడా ఉంది. ఇక ఈ సీక్వెల్ తర్వాత మరో సినిమా కూడా వుంటుంది అని కన్ఫర్మ్ చేశారు కానీ దీనిపై అప్పుడు నుంచి ఎలాంటి అప్డేట్ రాలేదు. కానీ అక్కినేని ఫ్యాన్స్ కి అన్నపూర్ణ స్టూడియోస్ నుంచి ఒక స్ప్రజ్ అప్డేట్ ఇప్పుడు వచ్చేసింది. సోగ్గాళ్ళు మళ్లీ వస్తున్నారు అంటూ నెక్స్ట్ పార్ట్ పై స్ప్రజ్ అప్డేట్ ని వారు అందించారు. వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో జనవరి 15న సందడి చేసేందుకు వస్తున్నట్టు ఖరారు చేసేసారు. ఇది మాత్రం అక్కినేని ఫ్యాన్స్ కి ఒక స్ప్రజ్ చేసే గుడ్ న్యూస్ అని చెప్పాలి. ఈ ఫ్రాంచైజ్ కి మంచి ఆదరణ ఫ్యామిలీ ఆడియెన్స్ లో ఉంది. ఇక నెక్స్ట్ రానున్న సినిమా ఎలాంటి హిట్ అవుతుందో చూడాలి.



# నన్ను నేను అంగీకరించడానికే ఎంతో సమయం

చిత్ర పరిశ్రమలోకి వచ్చిన కొంతకాలం వరకూ కూడా తనలో ఆత్మవిశ్వాసం చాలా తక్కువగా ఉండేదని, ఆ తర్వాతే అది పెరిగిందని చెబుతోంది మృణాల్ ఠాకూర్. ఆమె, సిద్ధాంత్ చతుర్వేది జంటగా నటించిన చిత్రం 'దో దివానే సెహర్ మే'. రవి ఉద్యవార్ తెరకెక్కించిన ఈ చిత్రం ఈ నెల 20న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న మృణాల్ మాట్లాడుతూ.. ''చిన్నప్పటి నుంచే నాకు కొంచెం ఆత్మవిశ్వాసం తక్కువగా ఉండేది. చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టిన తర్వాత కూడా అంటే.. ఇటీవలే విడుదలైన నా సినిమా 'సన్ ఆఫ్ సర్దార్ 2' వరకు కూడా నేను అలానే భావించేదాన్ని. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారింది. నన్ను నేను అంగీకరించడానికి, అందంగా ఉన్నానని తెలుసుకోవడానికి నాకు ఇంత సమయం పట్టిందా అనిపిస్తుంద''ని అంది.



# ఫ్యాన్స్ ప్రేమ కొన్ని సార్లు ఇబ్బందిగా మారుతుంది

## యాక్షన్ కింగ్ అర్జున్ ఆసక్తికర వ్యాఖ్యలు

సినీ నటులకు ఉండే అభిమానుల ప్రేమ, అభిమానంతో చేసే పనులు ఎంత ప్రత్యేకమో తెలిసిందే. కొందరు తమ అభిమాన హీరోల కోసం గుడులు కడితే, మరికొందరు అన్నదానాలు, రక్తదానాలు చేస్తూ తమ అభిమానం చాటుకుంటుంటారు. అయితే అదే అభిమానం కొన్ని సందర్భాల్లో మితిమీరితే సెలబ్రిటీలకు ఇబ్బందులు కూడా కలుగుతాయని యాక్షన్ కింగ్ అర్జున్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు.తనకు ఎదురైన ఓ సంఘటనను గుర్తుచేసుకుంటూ అర్జున్ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. గతంలో నెల్లూరులో ఒకసారి హోటల్ నుంచి కారులోకి వెళ్లే సమయంలో భారీ సంఖ్యలో అభిమానులు గుమిగూడారని తెలిపారు. తనతో సెక్యూరిటీ ఉన్నప్పటికీ, అభిమానులు ఉత్సాహంలో వారిని పక్కకు తోసేసి తన దగ్గరకు వచ్చారని చెప్పారు. ఆ తొందరలో తాను చాలా కష్టపడి కారులోకి ఎక్కి వెళ్లిపోయానని, తాను వెళ్లిన తర్వాతే సెక్యూరిటీ సిబ్బంది అక్కడికి చేరుకున్నారని వివరించారు. అభిమానులు ప్రేమతోనే వస్తారని తెలుసు కానీ, ఆ ప్రేమ కొన్ని సార్లు ఇబ్బంది కలిగిస్తుందని అర్జున్ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం అర్జున్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సీతా పయనం సినిమా ప్రమోషన్స్లో ఆయన బిజీగా ఉన్నారు. ఈ సందర్భంగా పలు వ్యక్తిగత విషయాలు కూడా పంచుకుంటున్నారు. అదే ఇంటర్వ్యూలో తనకు ఆంజనేయ స్వామిపై ఎంతో భక్తి ఉందని, అందుకే ఒక భారీ ఏకశిలా విగ్రహాన్ని ప్రతిష్ఠించానని తెలిపారు. ఆ విగ్రహం 32 అడుగుల ఎత్తుతో, సుమారు 180 టన్నుల బరువుతో కూర్చున్న భంగిమలో ఉంటుందని చెప్పారు.ఈ ఆలయ నిర్మాణం 2006-2007 ప్రాంతంలో ప్రారంభమై పూర్తి కావడానికి దాదాపు 17 సంవత్సరాలు పట్టిందని అర్జున్ వెల్లడించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఏకశిలా విగ్రహాల్లో ఒకటిగా ఈ విగ్రహాన్ని పేర్కొంటారని కూడా చెప్పారు. సినీ జీవితంతో పాటు భక్తి, ఆధ్యాత్మికతకు కూడా ప్రాధాన్యం ఇస్తూ అర్జున్ తన ప్రత్యేకతను మరోసారి చాటుకున్నారు.

# ఎన్నికల నిర్వహణకు పటిష్ట బందోబస్తు

- 1250 మంది పోలీస్ సిబ్బంది విధులు
- ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



సూర్యాపేట, ఫిబ్రవరి 8 (మనం ప్రతినిధి): ఈనెల 11వ తేదీన సూర్యాపేట జిల్లాలో సూర్యాపేట, తిరుమలగిరి, కోదాడ, హుజూర్నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీలకు జరగనున్న రెండవ సాధారణ మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు తీసుకుందని ఎన్నికలను ఇతర శాఖల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తాం అని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఆదివారం ఒక ప్రకటనలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పటిష్టమైన పోలీసు నిఘా ఉన్నది అన్నారు, ప్రలోభాల ను నిర్మూలించి ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా కృషి చేస్తున్నాము అన్నారు. దీనికోసం ప్రత్యేక నిఘా బృందాలు పని చేస్తున్నాయని తెలిపినారు. అదనపు ఎస్పీలు, డిస్పీల ఆధ్వర్యంలో ప్రత్యేక స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది అప్రమత్తంగా పని చేస్తున్నారు అన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలని కోరారు. ఐదు మున్సిపాలిటీ కేంద్రాలలో 1250 మంది పోలీస్ సిబ్బందితో రక్షణ బందోబస్తు నిర్వహణకు ప్రణాళిక చేయడం జరిగింది అన్నారు. ఐదు మున్సిపాలిటీ కేంద్రాలలో 141 వార్డులకు గానూ 372 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరుగుతుండగా 115 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగింది అన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా మున్సిపాలిటీ కేంద్రాలలో సమస్యాత్మక ప్రాంతాలలో పోలీసు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని ఎన్నికల నియమావళి పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ప్రతి మున్సిపాలిటీ పరిధికి అదనపు ఎస్పీ, డి.ఎస్.పి స్థాయి అధికారి స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారిగా ఉంటారు, అలాగే ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్ విధులు నిర్వర్తిస్తుంది అని పేర్కొన్నారు.

**కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ఎలక్షన్ సెల్ ద్వారా పర్యవేక్షణ**

ఐదు మున్సిపాలిటీ కేంద్రాలలో జరగనున్న ఎన్నికలను జిల్లా ఎలక్షన్ సెల్ ద్వారా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయడం జరుగుతుంది బందోబస్తు నిర్వహణ మొదలుకుని ఎన్నికల సామాగ్రికి భద్రత కల్పించే వరకు ప్రతి అంశాన్ని ప్రణాళికబద్ధంగా పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు. అలాగే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సీసీ కెమెరాలను జిల్లా పోలీస్ కార్యాలయం నందు గల సెంట్రల్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుండి నిత్యం పర్యవేక్షణ చేయడం జరుగుతుంది. ఎన్నికల ప్రక్రియ పూర్తి సిసి కెమెరాల నిఘాలో ఉన్నది.

**ప్రచార సమయం దాటితే ప్రచారం చేయొద్దు**

9వ తేది సోమవారం సా.5 గంటలకు ఎన్నికల ప్రచార సమయం ముగిస్తుంది ఎన్నికల ప్రచార సమయం ముగిశాక అభ్యర్థులు ఎవరు కూడా ప్రచారం నిర్వహించకూడదని కోరారు, నిబంధనలు ఉల్లంఘించి ప్రచారం నిర్వహిస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కేసులు నమోదైతే అభ్యర్థిత్వం కోల్పోతారని తెలిపారు. సోమవారం సా.5 గంటల తర్వాత నుండి ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు సైలెన్స్ డే గా పరిగణించడం జరుగుతుందని ఈ సమయంలో ఓటర్లు గాని వారు స్థానికేతరులు కాలనీలు వార్డులో సంచరించరాదని ఉండకూడదని హెచ్చరించారు. ఓటర్ల మనసు గెలిచి ఎన్నికల బరిలో గెలవాలి అన్నారు అంతేకానీ ఉచితాలు, బహుమతులు, డబ్బు మద్యం లాంటి వాడితో ఓటర్లను ప్రలోభాలకు గురిచెయొద్దు అలాంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

**స్వాధీనం బైండోవర్**

అసలు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తులను గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడ్డ వారిని గుర్తించి 311 కేసుల్లో 450 మందిని ముందస్తుగా బైండోవర్ చేయడం జరిగిందని, గత స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో 1488 మందిని బైండోవర్ చేశాము ఇవి కొనసాగుతాయి అని తెలిపారు. ఎవరు కూడా బైండోవర్ నిబంధన ఉల్లంగించారాదు, బైండోవర్ అంటే సత్ప్రవర్తన కోసం ఇచ్చే హామీ పత్రమని తెలిపారు నిబంధనలు ఉల్లంఘిస్తే అలాంటి వారిని హామీ పూచికత్తు నగదును రూ.5 లక్షల వరకు జరిమనగా వేయడం జరుగుతుందని అని హెచ్చరించారు. లైసెన్స్ కలిగిన 71 ఆయుధాలను తాత్కాలికంగా స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. 47 కేసుల్లో రూ.2.80 లక్షల విలువైన 496 లీటర్ల మద్యం సీజ్ చేశాం అన్నారు.

**ఎన్నికల సామాగ్రికి రక్షణ**

ఎన్నికల సంఘం సూచించిన నియమ నిబంధన ప్రకారం ఐదు మున్సిపాలిటీ పరిధిలోని ఎన్నికల సామాగ్రికి పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని ఆయుధ పోలీసుల పహారాలో స్ట్రాంగ్ రూములు ఏర్పాటు చేసి రక్షణ కల్పిస్తున్నామని తెలిపారు. అలాగే ఎన్నికల సామాగ్రి తరలింపులో ఎన్నికల నిర్వహణ అధికారులతో పాటు రూట్ మొబైల్ సిబ్బంది భద్రతగా ఉంటాయని వెల్లడించారు.

**పోలీసు విధుల బందోబస్తు**

ఐదు మున్సిపాలిటీ కేంద్రాల్లో 1250 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహించడం జరుగుతుంది. అదనపు ఎస్పీలు - 2, డీఎస్పీ లు - 4, ఇన్స్పెక్టర్ లు - 12, సబ్ ఇన్స్పెక్టర్ లు - 50, ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ - 265, కానిస్టేబుల్స్ - 760, హోంగార్డు - 152, మహిళా సిబ్బంది - 90, స్పెషల్ పార్టీ టీమ్స్, బాంబ్ స్క్వాడ్ టీమ్స్, స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ - 5, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ - 5, ప్రతి మున్సిపాలిటీకి 3 ఫ్లయింగ్ స్క్వాడ్ చొప్పున 15 ఫ్లైయింగ్ స్క్వాడ్ విధులను నిర్వర్తించడం జరుగుతుంది. ప్రతి మున్సిపాలిటీకి 2 చొప్పున స్టాటిస్టికల్ సర్వే లైన్స్ టీమ్స్ ఉంటాయి. ప్రతి మున్సిపాలిటీకి ఒక మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీం ఉంటుందని ప్రకటనలో తెలియజేశారు.

## విక్రంరెడ్డి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



తుంగతుర్తి, ఫిబ్రవరి 7,(మనం న్యూస్): మండల పరిధిలోని వెంపటి గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన ప్రజా నాయకుని సేవలను చిరస్మరణీయంగా నిలిపేందుకు దాయం విక్రమ్ రెడ్డి విగ్రహ ఏర్పాటుకు పార్టీలకతీతంగా యావత్ గ్రామ ప్రజలు శుభారంభం చేశారు. ఆదివారం మండల పరిధిలోని వెంబటి గ్రామంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయ సమీపంలో దాయం విక్రమ్ రెడ్డి విగ్రహం ఏర్పాటు చేయనున్న స్థలంలో సంప్రదాయబద్ధంగా ముగ్గు పోసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, గ్రామ సంక్షేమమే లక్ష్యంగా జీవితాంతం సేవలందించిన గొప్ప ప్రజానాయకుడు విక్రమ్ రెడ్డి అని కొనియాడారు. గ్రామానికి విక్రం రెడ్డి చేసిన పరిపాలన నేటి తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని ప్రజా ఉద్యమాలు, కార్మిక-రైతు హక్కుల కోసం నిరంతరం పోరాడిన నాయకుని సేవలను స్మరించుకుంటూ విగ్రహం ఏర్పాటు చేయడం గర్వకారణమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య, ఉప సర్పంచ్ దాసరి మంజుల రామచంద్రు, విక్రమ్ రెడ్డి సతీమణి మాజీ ఎంపిటిసి దాయం సుజాత, కూతురు దాయం ఝాన్సీ రాజీ రెడ్డి, గ్రామ వార్డు సభ్యులు,మాజీ ఎంపీటీసీ గుండగాని వీరస్వామి,మాజీ సర్పంచ్ కొండగడుపుల నాగయ్య,మాజీ ఉప సర్పంచ్ భాష బోయిన వెంకన్న, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మాదర బోయిన రవి, తప్పట్ల శంకర్,బిఆర్ఎస్ పార్టీ మహిళా కమిటీ మండల అధ్యక్షురాలు తునికి లక్ష్మి, గాజుల యాదగిరి,దాయం సోమిరెడ్డి, సంజీవరెడ్డి, మూల సుధాకర్ రెడ్డి,పులిగుజ్జ యాకయ్య, సగ్గం నరసయ్య, గుండగాని అంజయ్య,కొండగడుపుల ముత్తయ్య, తప్పట్ల ముత్తయ్య, కొండగడుపుల వీరస్వామి, పుల్లూరు వీరస్వామి,గుండగాని నరసయ్య, తునికి శ్రీను, వివిధ పార్టీల నాయకులు, విక్రమ్ రెడ్డి అభిమానులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చీదెళ్ల జాతర హుండీ లెక్కింపు

- రెండు లక్షల 80 వేల 380 రూపాయల ఆదాయం
- జాతర విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు
- సర్పంచ్ వరికల్లు పద్మ శ్రీనివాస్
- ఆలయ కమిటీ చైర్మన్ రణబోతు శ్రీనివాసరెడ్డి



పెన్ పహాడ్, ఫిబ్రవరి 8 (మనం న్యూస్): మండలంలోని చీదెళ్ల గ్రామంలో ఈనెల 1వ తారీకు నుండి ఏడవ తారీఖు వరకు నిర్వహించిన శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర సందర్భంగా భక్తులు అందించిన హుండీ కానుకలను ఆదివారం స్థానిక సర్పంచ్ వరికల్లు పద్మ శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ రణబోతు శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ కీర్తి యలమంచయ్య,ఆలయ కమిటీ ఆధ్వర్యంలో లెక్కించారు జాతర పరిధిలోని చీదెళ్ల, తంగెళ్లగూడెం, చెట్ల ముకుందాపురం, రామన్నగూడెం, చిన్న సీతారాం తండా గ్రామాల్లో నిర్వహించిన ఉత్సవ విగ్రహాల ఊరేగింపులో భక్తులు అందించిన కానుకలు, హుండీ కానుకలు మొత్తం రెండు లక్షల 80వేల 380 రూపాయలు ఆదాయం సమకూరిందని తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుండీ ఆదాయం ద్వారా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు వారం రోజులపాటు నిర్వహించిన శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతరను విజయవంతం చేసిన ఆలయ కమిటీ పాలకవర్గానికి, వివిధ పార్టీల నాయకులకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, వివిధ గ్రామాల నుండి విచ్చేసిన భక్తులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు యడ్ల వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ దేవవరం ప్రభాకర్ రెడ్డి,రణబోతు మధుసూదన్ రెడ్డి,మర్రిపల్లె సీతారాములు,గొట్టిపర్తి గోపయ్య, కమిటీ సభ్యులు, వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు, దేవుడమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గాదరి



తుంగతుర్తి, ఫిబ్రవరి 7,(మనం న్యూస్): మండల పరిధిలోని వెంపటి గ్రామ సర్పంచ్ తపట్ల ఎల్లయ్య మనుమడి వైష్ణవ్ పుట్టినరోజు వేడుకలకు తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావుతో కలిసి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ...పిల్లల జీవితాల్లో కొన్ని రోజులు మరుపురానివిగా నిలిచిపోతాయని, అటువంటి ప్రత్యేక సందర్భాలను ఈ విధంగా కుటుంబ సభ్యులు, ఆత్మీయుల సమక్షంలో జరుపుకోవడం భవిష్యత్తులో మధుర జ్ఞాపకాలుగా మిగులుతాయని అన్నారు. పుట్టినరోజు వేడుకలను అర్థవంతంగా నిర్వహించిన తాతయ్య నానమ్మ, తల్లిదండ్రులను ఆయన అభినందించారు. ఈ వేడుకల్లో మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, తునికి సాయిలు గౌడ్, మాజీ ఎంపీటీసీ గుండగాని వీరస్వామి, మాజీ సర్పంచ్ కొండగడుపుల నాగయ్య, మల్లెపాక రాములు,గోపగాని రమేష్ , రచ్చ నవీన్, రాజుగల్ల అశ్విన్, తడక మల్ల రవికుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపేటలో జయమ్మ... సంగారెడ్డిలో నిర్మలమ్మ

- కాంగ్రెస్ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్న తల్లీ కూతుళ్ళు
- 8 కోట్ల తో ఒక్కో వార్డులో అభివృద్ధి, పేదలకు ఇంటి స్థలాల హామీ తో ప్రచారం లో దూసుకుపోతున్న కాంగ్రెస్



సంగారెడ్డి, ఫిబ్రవరి 8 మనంప్రతినిధి: సంగారెడ్డిలో శనివారం జరిగిన ప్రజలతో జగ్గారెడ్డి ముఖాముఖి సభ వియవంతం కావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ పెరిగింది. ఆదివారం ప్రచారాన్ని మరింత ముమ్మరం చేశారు. సదాశివపేట లో జయా చైతన్య రెడ్డి, సంగారెడ్డి లో నిర్మలా జగ్గారెడ్డి ఇంటిటి ప్రచారం లో పాల్గొన్నారు. టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థుల తరపున పట్టణం లో ని 11,31,32,33,6 వ వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే ప్రతీ వార్డులో 8 కోట్ల రూపాయల తో అభివృద్ధి చేయడం తో పాటు వార్డులో ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలాలు ఇప్పిస్తామన్నారు. మీ మనస్సు మాట వినండి, కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటేయాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. మరో పక్క సదాశివపేట మున్సిపాలిటీ లో జయా చైతన్య రెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు.17,18,4,8 వార్డులతో పాటు పలు వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జయారెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాట మీద నిలబడే వ్యక్తి జగ్గారెడ్డి అని, ఆయన మాట ఇస్తే చేసి తీరుతారని అన్నారు. సదాశివపేట లో సర్టిఫికెట్లు ఉన్న 5500 మందికి తో పాటు ఇల్లు లేని ప్రతీ పేదలకు ఇంటి స్థలాలు జగ్గారెడ్డి ఇచ్చి తీరుతారాన్నరు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే ప్రతీ వార్డులో 8 కోట్ల రూపాయల తో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో ఆయా వార్డుల అభ్యర్థులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రామ్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు మద్యం దుకాణాలు మూసి ఉంచాలి



- జిల్లా కలెక్టర్ హైమావతి

గజ్వేల్ ఫిబ్రవరి 8 న్యూస్ : రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల పోలింగ్ మరియు కౌంటింగ్ సందర్భంగా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు జిల్లాలో ఎన్నికలు జరగనున్న హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాల, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీల పరిధిలో తేదీ 9 ఫిబ్రవరి 2026 సాయంత్రం 5:00 గంటల నుండి తేదీ 11 ఫిబ్రవరి 2026 రోజు పోలింగ్ ప్రక్రియ మూసే వరకు మరియు ఓట్ల లెక్కింపు తేదీ 13 ఫిబ్రవరి 2026 రోజు ఉదయం 8:00 గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి అయ్యేవరకు జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాల, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీల పరిధిలో డ్రైడేగ ప్రకటించడం జరిగిందని, మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ మరియు కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేందుకు ఆ సమయంలో ఆయా మున్సిపాలిటీల పరిధిలో గల మద్యం దుకాణాలు, అ4 రిటైల్ షాప్స్, 2ఆ బార్స్, కల్లు దుఖానాలు అన్ని మూసి ఉంచాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఒక ప్రకటనలో ఆదేశించారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై తీవ్రమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆ ప్రకటనలో తెలిపారు.



## వార్డు అభివృద్ధి బావుసింగ్ దంపతుల వల్లే సాధ్యం

- సేవా దృక్పథం అలవర్చుకున్న నేపథ్యం
- సమస్యల పరిష్కారానికై వార్డు ప్రజలకు అండ
- ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి

సూర్యాపేట, ఫిబ్రవరి 08 (మనం ప్రతినిధి): పట్టణంతోపాటు వార్డు అభివృద్ధి చెందాలంటే సంధ్య బావు సింగ్ ఓటు వేసి గెలిపించాలని మాజీమంత్రి స్థానిక శాసనసభ్యు లు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం 46వ వార్డు బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి సంధ్యా భావు సింగ్ గెలిపించాలని కోరుతూ ప్రచార నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ... వార్డులో సుపరిచితుడుగా సాంస్కృతిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ వార్డు ప్రజల మధ్యనే నిత్యం ఉన్న అభ్యర్థి సంధ్యా ని పోయాడారు. పదవి ఉన్నా లేకున్నా ప్రజల మధ్యనే నిత్యం మెలుగుతూ వార్డు సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తి అని అలాంటి వ్యక్తినీ వార్డు ప్రజలు గెలిపించుకుంటే అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. మద్యం తాయిలాలు ఆశ చూపి ఓటు వేసేందుకు ప్రజలు సిద్ధంగా లేరని అన్నారు. గెలిచి మొఖం చూపించని నాయకులు మళ్లీ ఓట్లు అడుగుతానికి వస్తున్నారని అతి అభ్యర్థుల పట్ల వార్డు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మనం వేసే ఓటు దశ దిశను మార్చే విధంగా ఉండాలని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే గులాబీ అభ్యర్థి సంధ్య బావు సింగ్ గెలిపించి మున్సిపల్ కౌన్సిల్ కి పంపాలని కోరారు.

## మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం

- అధికారులు, సిబ్బందికి శిక్షణ పూర్తి
- పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్
- ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 8(మనం ప్రతినిధి): జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ వెల్లడించారు. ఎన్నికలకు సంబంధించి అధికారులు, సిబ్బంది నియామకం, శిక్షణ పూర్తి చేశామని తెలిపారు.

మున్సిపల్ ఎన్నికల కోడ్ విడుదల అయిన వెంటనే ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పక్కా ప్రణాళిక ప్రకారం..అధికారులు సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందించి, పూర్తి చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పక్కాగా చేసేలా ప్లాన్ రూపొందించారు. సిరిసిల్ల, వేములవాడ లోని సినారె కళామందిరాల్లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ అండ్ కౌంటింగ్ కేంద్రాల్లో ఎస్పీ మహేష్ బి గీతే తో కలిసి పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. సిరిసిల్ల, వేములవాడలోని స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్ చెక్ పోస్టులను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పలుమార్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు.

**పీపీటీ ద్వారా శిక్షణ...**

ఎన్నికల సంఘం నిబంధన ప్రకారం ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇప్పటికే శిక్షణ ఇచ్చారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అలాగే సర్వీస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించారు. సిరిసిల్ల, వేములవాడలోని మున్సిపల్ కార్యాలయాల్లో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి.. కావలసిన ఫారాలను అందుబాటులో ఉంచి ఓటు హక్కు వినియోగించుకునేలా సౌకర్యాలు కల్పించారు. ఇప్పటికే అన్ని పోలింగ్ కేంద్రాలను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పరిశీలించి.. దివ్యాంగులకు ర్యాంపు, అధికారులు, సిబ్బందికి కనీస వసతులు కల్పించేలా ఆదేశాలు ఇచ్చారు.

**67 వార్డులు.. లక్ష 20వేలకుపైగా ఓటర్లు**

జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు ఉన్నాయి. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో మొత్తం 39 వార్డులు, వేములవాడ మున్సిపల్ పరిధిలో 28 వార్డులు ఉన్నాయి. మొత్తం కలిసి 67 వార్డులు ఉన్నాయి. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 117, వేములవాడ మున్సిపల్ పరిధిలో 58 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. రెండు మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 283 (సిరిసిల్ల 170, వేములవాడ 113) మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 39,942 మంది పురుషులు, 42,011 మంది మహిళా ఓటర్లు, 06 ఇతర ఓటర్లు ఉన్నారు. మొత్తం ఓటర్లు 81,959 మంది ఉన్నారు. అలాగే వేములవాడ మున్సిపల్ పరిధిలో 19,580 మంది పురుషులు, 21,279 మంది మహిళా ఓటర్లు, 18 ఇతర ఓటర్లు ఉన్నారు.మొత్తం ఓటర్లు 40,877 మంది ఉన్నారు. . రెండు మున్సిపాలిటీలో కలిపి 1,22,836 మొత్తం ఓటర్లు ఉన్నారు.

**ఎన్నికల అధికారులు...**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో రిటర్నింగ్ అధికారులు 15, వేములవాడ మున్సిపల్ పరిధిలో రిటర్నింగ్ అధికారులు 12 కలిపి మొత్తం 27 మందికాగా, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 15, వేములవాడ మున్సిపల్ పరిధిలో 12 కలిపి మొత్తం 27 మందిని నియమించారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో కలిపి జోనల్ ఆఫీసర్స్ 21, ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు 4, స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్ లు 12 ఏర్పాటు చేశారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ప్రిసైడింగ్ అధికారులు 140, వేములవాడ మున్సిపల్ పరిధిలో ప్రిసైడింగ్ అధికారులను 70 మందిని నియమించారు. రెండు మున్సిపాలిటీలలో కలిపి ఏపీఓలు మొత్తం 210 మందిని నియమించారు. ఓపీఓలు మొత్తం 630 మందిని నియామకం చేసారు.

**అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్...**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బంది కలిపి 400, వేములవాడ మున్సిపల్ పరిధిలో పోలీసు అధికారులు, సిబ్బంది కలిపి 300.. మొత్తం 700 మందిని నియమించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశారు.

ఓటరు జాబితాలో పేరు ఉండి ఓటరు గుర్తింపు కార్డు లేకున్నా ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటరు జాబితాలో పేరుండి .. ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) కాకుండా ఈ కింద చూపిన ప్రత్యామ్నాయ ఫొటో ఐడీలలో దేనినైనా ఒకటి పోలింగ్ సిబ్బందికి చూపి తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. ఆధార్, ఉపాధి హామీ జాబ్ కార్డు, బ్యాంకు, తపాలా కార్యాలయం జారీ చేసిన ఫొటోతో కూడిన పాస్ బుక్, కేంద్ర కార్మికశాఖ జారీ చేసిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డు లేదా ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, నేషనల్ పాపులేషన్ రిజిస్టర్(ఎన్ఏఐ) కింద రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సెస్ కమిషనర్ ఇండియా(ఖఐ) జారీ చేసిన స్మార్ట్ కార్డు, భారతీయ పాస్ పోర్ట్, ఫొటోతో కూడిన పెన్షన్ పత్రాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పీఎస్ యూలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డులు, కేంద్ర సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వ శాఖ జారీ చేసిన యూనిక్ డిజేబుల్ గుర్తింపు కార్డు (యూడీఐడీ)లు కలిగి ఉండాలి. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలి. మున్సిపల్ ఎన్నికల్లో అర్హులందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.

# వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్‌లో స్ట్రీట్ కార్నర్ మీటింగ్

- పాల్గొన్న మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్
- భారీగా హాజరైన మహిళలు



**వేములవాడ,ఫిబ్రవరి 8(మనం న్యూస్):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వేములవాడ పట్టణంలోని సుబాష్ నగర్ స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అది శ్రీనివాస్ మాట్లాడుతూ, వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్యల విజయానికి మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారం చేయడానికి ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రచారం నిర్వహించడానికి వచ్చారని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. వేములవాడ మున్సిపల్గా ఏర్పడిన తరువాత ఇది మూడవ మున్సిపల్ ఎన్నిక, మొదటి సారి బీజేపీకి అవకాశం ఇచ్చారు. రెండోవ సారి బిఆర్ఎస్ కి అవకాశం ఇచ్చారు. 10 ఏళ్లలో వేములవాడ అభివృద్ధి వెనక్కి పోయింది. వేములవాడ అభివృద్ధి జరగాలంటే ఈ సారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వలని అన్నారు. ఆర్ఎన్ ప్రారంభించిన ఆగిపోయిన తిప్పాపూర్ బ్రిడ్జి ఇప్పుడు మొదలైందని అన్నారు. తిప్పాపూర్ బస్ స్టేషన్ ఆధునీకరణకు 2 కోట్లు మంజూరు చేశారన్నారు. రాజన్న గుడి కనిపించేలా ఫీట్స్ రోడ్డు నిర్మిస్తున్నామన్నారు. అర్ధరాత్రులు కూడా గుడి అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, 1.60 కోట్లతో రాజన్న గుడి అభివృద్ధి చేస్తున్నామన్నారు. కేసీఆర్ 2018 లో ఏటా 100 కోట్ల చొప్పున రాజన్న గుడికి 600 కోట్లు ఇస్తామన్నారు. ఒక్క రూపాయి అయినా ఇచ్చారా..? అని ప్రశ్నించారు. రాజన్న ఆలయ అభివృద్ధికి కాంగ్రెస్ హయంతో ముఖ్యమంత్రి, మంత్రులు వచ్చి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకున్నామన్నారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్యలను కౌన్సిలర్ గెలిస్తే స్థానిక ఎమ్మెల్యేకు, మంత్రులకు మీ సమస్యలు చెప్పుకుంటారన్నారు. 8వ వార్డులో సాగరం వెంకటస్వామి, 10 వ వార్డులో సిరిగిరి సంగీత, 9 వ వార్డులో నీలం మమత, 28వ చారులో నామాల అన, 22 వ చారు ఇప్పపూల మమత లకు మద్దతుగా మంత్రులు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, 11 వ తేదీన జరిగే మున్సిపల్ ఎన్నికల్లో వేములవాడ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గత 10 సంవత్స రాలుగా అభివృద్ధి జరగలేదని, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వ లేదు. కాంగ్రెస్ పార్టీ ఆర్హులైన అందరికీ రేషన్ కార్డులు పంపిణీ చేసింది. దేశంలో ఎక్కడ లేని విధంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు చాదాపు 10 వేల కోట్ల విలువైన ఉచిత ప్రయాణం మహిళలు చేశారు. ఏడాది కాలంలో 660 ఇందిరమ్మ ఇళ్లు వేములవాడ పట్టణానికి వచ్చాయని అన్నారు. మహిళాసంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని, అధికారంలోకి రాగానే వేములవాడ రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం 10 ఏళ్ల కాలంలో చేయలేనిది రెండేళ్లలో ఎంతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను బారీ మెజారిటీ తో గెలిపించాలని, అధికారంలో ఉన్న పార్టీకి అవకాశాలు ఇస్తేనే మరింత అ భివృద్ధి జరుగుతుందని అన్నారు.

# 12 జరిగే సమ్మెను విజయవంతం చేయాలి



- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి

**ములుగు, ఫిబ్రవరి 8మనం ప్రతినిధి :** లేబర్ కోట్స్ రద్దును కోరుతూ ఈనెల 12న నిర్వహించే సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి మాధవి అన్నారు. ఆదివారం మండలంలోని ఏటూరునాగారం ఎస్ఎల్ఎన్ గార్డెన్లో నిర్వహించిన ములుగు జిల్లా జనరల్ బాడీ సమావేశంలో కాసు మాధవి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను మార్చి వాటి స్థానం లో 4 లేబర్ కొడ్స్ నీ తీసుకు వచ్చి కార్మికుల హక్కు లను హరిస్తుందని, సంగం పెట్టుకునే హక్కు లేకుంట చేస్తుందని, సమ్మెలు చేయటానికి విలులేకుంట చట్టాలను మార్చేశారు అని పూర్వం కార్మిక నాయకులు పోరాడి సాధించు కున్న చట్టాలను మార్చి యాజమాన్యం కు ఇపయోగపడే పద్ధతుల్లో మార్పు చేసారని మోడీ కార్పొరేట్లకు కొమ్ము కస్తూ కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని, ప్రశ్నించే వారిపై నిర్భందాలు పెంచేందుకు చట్టాల మార్పు అని వారు మాట్లాడుతూ అన్నారు, 8గంటల పనివిధానం పోయి 12 గంటలు పని తీసుకు వచ్చారని ఎవరి ప్రయోజనం కోసం పని గంటలు పెంచారో మోడీ సమాధానం చెప్పాలని వారు మాట్లాడుతూ అన్నారు, 12 న దేశ వ్యాపితం గా జరిగే సమ్మెలో కార్మికులు కర్శకులు, స్కిం వర్కర్లు పాల్గొని మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు, కార్మికులు పెద్ద ఎత్తున రోడ్ల మీదకు వచ్చి నిరసన తెలపాలి అని వారు మాట్లాడుతు అన్నారు ఈ సమావేశం కు జిల్లా అధ్యక్షులు కొప్పుల రఘుపతిరావు అధ్యక్షత వహించగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎండీ దావుద్ సీఐటీయూ నాయకులు కట్ల నరసింహాచారి. మల్లారెడ్డి. మడే రవి. మడే శ్రావ్య, పూనెం రత్నవతి. వెంకటనరసమ్మ. ప్రవీణ్,పాపా. యాకూబ్. బొగ్గ సరిత. తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించిన సీపీ




**గజ్వేల్ ఫిబ్రవరి 8 మనం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ద్వితీయ సాధారణ మున్సిపాలిటీ మరియు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ గజ్వేల్ , హుస్నాబాద్ పట్టణాలలో విస్తృతంగా పర్యటించారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు తీసుకుంటున్న భద్రతా చర్యలను స్వయంగా పరిశీలించారు. గజ్వేల్ , హుస్నాబాద్ పట్టణంలోని వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించి, ఓటర్లకు కల్పించాల్సిన కనీస సౌకర్యాలు మరియు భద్రతా ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సిపి ప్రత్యేకంగా సందర్శించారు. ఈ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అదనపు బలగాలను మోహరించాలని మరియు సిసి కెమెరాల ద్వారా నిరంతరం నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. గజ్వేల్ లోని ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రం గరల్స్ హబ్, హుస్నాబాద్ లోని సామగ్రి పంపిణీ కేంద్రం అయిన మోడల్ స్కూల్ ను సందర్శించి, బ్యాలెట్ బాక్సుల భద్రత మరియు సిబ్బందికి కేటాయించిన విధులను సమీక్షించారు. స్ట్రాంగ్ రూమ్ల వద్ద కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఉండాలని సూచించారు. ఎన్నికల కోడ్ అమలును పటిష్టంగా పర్యవేక్షించాలని, మద్యం, నగదు పంపిణీ వంటి అక్రమాలను అడ్డుకోవడానికి తనిఖీలు ముమ్మరం చేయాలని స్థానిక పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ పర్యటనలో గజ్వేల్ ఏసీపీ నర్సింలు , హుస్నాబాద్ ఏసిపి సదానందం ,ఇన్స్పెక్టర్ రవి కుమార్ , మురళి, శ్రీను , హుస్నాబాద్ ఎస్సై లక్ష్మ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో గులాబీ జెండానే ఎగురుతుంది

- మాజీ మంత్రి హరీష్ రావు

**సంగారెడ్డి, ఫిబ్రవరి 8 (మనం ప్రతినిధి):** సంగారెడ్డి జిల్లా మొత్తం గులాబీ జెండాని ఎగురుతుందని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. ఆదివారం నాడు సంగారెడ్డి జిల్లాలో ఆయన సుడిగాలి పర్యటన నిర్వహించారు ఆయనకు జనం పెద్ద ఎత్తున తరలివచ్చి పట్టణ వీధుల గుండా సాగిన భారీ రోడ్ షోలో హరీష్ రావు కు అడుగున నీరాజనాలు పలికారు గులాబీ జెండాలతో జై తెలంగాణ జై జై కేసీఆర్ అని నినాదాలతో సంగారెడ్డి వీధులు మారుమోగాయి ఈ సందర్భంగా ప్రజలకు ఆయన అభివాదం చేస్తూ ముందుకు సాగారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోసం చేసిన వాళ్లకు ఓటేస్తామా అన్నం పెట్టిన కేసీఆర్ కు ఓటేస్తామా హామీల పేరుతో జనాలకు సున్నం పెట్టిన రేవంత్ రెడ్డికి ఓటేద్దామా ప్రజలు ఆలోచించుకోవాలని సూచించారు తెలంగాణ సాధిస్తానంటే సాధించి చూపించిన కెసిఆర్ రెండు వేల పింఛన్ ఇస్తానంటే ఇచ్చారు కేసీఆర్ కళ్యాణ లక్ష్మి కింద లక్ష రూపాయలు, కెసిఆర్ కిట్టు కింద 13 000 ఇచ్చి చూపించింది కేసీఆర్ ఇది అసలు నాయకుడి లక్షణం అని అన్నారు సంగారెడ్డి పట్టణ అభివృద్ధి కేసీఆర్ హయాంలోని జరిగిందని 34 వేల



కోట్లతో ఇంటింటికి మంచినీళ్లు ఇచ్చి అక్కాచెల్లెళ్ల కష్టాలు తీర్చాలని అన్నారు పోతిరెడ్డిపల్లి చౌరస్తా నుండి పాత బస్టాండ్ వరకు లైట్లు డివైడర్లు అభివృద్ధి చేసింది కేసీఆర్ ప్రభుత్వంలోని గుర్తు చేశారు ఆనాడు చింత ప్రభాకర్ ఓడిపోయిన సంగారెడ్డికి మెడికల్ కాలేజ్ నర్సింగ్ కాలేజ్ మంజూరు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లయిన సంగారెడ్డిలో ఎక్కడైనా ఒక్క రూపాయి పని చేశారని ప్రశ్నించారు ఇప్పుడు ఎన్నికల కోసం సాంక్షన్ లటెండర్లు లేకుండా కొబ్బరికాయలు కొట్టి ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు వార్డుకు 8 కోట్లు ఇస్తామని కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేస్తున్నారని రెండేళ్లలో 8 రూపాయలు కూడా ఇవ్వని వాళ్లు ఇప్పుడు కోట్లు ఇస్తారంటే ఎవరు నమ్ముతారని ప్రశ్నించారు రేవంత్ రెడ్డిది కమిషన్ల ప్రభుత్వమని 95 వేల కోట్ల టెండర్ల పిలిచి డబ్బులు ఇవ్వడానికి ఉన్నాయని 40 వేల కోట్ల కాంట్రాక్టర్లకు మిత్రులందరికీ కమీషన్లను తీసుకోవడానికి డబ్బులు ఉన్నాయని కానీ రిటైర్డ్ ఉద్యోగులకు పిఆర్సి డి ఏ లు బకాయిలు ఇవ్వడానికి మాత్రం డబ్బులు లేవని అంటున్నారని విమర్శించారు కాంట్రాక్టర్లు కమిషన్లు ఇస్తారు రిటైర్డ్ ఉద్యోగులు కమిషన్లు ఇవ్వరని వాళ్లకు ఇవ్వడం లేదా అని ప్రశ్నించారు కేసీఆర్ ఉద్యోగులకు 72% పిఆర్సి ఇచ్చారని ఇప్పుడు కాంగ్రెస్ వచ్చే తర్వాత పిఆర్సి లేదు డి ఎ లేదని ఉద్యోగులను పట్టించుకునేది లేదని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక అన్ని పథకాలతో కూతలు పెట్టారని బంద్ రంజాన్ తోఫా బంద్ చేపల పంపిణీ బంద్ కేసీఆర్ తెచ్చిన పథకాలన్నీ ఎగ్గొట్టారని విమర్శించారు రేవంత్ రెడ్డి అసలు ఎవరు నకిలీ ఎవరో ప్రజలకు తెలుసని హామీలు ఇచ్చి అమలు చేసిన కేసీఆర్ అసలా 4000 పెన్షన్ 2500 మాగలక్ష్మి నిరుద్యోగ భృతి తులం బంగారం ఏది ఇవ్వకుండా మోసం చేసిన రేవంత్ రెడ్డి నకిలీనా అని తెలుసుకోవాలని ప్రజలకు సూచించారు మీరు ఇవ్వాల్సిన 4,000 పెన్షన్ 2500 మాగలక్ష్మి డబ్బులు ఇస్తే పేదోడికి కడుపు నిండుతుందని ప్రభుత్వాన్ని కి హరీష్ రావు సూచించారు అవ్వ తాతలకు 4000 పెన్షన్ ఇస్తానని చెప్పి 26 నెలలు లో ఒక్క బామ్మకు తాతకు రేవంత్ రెడ్డి 52,000 బాకీ పడ్డారని డబ్బులు అడిగితేనేమో బూతులు తిడుతున్నాడని అన్నారు రుణమాఫీ పేరుతో దేవుళ్ళ మీద ఒట్టేసి మోసం చేశారని ఆగస్టు 15 కల్లా ఇస్తానన్నాడు ఇప్పుడు ఏ ఊర్లో చూసినా రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు నేను సవాల్ చేస్తున్న రేవంత్ రెడ్డి నువ్వు ఏ ఊరికైనా రా లేదా కొడంగల్ కు రమ్మన్నా వస్తా రుణమాఫీ పూర్తిగా జరగలేదని తేల్చుకుందామని రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు సంగారెడ్డి నియోజకవర్గంలో చింత ప్రభాకర్ ఎప్పుడూ అందుబాటులో ఉంటారని క్యాంపు ఆఫీసులోనే ఉండి ప్రజల కష్టసుఖాలలో పాల్పంచుకుంటారని అన్నారు జగ్గారెడ్డి లాగా అడ్రస్ లేకుండా పోయి రకం కాదని ఆయన కాదని అన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి అభివృద్ధిని కొనసాగించండి అని సంగారెడ్డి ప్రజలను కోరుతున్నానని అన్నారు

# ఎండబెట్లలో కాషాయపు ప్రచార జోరు

- బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి వంగ శ్రీనాథ్ గౌడ్ గెలుపు కోసం ప్రజల ఉత్సాహం
- బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ లో భారీ బైకు ర్యాలీ
- ఒకటో వార్డు శ్రీనాథ్ గౌడ్ అన్న గెలుపే మా లక్ష్యం
- డబల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యం
- కౌన్సిలర్ అభ్యర్థిగా ఉన్ననన్ను ప్రజలు ఆశీర్వదించి గెలిపించండి



**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఫిబ్రవరి 8 (మనం బ్యూరో):** మున్సిపల్ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో భారతీయ జనతా పార్టీ ముఖ్య నేతలుతో 1వ. వార్డు బిజెపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి వంగ శ్రీనాథ్ గౌడ్ గెలుపు కోసం ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రధాన పట్టణము నుండి ఎండబెట్ల ఒకటో వార్డు వరకు కాషాయపు దళంతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. రోజురోజుకు కమల నాథులు ప్రచార జోరు స్పీడును పెంచుతూ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల వివరాలను తెలియపరుస్తూ ప్రచారంలో అందరికీ భిన్నంగా ముందున్నారు. . బైకు ర్యాలీలో బిజెపి పార్టీ ముఖ్య నేతలు, పార్టీ కార్యకర్తలు, యువకులు, ఎండబెట్ల గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అభ్యర్థి వంగ శ్రీనాథ్ గౌడ్ మాట్లాడుతూ.... డబల్ వు ఇంజన్ సర్కారు తో పట్టణాలు గ్రామాలు శరవేగంగా అభివృద్ధి చెందుతాయన్నారు. అధికార పార్టీ చెబుతున్న మయ మాటలకు ప్రజలు ఇప్పటికే విసుకు చెందిపోయారన్నారు. పది ఏళ్ళ పాలనలో బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఓరగబెట్టిందేమీ లేదని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. భారతీయ జనతా పార్టీ కేంద్ర, రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కారు అధికారంలో ఉంటే అభివృద్ధి శరవేగంగా వస్తుందన్నారు. ప్రజలు ఆశీర్వదించి కౌన్సిలర్ అభ్యర్థిగా నిలబడ్డ నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఎండబెట్లను అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తూ ముందుకు వెళ్తానన్నారు. మీ ప్రజా నాయకుడిగా సేవకునిగా పని చేస్తూ అభివృద్ధి అంటే ఏందో చేసి చూపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శతమాని రాములు, నాగరాజు, సౌజన్య, ప్రమీలతోపాటు వార్డు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలింగ్, కౌంటింగ్‌కు సర్వం సిద్ధం

**కరీంనగర్, పిబ్రవరి 8(మనం న్యూస్):** ఎన్నికల సామాగ్రీ పంపిణీ, పోలింగ్, కౌంటింగ్ కు సర్వం సిద్ధం చేశామని నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ 2 వ సాధారణ ఎన్నికల్లో భాగంగా ఆదివారం రోజు కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఎస్ ఆర్ ఆర్ కళాశాలను సందర్శించారు. నగరపాలక సంస్థ అధికారులు, పోలీస్ అధికారులతో కలిసి ఎన్నికల సామాగ్రీ పంపిణీ చేసే సెంటర్ తో పాటు బ్యాలెట్ బాక్సులు భద్రపరుచు గదులు, కౌంటింగ్ హాల్ ను తనిఖీ చేసి పరిశీలించారు. పోలీస్ భద్రత ఏర్పాట్ల నేపథ్యంలో పోలీస్ బంధోబస్తు నిర్వహణకు కౌంటింగ్ హాల్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సీపీ గౌస్ ఆలం నిశితంగా పరిశీలించి... పోలీస్ అధికారులకు సూచనలు చేస్తూ... ఆదేశాలు జారీ చేశారు. భారీ బంధోబస్తు ఏర్పాటు పై కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ తో సుదీర్ఘంగా చర్చించారు. బారీ బంధోబస్తు ఏర్పాటు చేసేందుకు పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మరో వైపు కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ నగరపాలక సంస్థ సంస్థ అధికారులతో కలిసి నగరంలోని పోలింగ్ స్టేషన్ ను సందర్శించి...పోలింగ్ ప్రక్రియకు ఏర్పాటు చేసిన వసతులు సౌకర్యాలను పరిశీలించి... అధికారులకు సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.. ఈ సంధర్బంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.... నగరపాలక సంస్థ సాధారణ ఎన్నికల నిర్వహణ కు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.



భారీ పోలింగ్ బంధోబస్తు మధ్య పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. 11 వ తేదిన జరగబోయే పోలింగ్ కోసం 477 పోలింగ్ స్టేషన్లను గుర్తించి... పోలింగ్ కు కావల్సిన ఏర్పాట్లు అన్ని పూర్తి చేశామన్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా... పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేలా వసతి సౌకర్యాలు పూర్తి చేశామన్నారు. ఇందులో సమస్యాత్మక అతి సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను గుర్తించామని... సంబంధిత పోలింగ్ కేంద్రాల వద్ద భారీ పోలిస్ బధ్రతతో పాటు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ సహకారంతో పోలీస్ బధ్రత ఏర్పాటు చేసేలా చర్యలు తీస్కుంటున్నట్లు తెలిపారు. అంతే కాకుండా పోలింగ్ సామాగ్రీ పంపిణీ కి సర్వం సిద్దం చేశామన్నారు. పోలింగ్ సామాగ్రిని సిబ్బందికి పంపిణీ చేసేందుకు డివిజన్ వారిగా పోలింగ్ స్టేషన్ ప్రకారం కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద లైటింగ్ ఫర్నిచర్, త్రాగు నీటి వసతి, రవాణా కోసం బస్సు సౌకర్యం ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో జాగ్రత్తలు పాటిస్తున్నట్లు తెలిపారు. మరో వైపు కౌంటింగ్ ప్రక్రియ కోసం కావాల్సిన వసతి సౌకర్యాలు కల్పించామన్నారు. కౌంటింగ్ ప్రక్రియ కోసం ప్రత్యేకంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు బ్యాలెట్ లెక్కింపు కోసం ట్రేలు, ర్యాకులు, టేబుల్స్ కూడ ఏర్పాటు చేసేలా తగిన చర్యలు తీస్కుంటున్నట్లు తెలిపారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణం లో ముగించేలా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ దిలీప్ కుమార్, ఏసిపి వెంకటరమణ, సిఐలు సృజన్ రెడ్డి, రాంచంధర్ రావు, తిరుమల్, నగరపాలక సంస్థ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల స్వీకరణ రద్దు



- నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

**కర్నూలు ఫిబ్రవరి 09మనం న్యూస్:** నగరపాలకలో సోమవారం నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మంత్రులు, సెక్రటరీలు, శాఖా ధిపతులతో నిర్వహించే కీలక కాన్ఫరెన్స్ నేప థ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. కాబట్టి నగర ప్రజలు గమనించాలని సూచించారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాం

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**చేవెళ్ల, ఫిబ్రవరి 08 (మనం న్యూస్):** మున్సిపల్ ఎన్నికల్లో భాజపా అభ్యర్థులను గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయిస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం చేవెళ్ల రోడ్డులో జరిగిన భాజపా ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. ఈ సారి ఎన్నికల్లో భాజపాకు అవకాశం ఇస్తే ఢిల్లీ నుంచి నిధులు తీసుకుని వస్తామన్నారు. తమకు మోసపూరిత మాటలు చెప్పడం రాదన్నారు. తొలిసారిగా ఇక్కడ పురపాలిక ఎన్నికలు జరుగుతున్నాయని, తమకు అవకాశం ఇవ్వాలని కోరారు. పదేళ్లు బీఆర్ఎస్ ప్రజలను దోచుకుని, అభివృద్ధికి ఒక్కపైసా ఇవ్వలేదని ఆరోపించారు. రహదారులన్నీ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే నిర్మించారన్నారు. అభివృద్ధి జరగాలంటే భాజపాకు ఓటువేయాలని అన్నారు. భాజపాను గెలిపిస్తే చేవెళ్ల రహదారి నిర్మాణాలు, లైట్లు, పైపులైన్లు, కమ్యూనిటీ హాళ్లు, బడులు, గుడుల నిర్మాణం చేయిస్తామన్నారు. జాతీయ



రహదారికి నిధులు మంజూరు చేయించామన్నారు. తమకు అవకాశం ఇవ్వాలని కోరారు. పదేళ్లు బీఆర్ఎస్ ప్రజలను దోచుకుని. అభివృద్ధికి ఒక్కపైసా ఇవ్వలేదని ఆరోపించారు. రహదారులన్నీ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే నిర్మించారన్నారు. అభివృద్ధి జరగాలంటే భాజపాకు ఓటువేయాలని అన్నారు. భాజపా జెండా ఎగిరేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. తమకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్. రత్నం, జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు అనంతరెడ్డి, మండల అధ్యక్షులు పాండు రంగారెడ్డి, మాజీ ఎంపీపీ విజయలక్ష్మి రమణ రెడ్డి, బీజేపీ యువ మోర్చా రాష్ట్ర శాఖ అధ్యక్షులు గణేష్, భాజపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక ప్రాంతాలను పరిశీలించిన ఏపీ మంత్రి మండపల్లి

**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి:** రాష్ట్ర రవాణా శాఖ యువజన స్పోర్ట్స్ మంత్రివర్యులు మండపల్లి రాంప్రసాద్ రెడ్డి విశాఖపట్నం జిల్లాలో వివిధ ముఖ్యమైన పర్యాటక కేంద్రాలను పరిశీలించారు.అందులో భాగంగా కైలాసగిరి పైన ఉన్న కొత్తగా నిర్మించిన గ్లాస్ బ్రిడ్జ్ ను మరియు వివిధ పర్యాటక కేంద్రం పరిశీలించి మరింత అభివృద్ధి చేయాలని ఇదే రకమైన అభివృద్ధిని మిగతా దగ్గర కూడా ఉండేలా చూడాలని కోరినారు. అదేవిధంగా కైలాసగిరి పైన పర్యాటక కేంద్రాలకు వచ్చే పర్యాటకులకు ఏపీఎస్ఆర్టీసీ బస్సులను మరింత పెంచుతావని అదేవిధంగా వివిధ పర్యాటక కేంద్రాలకు కొత్త బస్సులు రాంగానే అభివృద్ధి చెందుతావని తెలియజేసి అన్నారు. సందర్భంగా విశాఖపట్నం జిల్లాకు వంద ఎలక్ట్రికల్ బస్సులు మంజూర అయినాయని మరిన్ని బస్సులను విశాఖపట్నం కేటాయిస్తామని ఈ సందర్భంగా



తెలియజేసియున్నారు. రవాణా శాఖ మాత్యులతోపాటు విఎంఆర్డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, పార్వతీపురం శాసనసభ్యులు బూనే విజయ్ కుమార్, ఏపీఎస్ఆర్టీసీఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయ గీత , రీజనల్ మేనేజర్ విశాఖపట్నం ఏపీఎస్ఆర్టీసీ బి అప్పలనాయుడు అసిస్టెంట్ మేనేజర్ మూర్తి చీఫ్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ మోహన్ రావ్, పాల్గొన్నారు.



ఆత్మహత్య ఆలోచనలు ఉన్నవారికి మానసిక సహాయం అవసరం. వారి మాటలను ఓపికగా వినడం, నిపుణుల (Psychiatrists/Counselors) దగ్గరకు తీసుకెళ్లడం ద్వారా ప్రాణాలను రక్షించవచ్చు.

సహాయం కోసం :
Roshni (Hyderabad): 040&66202000
Aasra: 91&9820466726
iCall help line : 9152987821







# మానని వ్రణం

# బలవన్మరణం!

## పెరుగుతున్న ఆత్మహత్యలు ఒక ప్రజారోగ్య సమస్యే!

### కిటికీ

#### మనదే పైచేయి!

ప్రపంచ ఆరోగ్య సంస్థ డేటా ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా జరిగిన ఆత్మహత్యలలో భారతదేశం గణనీయమైన నిష్పత్తిలో ముందుంది., ఈ రేటు 100,000 మందికి 16-17 ఆత్మహత్యలు అనే హెచ్చుతగ్గులకు లోనైంది. అయితే, లింగం, వయస్సు, ప్రాంతం వంటి అంశాల ఆధారంగా ఈ సంఖ్యలు గణనీయంగా మారుతూ ఉన్నాయి.

#### నివారణ ప్రయత్నాలు

ఆత్మహత్యను నేరరహితం చేయడం, మానసిక ఆరోగ్య సంరక్షణ చట్టం 2017 ద్వారా మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యమివ్వడం ముఖ్యమైన ముందడుగులు. జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం, జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం మానసిక ఆరోగ్య సేవలను వికేంద్రీకరించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నాయి. అయితే, మౌలిక సదుపాయాలు, శిక్షణ పొందిన నిపుణులు, అవగాహన ప్రచారాల పరంగా సవాళ్లు కొనసాగుతున్నాయి. ఇతర దేశాలతో పోలిస్తే భారతదేశం ఇంకా చాలా దూరం ప్రయాణించాల్సి ఉంది.

- కల్కి





### వీక్షణం

భారతదేశంలో ఆత్మహత్యల పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) డేటా ప్రకారం, ఇటీవలి సంవత్సరాల్లో భారతదేశం రోజుకు సగటున 381 ఆత్మహత్యలను నమోదు చేసింది, ఇది ప్రపంచ ఆత్మహత్యలలో 17.8%గా ఉంది. దీని ప్రకారం ఆగ్నేయాసియా ప్రాంతంలో అత్యధిక ఆత్మహత్య రేటు కలిగిన దేశాలలో ఒకటిగా భారతదేశం నిలిచింది. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో తాజా డేటా ప్రకారం, 2021లో భారతదేశంలో ఆత్మహత్యల కారణంగా మరణించిన వారి సంఖ్య ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయికి చేరుకుంది.

2021లో ఆత్మహత్యల రేటు - ప్రతి లక్ష జనాభాకు ఆత్మహత్యల కారణంగా మరణించే వారి సంఖ్య 12గా ఉంది. డేటా అందుబాటులో ఉన్న తొలి సంవత్సరం అయిన 1967 తర్వాత ఆత్మహత్యల వల్ల సంభవించిన మరణాల రేటులో ఇదే అత్యధికం. మహారాష్ట్రలో 2021లో అత్యధికంగా 22,207 మంది ఆత్మహత్య చేసుకున్నారు. ఆ తర్వాత తమిళనాడులో 18,925 ఆత్మహత్య కేసులు, మధ్యప్రదేశ్‌లో 14,965, పశ్చిమ బెంగాల్‌లో 13,500, కర్ణాటకలో 13,056 ఆత్మహత్య కేసులు నమోదయ్యాయి. ఈ గణాంకాల్ని నిశితంగా పరిశీలిస్తే, యువత ప్రాబల్యం, గ్రామీణ-పట్టణ విభజన, లైంగిక-నిర్దిష్ట ధోరణులు వంటి కారణాలు ఆత్మహత్యలకు ప్రధాన హేతువులుగా ఉంటున్నాయి. భారతదేశం ఎదుర్కొంటున్న బహుమితీయ సవాళ్లను ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. సామాజిక-ఆర్థిక ఒత్తిళ్లు, సాంస్కృతికపరమైన అడ్డంకులు, మానసిక ఆరోగ్య లోపాలు వంటివి పరిస్థితిని మరింత తీవ్రతరం చేస్తున్నాయి. ఎన్‌సిఆర్‌బి తాజా నివేదిక ప్రకారం, భారతదేశంలో జాతీయ స్థాయిలో సగటున 100,000 మందికి 11 ఆత్మహత్యలు సంభవిస్తున్నాయి. ఈ సంఖ్య ప్రపంచ సగటు కంటే ఎక్కువగా ఉంది, ఇది పరిస్థితి తీవ్రతను నొక్కి చెబుతోంది. ఈ విషయంలో రాష్ట్రాల వారీగా కొన్ని వ్యత్యాసాలు ఉన్నాయి. ఉదాహరణకు, తమిళనాడు, కేరళ వంటి దక్షిణాది రాష్ట్రాలు జాతీయ సగటు కంటే ఎక్కువ ఆత్మహత్య రేట్లను నివేదించగా, పంజాబ్, హర్యానా వంటి ఉత్తరాది రాష్ట్రాలు సగటు కంటే తక్కువ రేట్లను నివేదించాయి. మహారాష్ట్ర వంటి వ్యవసాయ సంక్షోభం ఉన్న రాష్ట్రాలు రైతుల ఆత్మహత్యలలో పెరుగుదలను చూపిస్తున్నాయి. భారతదేశంలోని మొత్తం ఆత్మహత్య బాధితులలో విద్యార్థుల వాటా కూడా పెరిగింది. ఇది 2021లో మొత్తంలో 8%గా ఉంది, 2011 నుండి 2.3 శాతం పాయింట్లు పెరిగింది.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కు ప్రాధాన్యాన్ని సుప్రీంకోర్టు నొక్కి చెప్పింది. చారిత్రాత్మకంగా, భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 309 ప్రకారం ఆత్మహత్యాయత్నం శిక్షార్హమైన నేరం అయినప్పటికీ, మానసిక ఆరోగ్య సంరక్షణ చట్టం, 2017 దానిని నేరం నుండి తొలగించింది, ఆత్మహత్యకు ప్రయత్నించే వ్యక్తులకు సంరక్షణ, మద్దతు అవసరమని గుర్తించింది.

#### సమకాలీన దృక్పథం

ఆధునిక భారతదేశం వేగవంతమైన సామాజిక-ఆర్థిక అభివృద్ధి, డిజిటల్ ప్రపంచీకరణతోపాటు లోతుగా పాతుకుపోయిన సంప్రదాయ నమ్మకాల కూడలిలో ఉంది. ఆత్మహత్యపై భారతీయ సమకాలీన అభిప్రాయాలకు ఈ ప్రత్యేకమైన కూడలి వేదికగా ఉంది.

**మీడియా పాత్ర :** డిజిటల్ మీడియా విస్తరణతో, ఆత్మహత్యల గురించిన చర్చలు తరచుగా జరుగుతున్నాయి. అయితే, మీడియా కవరేజ్ రెండు వైపులా పదును ఉన్న కత్తిలా మారవచ్చు. సంచలనాత్మక నివేదికలు కొన్నిసార్లు అనుకోకుండా ఆత్మహత్యలను 'కాపీకాట్' చేయడానికి దారితీస్తాయి, ఇలాంటి పరిణామాలు ఈ సమస్యను మరింత బాధ్యతాయుతంగా, సున్నితంగా చిత్రీకరించాల్సిన అవసరాన్ని స్పష్టం చేస్తున్నాయి.

**పట్టణ-గ్రామీణ విభజన :** వేగవంతమైన పట్టణీకరణ, నగర జీవితంలోని ఒత్తిడి మెట్రోపాలిటన్ ప్రాంతాలలో ఆత్మహత్యల సంఖ్య పెరగడానికి దారితీశాయి. మరోవైపు, ముఖ్యంగా మహారాష్ట్ర, తెలంగాణ వంటి రాష్ట్రాలలో వ్యవసాయ సంక్షోభం గ్రామీణ ఆత్మహత్యలకు ఒక చోదక కారకంగా ఉంది.

**మానసిక ఆరోగ్య అవగాహన :** ఆత్మహత్యలకు మానసిక ఆరోగ్య సమస్యలు ముఖ్యమైన కారణాలుగా గుర్తిస్తున్నారు. మానసిక ఆరోగ్య సంరక్షణ చట్టం 2017 వంటి చొరవలు ఆత్మహత్యను నేరంగా పరిగణించకుండా చేయడం, మానసిక ఆరోగ్య శ్రేయస్సుకు సంబంధించిన ప్రాధాన్యాన్ని నొక్కి చెప్పడం ఒక మార్పును ప్రతిబింబిస్తాయి. అయినప్పటికీ, ముఖ్యంగా ఛాందసవాదం ప్రబలంగా ఉన్న ప్రాంతాల్లోను, గ్రామీణ ప్రాంతాల్లోను ఆత్మహత్య నుంచి రక్షణకు సహాయాన్ని కోరడం ఇప్పటికీ సవాలుగానే ఉంది.

**గడచిన కొన్ని రోజులుగా మనం మనసును కలచివేసే పలు ఆత్మహత్యల గురించిన వార్తల్ని పదే పదే వింటున్నాం. సమస్యల సుడిగుండంలో చిక్కుకుని ఆశోపహతులైన వాళ్ళు బలవన్మరణాలకు పాల్పడుతుండడం తెలిసిన విషయమే! అయితే, జీవితంలో ఎదురే లేని విజయాల్ని సాధించిన వాళ్ళు, ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా జీవితాల్ని గడుపుతున్న కొందరు సుఖజీవులు కూడా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దివ్యమైన భవిష్యత్తులో అడుగు పెట్టాల్సిన పసిపిల్లల్ని కూడా తమతో పాటు ఆత్మహత్యలకు బలిపెడుతున్నారు. ఇది కొంత ఆలోచించాల్సిన విషయమే! ఇలా మనుషుల్ని బలవన్మరణాల దిశగా నడిపిస్తున్న కారణాల గురించి తెలుసుకోవలసిన అవసరం ఉంది. ప్రపంచవ్యాప్తంగా, ప్రతి సంవత్సరం దాదాపు 800,000 మంది ఆత్మహత్య చేసుకుంటున్నారు, అంటే ప్రతి 40 సెకన్లకు ఒకరు. ఆత్మహత్య, మానసిక రుగ్మతల మధ్య సంబంధం (ముఖ్యంగా నిరాశ, మద్యపాన రుగ్మతలు) స్పష్టంగా తెలుస్తున్నప్పటికీ, సంక్షోభ సమయాల్లో చాలా ఆత్మహత్యలు హఠాత్తుగా జరుగుతాయి. ఆత్మహత్య ఒక హఠాత్పరిణామంగా మారడం విషాదం! భారతదేశంలో ఆత్మహత్య అనేది ఒక తీవ్రమైన ప్రజారోగ్య సమస్య.**

**విద్యాపరమైన ఒత్తిళ్లు :** విద్యా నైపుణ్యాలకు సంబంధించి పెరుగుతున్న ప్రాధాన్యం, ప్రవేశ పరీక్షల పోటీ స్వభావం యువతపై అపారమైన ఒత్తిడిని పెంచుతున్నాయి. పరీక్ష ఫలితాల తర్వాత విద్యార్థుల ఆత్మహత్యలు విద్యా వ్యవస్థ, దాని స్వాభావిక ఒత్తిళ్లపై చర్చలను రేకెత్తించాయి.

**స్వలింగ సంపర్కులు :** 2018లో స్వలింగ సంపర్కాన్ని నేరరహితం చేయడంతో (సెక్షన్ 377), స్వలింగ సంపర్కులు ఎదుర్కొంటున్న మానసిక ఆరోగ్య సవాళ్లపై దృష్టిని కేంద్రీకరిస్తున్నారు. చట్టపరమైన పురోగతి ఉన్నప్పటికీ, సామాజిక ఆమోదం ఇప్పటికీ సవాలుగానే ఉంది, ఈ వర్గానికి చెందిన చాలా మంది గుర్తింపు, వివక్ష, మానసిక అనారోగ్యం వంటి సమస్యలతో పోరాడుతున్నారు, కొన్నిసార్లు ఇదంతా స్వీయ-హానికి దారితీస్తోంది.

**చట్టం పరమైన జోక్యం :** 2017లో ఆత్మహత్యను నేరంగా పరిగణించనప్పటికీ, ఆత్మహత్యాయత్నం నేరంగా పరిగణించడాన్ని ఇటీవలే నిషేధించారు. ఇది ఆత్మహత్యలకు పాల్పడే వారికి శిక్ష విధించాలన్న భావజాలాన్ని తోసిరాజని, వారి పునరావాసం, సంరక్షణ దిశగా దృక్పథాల్లో మార్పును తెస్తోంది. పట్టణ కేంద్రాలలో మరిన్ని హెల్ప్‌లైన్లు, కౌన్సెలింగ్ కేంద్రాలు మొలకెత్తుతున్నాయి, ఈ సమస్య పరిష్కారానికి మరింత చురుకైన విధానాన్ని సూచిస్తున్నాయి.

#### మహిళల్లో ఆత్మహత్యలు

విద్య, ఆర్థిక స్వాతంత్ర్యంతో సంబంధం లేకుండా, మహిళలు ఇప్పటికీ మనం నమ్మాలనుకుంటున్నంత సాధికారతను పొందలేదు. లింగ ఆధారిత వివక్ష ఇప్పటికీ ప్రబలంగా ఉంది. ఈ స్వాభావిక పక్షపాతం అధిక సంఖ్యలో జరుగుతున్న మహిళల ఆత్మహత్యలలో ప్రతిబింబిస్తుంది.

భారతదేశంలో మహిళల ఆత్మహత్య భారం అపారమైనది. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న ఆత్మహత్యలలో 15 నుండి 39 సంవత్సరాల వయస్సు గల వారిలో భారతీయ మహిళల ఆత్మహత్యలు 36 శాతంగా ఉంది. ఇది ప్రపంచంలోని ఏ దేశానికైనా అత్యధిక నిష్పత్తి. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో 2021 భారతదేశంలోని మహిళల మానసిక ఆరోగ్యం, సామాజిక స్థితిగతులపై ఆందోళనను రేకెత్తిస్తున్న కొన్ని భయంకరమైన ధోరణులను వెలుగులోకి తెచ్చింది. దేశంలో 2021లో మొత్తం 1,64,033 ఆత్మహత్యలు నమోదయ్యాయి, ఇది 2020తో పోలిస్తే 7.2 శాతం పెరుగుదలను చూపుతుంది. ఈ మరణాలలో గృహిణులు ప్రధాన భాగం. భారతదేశంలో స్త్రీల ఆత్మహత్యలకు కుటుంబ సమస్యలు, అనారోగ్యాలు, వైవాహిక సమస్యలు ప్రధాన కారణాలు. భారతదేశంలో 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న బాలికల ఆత్మహత్యలకు కుటుంబ సమస్యలు, అనారోగ్యం, ప్రేమ వ్యవహారాలు, పరీక్షలలో వైఫల్యం ప్రధాన కారణాలుగా ఉంటున్నాయి. లాన్సెట్ పబ్లిక్ హెల్త్ 2018లో జరిపిన అధ్యయనం ప్రకారం మహిళల్లో ఆత్మహత్యల సంఖ్య పెరగడం వెనుక మహిళల్లో విద్య, సాధికారత పెరుగుతున్నప్పటికీ, భారతీయ సమాజంలో ఇప్పటికీ వారి పట్ల కొనసాగుతున్న వివక్ష దీనికి ప్రధానహేతువుగా ఉంది.

## ప్రధాన కారణాలు

#### సామాజిక ఒత్తిడి

**విద్యా, కెరీర్ అంచనాలు :** ప్రతిష్టాత్మక సంస్థలలో పరిమిత సంఖ్యలో సీట్లు, కొన్ని లాభదాయక వృత్తులకు ప్రాధాన్యం ఉన్న భారతదేశ విద్యా వ్యవస్థ తాలూకు అతి-పోటీ స్వభావం విద్యార్థులపై అపారమైన ఒత్తిడిని పెంచుతోంది. ఈ అంచనాలను అందుకోలేకపోవడం నిరాశకు దారితీస్తోంది. విద్యార్థులలో 'లెఫ్ట్ బిహైండ్ సిండ్రోమ్' కూడా దీనికి కారణం.

**వైవాహిక, కుటుంబ సమస్యలు :** వివాహానికి సంబంధించిన కుటుంబ, సామాజిక అంచనాలు, కట్నం డిమాండ్లు, పిల్లలను కనాలనే ఒత్తిళ్లు (ప్రధానంగా పురుషుడు) వంటి అంశాలు గణనీయమైన బాధను సృష్టించగలవు. అదనంగా, వైవాహిక విభేదాలు, గృహ హింస వంటివి మహిళల్లో దుర్బలత్వానికి దోహదం చేస్తాయి. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (2019-21) వివాహిత మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్ళతో కూడిన పరిస్థితులను హైలైట్ చేస్తోంది, వీటిలో పరిమిత చలనశీలత, పరిమిత ఆర్థిక స్వయంప్రతిపత్తి, వైవాహిక నియంత్రణ, అలాగే వారి జీవిత భాగస్వాముల చేతుల్లో శారీరక, లైంగిక, భావోద్వేగ వేధింపులు ఉన్నాయి. ఉదాహరణకు, భారతదేశంలో ఆత్మహత్య చేసుకుని మరణించిన మహిళల సంఖ్య 2021లో 45,026 గరిష్ట స్థాయికి చేరుకుంది. వారిలో సగానికి పైగా గృహిణులు. మొత్తం మహిళా ఆత్మహత్యలలో గృహిణుల వాటా 50% కంటే ఎక్కువగా ఉంది.

#### మానసిక ఆరోగ్యం

**మానసిక రుగ్మతల వ్యాప్తి :** మానసిక రుగ్మతలు, ముఖ్యంగా నిరాశ, ఆందోళన, బైపోలార్ డిజార్డర్, ఆత్మహత్యలకు గణనీయమైన కారణాలు. తరచుగా, ఈ పరిస్థితులు నిర్ధారణకు, చికిత్సకు అందడం లేదు.

**సహాయం కోరడం పట్ల సమాజంలో అపోహలు :** సమాజంలో మానసిక ఆరోగ్యం చుట్టూ ఉన్న అపోహలు తరచుగా వ్యక్తులు సహాయం కోరకుండా నిరోధిస్తాయి. చాలామంది మానసిక ఆరోగ్య సమస్యల్ని చికిత్స చేయగల పరిస్థితుల కంటే, బలహీనతకు లేదా అవమానానికి మూలంగా చూస్తారు.

#### ప్రాణాంతక పదార్థాల అందుబాటు

**పురుగుమందుల వినియోగం :** గతంలో చెప్పినట్లుగా, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో విషపూరిత పురుగుమందులు సులభంగా అందుబాటులో ఉండటం ప్రాణాంతక మార్గాన్ని అందిస్తుంది. అటువంటి పదార్థాల అందుబాటును పరిమితం చేయడం నివారణ చర్యగా పనిచేస్తుంది.

**ఉరి వేసుకోవడం :** కనీస వనరులు అవసరమయ్యే, రక్షించడానికి లేదా తిరగబెట్టడానికి తక్కువ అవకాశాన్ని అందించే పద్ధతి కావడంతో, ఉరి వేసుకోవడం ఒక సాధారణ ఎంపిక అవుతుంది. ఎన్‌సిఆర్‌బి డేటా ప్రకారం 2021లో, మొత్తం ఆత్మహత్యలలో 57 శాతం ఉరి వేసుకుని సంభవించగా, 25.1 శాతం విషం తీసుకోవడం ద్వారా జరిగాయి.



- పసుపులేటి గీత
(అసిస్టెంట్ ఎడిటర్)

## నివారణ, జోక్యం

**మానసిక ఆరోగ్య సంరక్షణ చట్టం 2017 :** ఈ చట్టం ఒక మైలురాయి వంటిది. ఆత్మహత్యను నేరంగా పరిగణించకుండా చేయడమే కాకుండా, మానసిక ఆరోగ్య సమస్యలు ఉన్న వ్యక్తులు నాణ్యమైన సంరక్షణ పొందే హక్కులను కూడా నొక్కి చెప్పింది.

**జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం (డిఎంహెచ్‌పి) :** జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం (ఎన్ఎంహెచ్‌పి)లో భాగంగా ప్రారంభించిన డిఎంహెచ్‌పి, ముఖ్యంగా గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాలలో అట్టడుగు స్థాయిలో మానసిక ఆరోగ్య సేవలను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

**జాతీయ ఆత్మహత్య నివారణ వ్యూహం 2022 :** ప్రతిపాదన దశలోనే ఉన్నప్పటికీ, బహుళ రంగాల సహకారాలు, ఆధారాల ఆధారిత జోక్యాలతో కూడిన అంకితమైన దేశవ్యాప్త వ్యూహాన్ని అమలు చేయడం గురించి చర్చలు కొనసాగుతున్నాయి.

**కిరణ్:** ఆందోళన, ఒత్తిడి, నిరాశ, ఆత్మహత్య ఆలోచనలు, ఇతర మానసిక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్న వ్యక్తులకు మద్దతు అందించడానికి సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ 24/7 టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ 'కిరణ్'ను ప్రారంభించింది.

**మనోదర్పణ్ చొరవ:** మనోదర్పణ్ అనేది ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ కింద విద్యా మంత్రిత్వ శాఖ తీసుకున్న సంరక్షణా చర్య.

#### ప్రభుత్వేతర సంస్థలు (ఎన్‌జివోలు)

**వాంద్రేవాలా ఫౌండేషన్ :** ఈ సంస్థ 24/7 హెల్ప్‌లైన్‌ను నిర్వహిస్తుంది, ఇది కష్టాల్లో ఉన్న వ్యక్తులకు కౌన్సెలింగ్ అందిస్తుంది.

**రోష్ని :** హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న రోష్ని టెలి-కౌన్సెలింగ్ సేవలను అందిస్తోంది, చాలా మందికి ఆశాకిరణంగా నిలిచింది.

**మన్ :** ఈ ఎన్‌జివో పాఠశాల, కళాశాల విద్యార్థులలో మానసిక ఆరోగ్య అవగాహన, ముందస్తు జోక్యాలపై దృష్టి పెడుతుంది.

**ఐకాల్ :** టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిఐఎస్ఎస్) మద్దతుతో, 'ఐకాల్' అవసరమైన వ్యక్తులకు ఇమెయిల్, టెలి-కౌన్సెలింగ్ సేవలను అందిస్తుంది.

- అభిరామి

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No:19, IDA Balanagar, Medchal-Malkajgiri Dist, Hyderabad-500037.Telangana state and Published From : Samrat Complex, Block A , Flat No : 8A, Saifabad, OPP : A G Office, Beside: Aranya Bhavan, Hyderabad, Pin : 500004, Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952.